తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

20-9-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 233 పేజీలు: 12 వెల: 6.50







గురువారం ఉజ్జయిని మహాకాళి ఆలయంలో చీపురుతో తుడుస్తూ శ్రమదానం చేస్తున్న రాష్ట్రపతి

# జానీ మాస్టర్ గోవాలో అరెస్టు

>> ఛానళ్లు, దినపత్రికలలో పని చేసే జర్నలిస్టులు, కెమెరామెన్‌ల హడావుడీ కనిపించింది. ఏ కొత్తకారు స్టేషన్‌కు వచ్చినా దాని వెంట మీడియా ప్రతినిధులు పరుగులు పెట్టారు. ఓ కారులో జానీ మాస్టర్ భార్య ఆయేషా పోలీసు స్టేషన్‌కు వచ్చి పోలీసులతో మాట్లాడి వెళ్లింది. స్టేషన్ నుంచి బయటకు వచ్చే సమయంలో ఆమెను మీడియా చుట్టుముట్టింది. జానీ మాస్టర్‌పై నమోదైన కేసుల గురించి ఆరా తీశారు. ఇందుకు ఆమె స్పందించలేదు.

ఓ ఫేక్‌కాల్ వచ్చిందని, దాన్ని నిర్ధారించుకునేందుకు స్టేషన్‌కు వచ్చానని తెలిపింది. మీడియా గుచ్చిగుచ్చి ప్రశ్నలు అడుగడంతో నన్ను వెళ్లనివ్వండి లేదంటే మీపై కూడా కేసులు పెడ్తానని హెచ్చరించింది. రాత్రి 9.గంటల వరకు పోలీసు స్టేషన్ వద్ద మీడియా హడావుడీ కనిపించింది. రోడ్డు మార్గం గుండా జానీ మాస్టర్‌ను గోవా నుంచి తీసుకు వస్తున్నారని, శుక్రవారం తెల్లవారు జాము వరకు హైదరాబాద్‌కు చేరుకుంటారని సమాచారం అందడంతో మీడియా ప్రతినిధులు ఉసూరు మంటూ కొందరు వెళ్లిపో యారు. కొన్ని ఛానళ్ల ప్రతినిధులు పోలీసు స్టేషన్ వద్దనే విధులు నిర్వహించారు. రెండు ప్రముఖ ఛానళ్లకు ఆయేషా తన కార్యాలయంలో ప్రత్యేక ఇంటర్వ్యూలు ఇచ్చింది. జానీ మాస్టర్ సినీ పరిశ్రమలో, రాజకీయంలో ఎదుగుతుండడంను చూసి ఓర్వలేని వారే ఇలా ఆయనను తొక్కేయాలని కుట్రచేస్తు న్నారని ఆరోపిం చింది. తనభర్త ఎలాంటి తప్పు చేయలేదని, కావాలనే ఇదంతా చేస్తున్నారని పేర్కొంది. అసిస్టెంట్ కొరియో గ్రాఫర్‌గా పని చేసిన యువతికి పూర్తి అండగా ఉండి, ఆమెలోని ప్రతిభను ప్రోత్స హిం చారని, ఆమెకు ముంబాయి ఇండస్ట్రీలో కొరియోగ్రా ఫర్ కార్డు ఇప్పించారని, తెలుగు ఇండస్ట్రీలో కూడా కార్డు ఇవ్వాలని పదేపదే నా భర్త, నేను ఇతర కొరియోగ్రాఫర్లను కోరామన్నారు. భయపెట్టి బలాత్కారం చేస్తే ఇన్నాళ్లు ఎందుకు మౌనంగా ఉందని? ఆమె గత ఇంటర్వ్యూలలో జానీ మాస్టర్ వల్లనే నాకు సినిమా అవకాశాలు వచ్చాయని నవ్వుతూ చెప్పిందని, ఆ సమయంలో ఆ యువతి ముఖంలో ఎక్కడా భయం కనిపించలేదన్నారు. 16.ఏళ్ల వయసులోనే బలాత్కారం చేసినట్లు వస్తున్న ఆరోపణల్లో నిజం లేదని, ఆధారాలుంటే బయట పెట్టాలని సవాల్ చేశారు. యువతి ఆరోపణలు నిజమని తేలితే... నేనే జానీ మాస్టర్‌ను వదిలేసి వెళ్లిపోతానని పేర్కొంది.

# అక్రమ నిర్మాణం కూల్చండి

>> చింది. కూల్చివేతపై స్టే ఇవ్వాలని నేహారెడ్డి తరపు న్యాయవాది చేసిన అభ్యర్థనను తోసిపుచ్చింది. విచారణను ఈ నెల 25కు వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖ జిల్లా భీమిలి బీచ్ వద్ద సముద్రపు నీటికి అతి సమీపంలో సీఆర్‌జడ్ నిబంధనలను ఉల్లంఘించి విజయసాయిరెడ్డి కుమార్తె పెనకా నేహారెడ్డి కాంక్రీట్ ప్రహరీ నిర్మించడాన్ని సవాలు చేస్తూ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ హైకోర్టులో పిల్ వేశారు. దీనిపై హైకోర్టు బుధవారం మరోసారి విచారణ జరిపింది. నేహారెడ్డి తరపున సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ సీఆర్‌జడ్ 2 పరిధిలో మాత్రమే నిర్మాణాలు చేశామని సీఆర్‌జడ్ 1 పరిధిలో కాదని చెప్పారు. రాజకీయ కక్షతో పిల్ దాఖలు చేశారన్నారు. ధర్మాసనం స్పందిస్తూ కోర్టు ముందున్న ఫోటోలను పరిశీలిస్తే సీఆర్‌జడ్ 2 పరిధిలోకి వచ్చే ప్రాంతంలో నిర్మాణాలు చేస్తున్నట్లు కనిపించట్లేదు. సముద్రానికి అతి సమీపంలో ప్రహరీ నిర్మించారు. నిర్మాణాల అనుమతులు ,ఇతర అంశాలను సింగిల్ జడ్జి వద్ద వ్యాజ్యంలో తేల్చుకోవాలి అని సూచించింది.

# లడ్డూలో కల్తీ?

>> ఇ ప్రొక్యూర్ మెంట్ ద్వారా నెయ్యి సరఫరా చేసుకునే టిటిడి నెయ్యినాణ్యత పరీక్ష ల్యాబ్ తిరుమలలోనే ఉంది. మార్కెటింగ్ విభాగం కూడా నెయ్యిని తనిఖీచేసి తిరుమలకు పంపుతారు. ఈ నేపథ్యంలో జంతువుల కొవ్వునుండి తీసింది వాడారనేది ఇప్పుడు భక్తుల్లోనూ పెద్ద చర్చకు దారితీసింది. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ఆరోపణలతో అటు టిటిడి వర్గాల్లోనూ ఇటు భక్తుల్లోనూ దుమారం రేపుతోంది. కాగా గత టిటిడి బోర్డు మాజీ ఛైర్మన్లు కూడా ఈ విషయంపై స్పందించారు.

**హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా దుష్ప్రచారం: వైవి**

తిరుమల లడ్డూనాణ్యతపై ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలను టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఖండించారు. తన బోర్డు హయాంలో ఎలాంటి తప్పిదాలు చేయలేదని, అక్రమాలకు పాల్పడలేదని ఉద్ఘాటించారు. లడ్డూ నాణ్యత విషయంలో ఎక్కడా తాము రాజీ పడలేదని చెప్పారు. తనపై ఆరోపణలు నిరూపించకపోతే చట్టపరమైన చర్యలకు దిగుతామని ఆయన హెచ్చరించారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు.

**ఆ శ్రీవారే చూసుకుంటాడు: భూమన**

చంద్రబాబునాయుడు రాజకీయ పావుగా తిరుమలను వాడుకుంటున్నారని టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మండిపడ్డారు. తిరుమల లడ్డూప్రసాదం తయారీలో జంతువుల కొవ్వునూనె ఉపయోగిస్తే అది కలిపిన వారిని ఆ శ్రీవారే సర్వనాశనం చేస్తాడని అన్నారు. అది కలపలేదని తేలితే చంద్రబాబు కుటుంబాన్ని దేవుడు సర్వనాశనంచేస్తాడని సంచలనం వ్యాఖ్యలు చేశారు. హిందూయేతర వ్యక్తిని విజిలెన్స్ కమిటీలో ఎలా నియమిస్తారని ప్రశ్నించారు.

**నాసిరకం నెయ్యివాడకం మాజీ అధికారి పుణ్యమే: ఓవి రమణ**

గత ఐదేళ్లలో జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు విదేశాల నుండి బట్టర్ అయిల్ దిగుమతి చేసుకుని శ్రీవారి లడ్డూతయారీకి వినియోగించారని టిటిడి బోర్డు మాజీసభ్యుడు ఓవి రమణ సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆయన తిరుపతిలో మీడియాతో మాట్లాడారు. ఒక మాజీ అధికారి పుణ్యమే లడ్డూలలో నాసిరకం నెయ్యి వాడకానికి కారణమని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చెప్పినవన్నీ నిజాలేనన్నారు. తిరుమల లడ్డూతయారీలో కొవ్వునూనెవాడారని సిఎం చేసిన నిజాల వ్యాఖ్యలపై వైవి సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి విమర్శలు సరికాదన్నారు. ఇతర రాష్ట్రాల్లోనుండి కొనుగోలుచేయడం కమీషన్లకోసమేనన్నారు.

**ఉద్యోగులను అవమానపరచడమే: కందారపు**

తిరుమల లడ్డూల తయారీలో జంతువుల కొవ్వును వినియోగించారని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యలు టిటిడి పోటు కార్మికులను, ఉద్యోగులను అవమానపరచడమేనని టిటిడి ఉద్యోగ కార్మికసంఘాల గౌరవ అధ్యక్షుడు కందారపు మురళి విమర్శించారు. టిటిడిలో పారదర్శక విధానం ఉందని, ప్రసాదాల తయారీలో పదార్థాల తనిఖీకి టిటిడిలో తనిఖీ ల్యాబ్ ఉందన్నారు. టిటిడి నాణ్యతప్రమాణాలకు తగ్గట్లు ఉంటేనే నెయ్యిని వినియోగిస్తుందన్నారు.

# ఎపిని ఆక్వా హబ్‌గా మారుస్తాం

## ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర, కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ

**విజయవాడ సెప్టెంబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ఎక్సైజ్ హబ్‌గా మారుస్తామని ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర ,కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మభూపతిరాజు తెలిపారు. కృష్ణా జిల్లా పామర్రు మండలం కురుమద్దలిలో ఆక్వా ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర,కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మలు ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీని ఆక్వా హబ్‌గా మారుద్దామని పిలుపునిచ్చారు. ఆక్వా రంగానికి అనేక రాయితీలు ఇచ్చి ఉత్పత్తి రంగంలో జాతీయ స్థాయిలో ముందంజన ఉంచుతామన్నారు.ఆక్వా రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు.రాష్ట్రం నుంచి ఆక్వా ఉత్పత్తులను అంతర్జాతీయంగా ఎగుమతి చేసే దిశలో కార్యచరణ ఉంటుందన్నారు. ప్రాసెసింగ్ యూనిట్లును అందుబాటులోకి తెస్తామన్నారు. విద్యుత్తు రాయితీలు ఇస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ముందుకు వెళ్దామన్నారు.

గత ప్రభుత్వం హయాంలో సీడ్, ఫీడ్ విషయంలోనూ ఆక్వా రైతులను జగన్ వేధింపులకు గురి చేశారని మండిపడ్డారు. జే ట్యాక్స్ బాదుడుతో ఆక్వా రంగం సర్వనాశనమైందని ఫిష్ ఆంధ్ర పేరుతో మత్స్య రంగాన్ని జగన్ ఫినిష్ చేశారని విమర్శించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమాన్ని సీఎం చంద్రబాబు ఆలోచిస్తున్నారన్నారు.కేంద్రం ఏపీ అభివృద్ధికి అన్ని వేళల్లో అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



గురువారం న్యూఢిల్లీలో నావల్ కమాండర్ల కార్యక్రమంలో పాల్గొన్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్

# వైఎస్సార్సీకి సామినేని గుడ్‌బై

>> సభ్యునిగా ఆయన గెలుపొందారు.మెగాస్టార్ చిరంజీవి కుటుంబంతో ఆయనకు అత్యంత సన్నిహిత,బంధుత్వ సంబంధాలున్నా, ప్రత్యేక ఆహ్వానం వచ్చిన కాంగ్రెస్‌ను వదిలిపెట్టలేదు. అనంతర పరిణామాల్లో ఆయన వైకాంగ్రెస్‌లోకి వచ్చారు.పార్టీలో ఆయన ఉపముఖ్యమంత్రి / మంత్రి పదవి ఇస్తానని జగన్ వాగ్దానం చేసినట్లు ప్రచారం జరిగింది.తొలి,మలి మంత్రి వర్గాల్లో ఆయన సానం లభించలేదు,2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు పార్టీ అధినాయకత్వం ముందు తనకు జరిగిన అన్యాయం పట్ల వాపోయారు. రాజకీయాల్లో తాను క్రియాశీలకంగా రంగంలోకి తీసుకుని వచ్చిన జోగి రమేష్‌కు మంత్రి పదవి ఇచ్చి తనకు ఇవ్వకపోవడం పట్ల ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసారు.ఈ క్రమంలో జనసేనలో చేరాలనే వత్తిడి ఎన్నికల ముందు వచ్చినా, సామినేని ఎందుకో ఆ పార్టీలో చేరతారనే దశలో వెనక్కితగ్గారు.ఇటీవల ఎన్నికల్లో ఆయన వైకాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఒడిపోయారు.అయినప్పటికి జగన్‌తో సన్నిహితంగా ఉండటానికి ప్రయత్నించారు.అయితే అక్కడగతంలో ఉండే పరిస్థితులుండటంతో బయటకు వచ్చేయాలని నిర్ణయం తీసుకున్నారు.ఇప్పటికే ఆయన కీలక అనుచరులు,మున్సిపాలి ఛైర్మన్ కౌన్సిలర్లు టిడిపిలో చేరిపోయారు.ఉదయభాను జనసేనలో చేరి, టిడిపితో కలిసి పనిచేయాల్సి ఉంది.మాజీ మంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు తొండెపు దశరథ్ జనార్దన్‌తో ఆయన రాజకీయాల్లో సైద్దాంతికంశాల్లో తప్పించి మంచి స్నేహ సంబంధాలున్నాయి.టిడిపి నుంచి ఎంఎల్‌ఎగా చేస్తున్న శ్రీరాం తాతయ్యతో కేవలం రాజకీయపరమైన విబేధాలున్నాయి.సామినేనికి విజయవాడ నగరం,ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ఉమ్మడి గోదావరి జిల్లాలో సామినేనికి సామాజిక వర్గం పరంగా మంచిపట్టుంది.పవన్‌ను కలిసిన తరువాత మీడియా మాట్లాడుతూ వైకాంగ్రెస్ మంచి వాతావరణ బాగోలేదన్నారు,.ఈ విషయం జగన్‌తో అనేక పర్యాయాలు చెప్పినా స్పందించడం లేదన్నారు.పవన్ కల్యాణ్‌లో ప్రజలకు సేవను అందించాలనే అంకితభావంఉందన్నారు. ఆయనతో కలిసి ప్రజా సేవలో ముందుకు అడుగుల వేస్తున్నామన్నారు.

# బాలినేని భేటీ

>> కల్యాణ్ సమావేశమయ్యారు త్వరలోనే ఆయన జనసేన గూటికి చేరే అవకాశముంది. పవన్ కల్యాణ్‌తో భేటీ అనంతరం బాలినేని మాట్లాడుతూ అడిగిన వెంటనే పార్టీలోకి ఆహ్వానించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో ఒంగోలులో కార్యక్రమం ఏర్పాటు చేసి పవన్ సమక్షంలో జనసేనలో చేరనున్నట్లు బాలినేని తెలిపారు. అందరిని కలుపుకుని జనసేన పార్టీతో ముందు అడుగులు వేస్తానన్నారు.జగన్‌ను తాను బ్లాక్ మెయిల్ చేసినట్లు కొన్ని సామాజిక మాధ్యమాలు ప్రచారం చేస్తున్నాయన్నారు.అది వారి విజ్ఞతకు వదిలేస్తున్నారన్నారు.గతంలోను తాను పార్టీలో చోటు చేసుకున్న పరిణామాలు, పార్టీ ప్రజల అభిప్రాయం తెలిపినా జగన్ సంపందించలేదన్నారు, గత ఎన్నికల్లోనే ఎన్నో త్యాగాలు చేసాను.పార్టీ కోసం ఆస్తులు పోగొట్టుకున్నాను. జగన్ తన గురించి ఏ నాడు మంచిగా మాట్లాడలేదు. పార్టీకి తాను అందిస్తున్న సేవల గురించి ప్రస్తావించలేదు.పవన్ కల్యాణ్ అలా కాదని,తన గురించి తెలియకున్నా ఎంతో అభిమానంగా మాట్లాడారన్నారు.

# ప్రసాదం అందిస్తాం

>> చారు. పేదలకు స్వయంగా టోకెన్లు ఇచ్చి భోజనం వడ్డిం చారు.రూ.అయిదుకే నిర్దిష్ట వేళలో నాణ్యమైన భోజనం,అల్పాహారం అందిస్తున్నామన్నారు. వెంకటేశ్వరస్వామిని తీసుకెళ్లి పెళ్లిళ్లు, పేరంటాలు ఉంటే అక్కడ కుడా ఊరేగించే పరిస్థితికి వచ్చారు.ఆ రోజు కుడా తాను తప్పుబట్టాను. రాజకీయ ప్రయోజనాల కోసం వెంకటేశ్వరస్వామిని ఉపయోగించుకోవద్దన్నారు. స్వామివారి ప్రసాదం నాణ్యతను పెంచుతామన్నారు. తిరుమలలో వెంకటేశ్వరస్వామి దర్శించుకోవాలని ప్రతి హిందువు భావిస్తారు.అటువంటి పుణక్షేత్రాన్ని నిర్లక్ష్యం చేసారు.అక్కడ ప్రక్షాళన కార్యక్రమం ప్రారంభమైందన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 19/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 653849
2nd Prize Rs.7000/- 29180
3rd Prize Rs.3500/-
09180 29467 33193 35323 38212
39646 40552 52089 85540 94570
4th Prize Rs.200/-
0336 0869 1266 2169 3319
3557 4835 6491 9195 9944
5th Prize Rs.100/-
2766 3146 3716 3743 3931
4224 5188 7541 8729 9536
6th Prize Rs.50/-
0004 1281 2657 4504 5898 8569
0055 1339 2791 4561 6038 8650
0203 1364 2848 4617 6215 8759
0244 1402 2883 4724 6865 8966
0307 1505 2903 4764 6871 9250
0351 1546 3194 4790 6883 9321
0480 1553 3222 4791 6893 9334
0485 1651 3389 5165 6946 9359
0501 2039 3446 5342 7035 9448
0548 2183 3450 5350 7182 9468
0741 2360 3567 5354 7329 9696
0793 2380 3608 5441 7349 9706
0811 2481 3752 5456 7497 9720
0812 2525 3753 5573 7760 9790
0987 2552 3835 5630 7992 9913
1140 2561 3996 5633 8355
1147 2592 4460 5681 8487

SINGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 206059
2nd Prize Rs.7000/- 62054
3rd Prize Rs.3500/-
03168 04495 21015 24171 38804
50881 73694 81303 88519 96013
4th Prize Rs.200/-
0633 1019 3186 5399 5518
5759 6589 7590 9361 9367
5th Prize Rs.100/-
0001 0825 2061 5596 5969
7965 8023 8664 9031 9851
6th Prize Rs.50/-
0006 1619 3641 5432 6749 8254
0280 1637 3686 5526 6939 8376
0352 1688 3702 5533 6967 8416
0362 1783 3725 5644 6978 8819
0363 2144 3771 5741 7004 8875
0719 2256 3909 5930 7519 9325
0792 2315 3932 5977 7546 9426
0902 2324 4027 6054 7560 9494
0981 2570 4329 6171 7700 9498
1033 2580 4342 6265 7736 9514
1083 2804 4958 6335 7751 9530
1105 3208 4999 6366 7836 9625
1394 3336 5056 6392 7850 9781
1421 3365 5129 6438 7857 9788
1426 3407 5146 6451 8082 9945
1543 3480 5258 6456 8237
1577 3629 5294 6605 8238

KUIL SERIES Dr No:12
1st Prize Rs.100000/- 039047
2nd Prize Rs.7000/- 68987
3rd Prize Rs.3500/-
00943 17799 25633 26071 46513
68730 75717 83732 89844 98889
4th Prize Rs.200/-
0350 0579 0674 1008 1663
3081 4830 5785 5847 6506
5th Prize Rs.100/-
0601 1709 2178 2674 3746
6298 6608 7005 7457 7761
6th Prize Rs.50/-
0032 1065 2434 5003 7169 8752
0035 1092 2846 5110 7219 8800
0041 1165 2938 5332 7274 8866
0045 1286 3015 5391 7295 9030
0112 1305 3169 5442 7410 9145
0129 1492 3230 5578 7416 9458
0181 1773 3256 5810 7638 9469
0189 1845 3580 5865 7691 9508
0200 1847 3952 6005 7708 9524
0208 1850 3975 6040 7855 9556
0266 2023 4009 6118 7878 9557
0308 2052 4050 6297 8166 9634
0369 2193 4479 6357 8171 9675
0577 2217 4710 6593 8200 9861
0657 2266 4822 6609 8214 9862
0908 2339 4848 6667 8727
0915 2432 4983 6704 8749

ROSA SERIES Dr No:12
1st Prize Rs.100000/- 425655
2nd Prize Rs.7000/- 51260
3rd Prize Rs.3500/-
24434 25232 56385 69822 71018
73218 87958 87974 93015 93934
4th Prize Rs.200/-
0702 1507 1639 3497 4058
4988 6239 7261 9161 9971
5th Prize Rs.100/-
1215 1396 2297 2516 4582
8028 8117 8784 9490 9833
6th Prize Rs.50/-
0009 1975 2891 5314 6916 8526
0121 2051 3074 5422 6925 8562
0199 2053 3185 5929 6963 8579
0251 2088 3191 6201 7029 8640
0563 2100 3301 6269 7079 9022
0732 2101 3416 6361 7217 9025
0761 2407 3480 6421 7300 9045
0902 2421 3949 6483 7771 9127
1146 2553 4025 6543 7829 9146
1207 2578 4144 6579 7857 9182
1476 2603 4192 6644 8230 9268
1512 2631 4243 6681 8265 9411
1606 2643 4572 6682 8269 9465
1663 2684 4613 6738 8276 9511
1700 2695 4649 6761 8331 9949
1766 2780 5112 6815 8459
1879 2880 5119 6837 8492

DEAR SERIES Dr No:12
1st Prize Rs.100000/- 127988
2nd Prize Rs.7000/- 40707
3rd Prize Rs.3500/-
05591 13268 20517 52830 58431
62517 63434 79037 82073 94755
4th Prize Rs.200/-
0703 0767 2067 2229 3723
4261 4615 5745 7267 8571
5th Prize Rs.100/-
0570 0923 1983 2733 4647
5117 6412 7877 8610 9682
6th Prize Rs.50/-
0253 1525 3346 4018 5946 8325
0266 1577 3367 4093 6047 8497
0312 1601 3373 4106 6085 8576
0381 1632 3550 4149 6091 8775
0451 1881 3573 4196 6318 8777
0589 2041 3594 4311 6707 8915
0593 2245 3604 4379 6865 9013
0654 2294 3611 4570 6904 9107
0935 2295 3645 4756 6958 9110
1017 2476 3687 5225 7026 9207
1027 2783 3688 5257 7216 9518
1047 2794 3863 5268 7265 9647
1082 2820 3950 5358 7418 9949
1122 2826 3956 5574 7466 9964
1283 2904 3971 5723 7592 9974
1412 2985 3990 5869 7957
1468 3322 4007 5872 8193

THANGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 517546
2nd Prize Rs.7000/- 26925
3rd Prize Rs.3500/-
07032 08820 31541 34737 56811
58682 63468 65204 81173 88611
4th Prize Rs.200/-
0190 2361 2655 2701 3775
4565 5834 6817 7332 8606
5th Prize Rs.100/-
0013 1031 1237 2363 3596
5716 7221 7278 7563 9836
6th Prize Rs.50/-
0007 1424 3527 5167 6569 8088
0037 1448 3694 5295 6721 8231
0045 1500 3872 5335 6787 8340
0267 1761 3949 5407 6813 8453
0269 1764 3961 5691 6910 8509
0276 1893 4082 5756 6979 8659
0604 2084 4149 5815 7000 8686
0652 2142 4382 5853 7014 8701
0658 2256 4525 5912 7043 8736
0780 2257 4543 5937 7088 8799
0871 2470 4556 6094 7150 8834
0874 2515 4771 6179 7422 8922
0943 2908 4977 6291 7664 8959
1141 2977 4978 6457 7693 9011
1175 3080 5056 6472 7762 9329
1221 3424 5080 6506 7828
1317 3460 5086 6515 7854

THE GOVERNMENT OF BODOLAND
Results of 19/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 616134
2nd Prize Rs.7000/- 73886
3rd Prize Rs.3500/-
02557 05433 22731 32680 48107
58851 72230 87557 89634 94390
4th Prize Rs.200/-
0046 0254 0310 1325 1326
1489 2126 3493 4215 7831
5th Prize Rs.100/-
0171 3279 3694 5520 6038
7744 7749 8125 8181 9333
6th Prize Rs.50/-
0078 2115 3656 5525 6662 9261
0255 2117 3687 5530 6696 9323
0370 2144 3688 5559 6905 9360
0482 2207 3726 5573 7065 9363
0542 2319 3763 5581 7293 9453
1154 2364 3772 5647 7365 9482
1156 2417 3824 5676 8109 9513
1223 2447 4041 5705 8410 9556
1241 2460 4494 5827 8574 9707
1350 3003 4504 5885 8581 9723
1397 3075 4664 6034 8709 9725
1432 3082 4685 6138 8846 9798
1480 3095 4704 6214 8875 9897
1497 3320 4797 6241 8916 9900
1615 3385 5361 6301 9054 9927
1964 3446 5472 6547 9175
2037 3524 5523 6557 9235

NALLANERAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 943302
2nd Prize Rs.7000/- 56192
3rd Prize Rs.3500/-
05287 13508 13743 14873 22336
31138 42607 82735 97687 99233
4th Prize Rs.200/-
0022 0189 0572 2624 3753
5670 5938 6339 6777 9418
5th Prize Rs.100/-
0045 3171 3791 3866 4420
4421 4690 5447 7398 8579
6th Prize Rs.50/-
0046 1939 3301 4566 6674 8508
0533 2007 3317 4751 6710 8757
0570 2034 3343 4966 6760 8995
0700 2217 3656 5049 6838 9069
0908 2304 3678 5133 6881 9167
0931 2327 3684 5207 7181 9248
1113 2331 3752 5218 7219 9273
1226 2374 3804 5229 7634 9275
1280 2473 3882 5250 7732 9286
1337 2523 4238 5256 7788 9423
1340 2685 4250 5363 7857 9432
1697 2803 4300 5423 7925 9475
1717 2804 4354 5584 7985 9719
1817 2863 4355 6132 8000 9732
1835 2956 4399 6400 8077 9932
1900 3138 4514 6634 8081
1916 3265 4565 6662 8148

KUMARAN SERIES Dr No:12
1st Prize Rs.100000/- 664719
2nd Prize Rs.7000/- 85618
3rd Prize Rs.3500/-
10471 14505 20415 64908 65467
67165 67358 71589 75664 86663
4th Prize Rs.200/-
0605 1110 1133 1683 1731
3966 5335 5645 6455 7445
5th Prize Rs.100/-
0725 1464 1992 2910 3730
4911 6532 6646 8868 9158
6th Prize Rs.50/-
0133 1794 4192 5902 8114 9104
0149 1802 4226 6102 8206 9159
0245 1928 4229 6225 8223 9222
0375 2070 4253 6341 8247 9246
0533 2072 4388 6394 8340 9288
0560 2089 4467 6757 8490 9316
0620 2156 4507 6972 8504 9320
0781 2234 4705 7092 8705 9332
0914 2297 4869 7332 8721 9431
0922 2388 4987 7356 8750 9456
0932 2399 5075 7518 8790 9645
1082 2821 5159 7556 8836 9651
1117 2945 5286 7583 8862 9807
1362 3000 5380 7617 8866 9830
1406 3154 5431 7655 8928 9926
1425 3210 5688 7976 8979
1442 3764 5887 7980 9087

VISHNU SERIES Dr No:12
1st Prize Rs.100000/- 563470
2nd Prize Rs.7000/- 17550
3rd Prize Rs.3500/-
08840 29726 40178 43211 54734
62101 66556 77706 81604 97737
4th Prize Rs.200/-
0082 0394 3092 3973 4510
4644 4725 4947 5898 8548
5th Prize Rs.100/-
0045 0777 2319 2426 6251
6404 6582 7388 8791 9553
6th Prize Rs.50/-
0702 1756 3659 5854 7172 8148
0731 1913 3663 5991 7212 8340
0732 2313 3721 6039 7239 8460
0761 2545 3724 6135 7247 8552
0808 2770 3780 6146 7271 8559
0838 2910 3794 6242 7287 8573
0982 2987 3817 6260 7377 8619
1003 3012 3884 6307 7426 8673
1119 3022 4347 6407 7628 8718
1191 3082 4616 6489 7686 8918
1336 3266 4686 6510 7689 9010
1382 3282 4828 6545 7727 9383
1386 3382 4998 6610 7766 9657
1434 3471 5212 6686 7859 9711
1580 3550 5456 6712 7956 9801
1705 3594 5614 6766 8011
1740 3608 5818 6910 8046

SWARNALAXMI SERIES Dr No:12
1st Prize Rs.100000/- 237503
2nd Prize Rs.7000/- 48316
3rd Prize Rs.3500/-
15602 26103 26987 59210 59552
61263 72722 83643 94200 94274
4th Prize Rs.200/-
0334 1403 2002 2224 3382
3557 5244 7032 9751 9920
5th Prize Rs.100/-
1192 2303 4339 4954 6257
8304 9346 9420 9523 9565
6th Prize Rs.50/-
0068 1255 3564 5493 7410 8700
0089 1260 3583 5577 7465 8791
0110 1539 3658 5858 7475 8985
0120 1554 3670 5896 7577 9121
0167 1784 3803 5924 7814 9160
0182 1809 3895 6104 7837 9196
0242 1952 3993 6206 7898 9241
0462 2117 3998 6312 8086 9300
0463 2508 4057 6358 8129 9407
0584 2618 4405 6410 8156 9491
0611 2629 4406 6791 8158 9627
0811 2851 4687 6865 8288 9651
0862 2882 4688 7054 8302 9703
0926 2960 4819 7245 8523 9930
0952 3274 5259 7268 8608 9987
0964 3279 5460 7298 8638
1170 3511 5461 7362 8647

LION SERIES Dr No:12
1st Prize Rs.100000/- 371713
2nd Prize Rs.7000/- 25371
3rd Prize Rs.3500/-
14709 25988 36585 47917 58424
58864 69197 71380 82495 93168
4th Prize Rs.200/-
1179 1851 2200 2766 4363
5070 5109 8638 8984 9366
5th Prize Rs.100/-
0011 2527 2934 3611 3752
3855 3864 6222 8471 8832
6th Prize Rs.50/-
0052 1679 2939 4316 6059 7759
0062 1726 2948 4325 6386 7865
0108 1755 3097 4389 6389 7889
0135 1959 3130 4562 6396 7955
0330 2024 3356 4689 6400 8104
0719 2036 3408 4697 6769 8310
0739 2238 3519 4835 6900 8482
0765 2245 3606 4893 6924 8565
0865 2258 3643 4934 6974 8791
0887 2404 3692 5170 7013 8921
1159 2422 3713 5213 7091 9065
1264 2454 3724 5239 7099 9067
1355 2551 3744 5477 7161 9493
1517 2632 3813 5661 7543 9569
1521 2716 3941 5664 7576 9854
1580 2780 3943 5932 7738
1660 2871 4102 5938 7758

# జత్వానీ కేసులో కదులుతున్న డొంక

>> అప్పటి ఇంటలిజెన్స్ అధిపతి పిఎస్ఆర్ ఆంజనేయులేనని వెల్లడించారు. విజయవాడ సిపి క్రాంతి రాణా టాటాను,తనని సిఎంఒకు పిలిపించి ఈ మేరకు మౌఖికంగా చేయాల్సిన వ్యవహారాన్ని వివరించారని అక్కడే పిజెఆర్ వివరించారని, విశాల్ గున్నీ పేర్కొన్నారు. విజయవాడ సిపి కార్యాలయం నుండే తాము ముంబాయి వెళ్లేందుకు విమాన టిక్కెట్లు బుక్కయ్యాయని తెలిపారు. మొత్తం పూసగుచ్చినట్లుగా వ్యవహారాన్నంతా మూడు పేజీల వాంగ్మూలంలో ఆయన వ్రాసి ఇచ్చినట్లు తెలియవచ్చింది.ఫిబ్రవరి 2న కుక్కల విద్యాసాగర్‌తో ఒక అబద్దపుకేసును జత్వానీపై పెట్టామని ఆయన ఒప్పుకున్నారు. విజయవాడ డిసిపీగా అప్పట్లో పనిచేస్తున్న విశాల్ గున్నీని అప్పటి వైఎస్సార్సీ ప్రభుత్వం విశాఖపట్నం రేంజి డిఐజిగా బదలీ చేసింది. కాని జత్వానీ కేసులో వ్యవహారలన్నీ చక్కబెట్టిన తర్వాత మాత్రమే ఆయన విశాఖ రేంజి డిఐజిగా ఛార్జి తీసుకున్నారు. దీనికి ముందు జత్వానీని అరెస్ట్ చేసి తీసుకువచ్చి,తమకు కావల్సిన పనిని చేసిపెడితేనే రిలీవ్ చేస్తామని తనపై తీవ్ర ఒత్తిడి తెచ్చారని ఆయన తన వాంగ్మూలంలో పేర్కొన్నట్లు తెలియవచ్చింది. జత్వానీపై కేసును నమోదు చేయడం కోసం ఫోర్జరీ డాక్యుమెంట్లను సృష్టించడానికి గాను ఒంగోలుకు చెందిన ఒక న్యాయవాది ప్రముఖ పాత్ర వహించారని, ఆయన జనవరి 31,ఫిబ్రవరి 1,2 తేదీలలో పలు మార్లు క్రాంతి రాణా టాటాను కలిసారని ఆయన తెలిపారు. సదరు న్యాయవాది అంశంపై కూడ పోలీసులు లోతుగా విచారిస్తున్నట్లు సమాచారం. మరి కొద్ది రోజుల్లో ఆ రోజు జత్వానీని అరెస్ట్ చేయడానికి వెళ్లిన ఒక మహిళా ఎస్ఐ,మరికొంత మంది ఎస్ఐలు,పోలీసుల పేర్లు కూడ ఆయన తన లిఖిత పూర్వక సమాధానంలో వెల్లడించడంతో వారిని కూడ మరి కొద్ది రోజుల్లో అరెస్ట్: చేయనున్నట్లు సమాచారం. సీతారామాంజనేయులు, క్రాంతి రాణాటాటా, విశాల్ గున్నీల కాల్ రికార్డులను కూడ ఈ కేసు దర్యాప్తు కోసం ప్రత్యేకంగా నియమింపబడ్డ అధికారులు తనిఖీ చేస్తున్నారు. వీరందరికి అలా చేయమని సూచనలిచ్చిన వైఎస్సార్సీకి చెందిన 'పెద్ద తల కాయ' అయిన ఒక ప్రముఖ రాజకీయ నాయకుని పేరుకూడ దర్యాప్తులో వెలికి రావడంతో ఆ దిశగా కూడ పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికి మరి కొద్ది రోజుల్లో ఈ కేసులో పోలీసులు తీసుకునే చర్యలు వైఎస్సార్సీకి తీవ్ర తలనొప్పిని తెచ్చి పెడతాయని పలువురు వ్యాఖ్యా నిస్తున్నారు.

**బట్టబయలైన కుట్ర?**

అప్పటి టాస్క్‌ఫోర్స్ ఎడిసిపి రమణమూర్తి,సిఐ శ్రీధర్,ఎస్ఐ షరీఫ్‌లు తొలుత విజయవాడ నుండి జత్వానీని అరెస్ట్ చేయడానికి బయలుదేరినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. వీరితో పాటు విశాల్‌గున్నీ కూడ ముంబాయి వెళ్లి అక్కడ 2 వ తేదీ సాయంత్రం ఒక చోట కలుసుకొని,జెత్వానీ అరెస్ట్‌కు పథక రచన చేశారు. కుక్కల విద్యాసాగర్ కూడ వేరేగా ముంబాయి చేరుకుని,వీరిని కలిసినట్లు సమాచారం.అనంతరం కుక్కల విద్యాసాగర్ అప్పటికే తనకు పరిచయమున్న జత్వానీకి ఫోన్ చేసి ఆమె కదలికలు తెలుసుకొని విశాల్‌గున్నీ బృందానికి వాటిని చేరవేయడంతో కారులో ప్రయాణిస్తున్న ఆమెను మార్గమధ్యంలోనే అడ్డగించి అరెస్ట్ చేసినట్లు ఆయన లిఖిత పూర్వక వాంగ్మూలంలో పేర్కొన్నట్లు సమాచారం.జత్వానీ ఐ ఫోన్‌లోఉన్న ప్రముఖ పారిశ్రామికవేత్తకు చెందిన ఆధారాలను చెరిపివేయడానికి యత్నించగా, అది విఫలమైందని కూడ ఆ సమాధానంలో పేర్కొన్నట్లు సమాచారం.

# హోంమంత్రి అనితతో నటి జత్వానీ భేటీ

>> హోం మంత్రికి వివరించాను. పోలీసులు నా విషయంలో నా ఫ్యామిలీతో దారుణంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీలో ప్రస్తుత ప్రభుత్వం వ్యవహరించిన తీరు అద్భుతంగా ఉంది. నాకున్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నందుకు ఎపి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నట్టు వెల్లడించారు సినీనటి జత్వాని ఇంకా ఎంక్వైరీ కొనసాగుతోంది. నాపై తప్పుడు కేసులుపెట్టిన ముగ్గురు ఐపీఎస్ అధికారులను సస్పెండ్ చేశారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపిన తర్వాతే ఆ ఐపిఎస్ అధికారులను సస్పెండ్ చేశారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో ఇంకెవరికి జరగకూడదు.కేసును మరింతత్వరగా విచారణ చేయాలని కోరాను. నాకు జరిగిన నష్టానికి ఎపి ప్రభుత్వంనుంచి నష్టపరిహారం కోరుతున్నానని సినీ నటి జత్వానీ పేర్కొన్నారు ఇక సినీనటి జత్వాని లాయర్ మాట్లాడుతూ జత్వానీ వ్యవహారంలో పెద్దలు ఎవరు ఉన్నారో బయటకు వచ్చింది. ఈ కేసు రూట్ కాజ్ ఏంటో అందరికీ తెలుసు ముంబైలో ఉన్న కేసును క్లోజ్ చేయించడం కోసం జత్వానీపై ఏపీలో కేసు పెట్టారు. ఎపిలో జత్వానీపై ఉన్న కేసు క్లోజ్ అయితే ముంబై కేసు గురించి ఆ రాష్ట్రంలో పోరాడతాం అన్నారు. జత్వానీ మీద కొందరు వ్యక్తిత్వ హననం చేస్తున్నారు. ఐపిఎస్‌లు ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తారని ఎవ్వరూ అనుకోలేదు.

జత్వానీ మీద కేసును విత్ డ్రా చేసుకుంటే ఆమె మీద పడిన మచ్చ పోతుంది. చట్టం అందర్నీ సమానంగానే చూడాలి. కుట్రకు మూలం ఎవరు? తెర వెనుక పెద్దలు ఎవరనేది విచారణలో తేలుతుంది. జత్వానీ ఫోన్‌ను ఓపెన్ చేసే ప్రయత్నం చేశారు. ఫోన్ ఎక్కడ ఓపెన్ చేయడానికి ప్రయత్నం చేశారో కూడా మేనేజ్ కూడా వచ్చింది. జత్వానీని అరెస్ట్ చేసినతర్వాత ఎవరికైనా చెప్పారా?కాపీలు ఇచ్చారా? అని జత్వానీ లాయర్ ప్రశ్నించారు ఇక జత్వాని కేసులో కొందరు రాజకీయవేత్తల ప్రమేయంపై పోలీసు నిఘావిభాగం సత్యశోధన చేస్తోంది.

## వారం - వర్జ్యం

తేది : 20-09-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
తదియ రా.9.15
అశ్విని రా.2.42
వర్జ్యం : రా.11.07-12.33
దు.ఉ.8.30-9.19,
(2) మ.12.34-1.23
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** శ్రమకు తగిన ఫలితం దక్కదు. ఆరోగ్య, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**వృషభం :** ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా వుంటుంది. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు. అకారణంగా వివాదాలు ఏర్పడవచ్చు.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి కొంతవరకు మెరుగుపడుతుంది. సంతానం సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు.

**సింహం:** పనులు సకాలంలో పూర్తిచేస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కన్య :** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. రుణ వత్తిడులు తొలుగుతాయి. వస్తులాభం.

**తుల :** ఇతరుల విషయాలలో జోక్యంతగదు. ముఖ్యమైన విషయాలలో మాత్రం పరీక్షాకాలంగావుంటుంది.

**వృశ్చికం:** జీవితభాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు. వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు..

**ధనుస్సు:** సంఘంలో గౌరవం లభిస్తుంది. కొత్త విద్యలపై ఆసక్తి చూపుతారు. వాహన సౌఖ్యం.

**మకరం:** అనుకోని అతిథుల నుండి ఆహ్వానాలు అందుతాయి. ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి.

**కుంభం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. శ్రమానంతరం పనులు పూర్తి కాగలవు.

**మీనం :**వృత్తి, వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురై చికాకులుపెడతాయి. ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం f: fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

20-9-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 233 పేజీలు: 12 వెల: 6.50


## వక్ఫ్ సవరణ బిల్లుపై జెపిసి తొలి భేటీ

5లో

## కాంగ్రెస్ కాపీ పేస్ట్ పార్టీ: జెపి నడ్డా



# 15 శాతం వృద్ధిరేటు లక్ష్యం

### స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ నవంబరు 1న ఆవిష్కరణ: సిఎస్ నీరబ్ కుమార్ వెల్లడి

**సచివాలయం,సెప్టెంబరు 19,ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్2047లో భాగంగా అభివృద్ధిచెందిన ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించి నవంబర్ 1వ తేదిన ఆవిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ వెల్లడించారు.ఏడాదికి 15శాతం వృద్ధిరేటు సాధనే లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047విజన్ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు.2047నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దడంతోపాటు 43వేల డాలర్లకు పైగా తలసరి ఆదాయంతో కూడిన 2.4ట్రిలియన్ డాలర్ల ఎకానమీ గల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నట్లుగా సిఎస్ పేర్కొన్నారు.ఏపి 974కిమీ పొడవుగల సముద్రతీర ప్రాంతాన్ని కలిగి ఉందని ప్రస్తుతం ఉన్న పోర్టులతో పాటు కొత్తగా మూలపేట, గంగవరం, రామాయపట్నం, కృష్ణపట్నం పోర్టులు అందుబాటులోనికి రానున్నాయని సిఎస్ చెప్పారు. అత్యున్నత నాణ్యత నెక్స్ట్ జనరేషన్ సర్వీసెస్ హబ్‌గాను,ప్రధాన పర్యాటక కేంద్రంగాను,వృద్ధి కేంద్రాలుగా మహా నగరాలు సాంకేతికతతో కూడిన అందుబాటులో ఉండే వైద్యం,గౌరవప్రదమైన సురక్షిత,ఉత్పాదక జీవితం,వాతావరణం,మొదట ప్రాధాన్యతగా అభివృద్ధి విధానం,సుస్థిర ప్రభుత్వం డిజిటల్ సుపరిపాలన స్థిరమైన వృద్ధితో కూడిన ఆర్థిక వ్యవస్థ,ఆర్థిక విధానంతో కూడిన రాష్ట్రాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో స్వర్ణాంధ్ర2047విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించేందుకు ప్రజల నుండి సూచనలు, సలహాలు, స్పందనను తీసుకోవడం జరుగుతుందని సిఎస్ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రణాళికా శాఖ ముఖ్యకార్యదర్శి పియూష్‌కుమార్ స్వర్ణాంధ్ర 2047 ప్రణాళిక ఉద్దేశ్యాలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు.విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్,ఉన్నత విద్యాశాఖ,ఐటి శాఖ కార్యదర్శి సౌరవ గౌర్ స్వర్ణాంధ్ర 2047కు ఆయా శాఖల పరంగా తీసుకుంటున్న చర్యలను వివరించారు.

# ప్రతి ఇంటికి సురక్షిత నీరు



### జల్‌జీవన్ మిషన్ కింద కొళాయిల ద్వారా సరఫరా

### 2027 నాటికి అన్ని ఇళ్లకు కొళాయి నీరు

### నీటి సరఫరా సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షిత నీటిని అందించాలి. ఇందుకు అనుగుణంగా పనుల్లో పురోగతి సాధించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నిరంతరాయంగా ఇంటింటికీ తాగునీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని స్పష్టం చేశారు. వెలగపూడి సచివాలయంలో గ్రామీణ నీటి సరఫరా, జల్ జీవన్ మిషన్ పథకాలపై సీఎం సమీక్ష చేశారు. 26 జిల్లాల్లో 95.44 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్ ద్వారా నీటిని అందించాల్సి ఉంది. ఇందులో 2019 ఆగస్టుకు ముందే 31.68 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఉన్నాయని అధికారులు సిఎంకు వివరించారు. 2019-24 మధ్య వైఎస్సార్సీ ప్రభుత్వం కేవలం 39.30 లక్షల కనెక్షన్లు మాత్రమే ఏర్పాటు చేయగలిగిందన్నారు. గత వైఎస్సార్సీ ప్రభుత్వం సకాలంలో మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేదు. అందువల్ల కేవలం 5 జిల్లాల్లో మాత్రమే 90 శాతానికి పైగా ట్యాప్ కనెక్షన్లుక పూర్తయ్యాయని అధికారులు వివరించారు. అనంతరం సిఎం మాట్లాడుతూ ప్రతి ఇంటికి సురక్షిత నీరు ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో ఎన్డీయే ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని వైఎస్సార్సీ ప్రభుత్వం నిర్వీర్యం చేయడంతో పాటు నిధులు తీసుకురావడంలో కూడా ఘోరంగా విఫలమైంది. కేంద్రం ఇచ్చిన రూ.27,248 కోట్లలో వైఎస్సార్సీ ప్రభుత్వం రూ.4235 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. ఇంకా 28 లక్షల ఇళ్లకు ట్యాప్ కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంది. జల్ జీవన్ మిషన్ పథకాన్ని ఉత్తరప్రదేశ్ మధ్యప్రదేశ్, కేరళతో పాటు పలు రాష్ట్రాలు బ్రహ్మాండంగా వినియోగించుకున్నాయి. కానీ వైఎస్సార్సీ ప్రభుత్వ అలసత్వం, మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడం కారణంగా పనులు ముందుకు సాగలేదు. తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఇక అడుగులు పడాలి. 2019కి ముందే పలు గ్రామాల్లో నిర్మాణమై ఉన్న ట్యాంకర్ల ద్వారా ట్యాప్ కనెక్షన్లు ఏర్పాటు చేసి నీటి సరఫరా చేశాం. కానీ తర్వాత వచ్చిన ప్రభుత్వం పట్టించుకోలేదు. సురక్షిత తాగునీటి ప్రతి ఇంటికీ నిరంతరం అందించేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలి. సమీపంలోని రిజర్వాయర్ల నుండి గ్రామాలకు పైప్ లైన్లు ఏర్పాటు చేసి నిరంతర తాగునీరు సరఫరా అయ్యేలా యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలి. ఇందుకోసం నీటి సామర్థ్యం వినియోగంపై ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకోవాలి. శాశ్వతంగా 95 లక్షల గృహాలకు నిరంతరం తాగు నీరు అందించాలి. మిగతా 28 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్ ఇవ్వడానికి డిపిఆర్ సిద్ధం చేయండి. ఇందుకోసం అత్యున్నత స్థాయి కన్సల్టెంట్లను భాగస్వామ్యంచేయండి . సురక్షిత నీటితోపాటు వేగంగా సరఫరా అయ్యేలా లీకేజీలను పర్యవేక్షించడానికి ఎస్‌సిఎడిఎ వంటి తాజా సాంకేతికతను ఉపయోగించాలి. పురోగతి లేని పనుల టెండర్లు రద్దు చేయాలి. వైఎస్సార్సీ ప్రభుత్వంతప్పిదాలే జల్ జీవన్ మిషన్ ఆలస్యానికి కారణం, ఆ తప్పులు సరిదిద్ది కేంద్రాన్ని రిక్వెస్ట్ చేసి నిధులు తీసుకొస్తాం. 2027 నాటికి ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీరు అందించడం ప్రభుత్వ ప్రధాన టార్గెట్. గత ఐదేళ్లలో జల్ జీవన్ మిషన్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసిఉంటే ఈ పాటికే ప్రతి ఇంటికి కుళాయి ద్వారా నీరుఅందేది. పనులు చేపట్టిన గుత్తేదారులు నిర్ణయించిన కాలానికి వాడుతున్నారో తనిఖీలు చేయాలి. సాఫీగా సాగాల్సిన జల్ జీవన్ మిషన్ పథకాన్ని వైసీపీ కాంప్లికేట్ చేసింది. మళ్లీ 3 నెలల్లో పనులు పట్టాలెక్కించి పరుగుల పెట్టాలి అని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, అధికారులు పాల్గొన్నారు.



గురువారం డి.సిఎం పవన్‌తో భేటీ అయిన బాలినేని

# డిప్యూటీ సిఎం పవన్‌తో బాలినేని భేటీ

### త్వరలోనే జనసేనలో చేరే అవకాశం

**విజయవాడ సెప్టెంబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి గురువారం జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌తో భేటీ అయ్యారు. నిన్న వైఎస్సార్సీకి రాజీనామా చేసిన అనంతరం బాలినేని నాగబాబుతో చర్చలు జరిపినట్టుసమాచారం. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో బాలినేని పవన్ >>2

# వైఎస్సార్సీకి సామినేని గుడ్‌బై

### మంగళగిరిలో పవన్‌తో భేటీ



**విజయవాడ, సెప్టెంబరు 19, ప్రభాత వార్తప్రతినిధి:** మాజీ సిఎం జగన్ కుటుంబానికి అనేక దశాబ్దాలుగా వ్యక్తిగతంగా ఎంతో సన్నిహితంగా ఉన్న ప్రభుత్వ మాజీ విప్ సామినేని ఉదయభాను వైఎస్సార్సీకి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. గురువారం ఆయన మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌తో భేటీ అయ్యారు. 1978 నుంచి విద్యార్థి దశ నుంచి సామినేని ఉదయభాను దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబానికి వ్యక్తిగతంగాను సాన్నిహిత్యంగా ఉండేవారు. ఆయన తండ్రి దివంగత సామినేని విశ్వనాధం టిడిపిలో ఉన్న రోజుల్లోనే ఆయన ఉమ్మడి కృష్ణాజిల్లా యువజన, కాంగ్రెస్ రాజకీయాల్లో చురుగ్గా వ్యవహరించారు. రెండు పర్యాయాలు కాంగ్రెస్ శాసనసభ్యునిగా, ఒక పర్యాయం వైఎస్సార్సీ శాసన >>2



### విజయసాయి కుమార్తె

# అక్రమ నిర్మాణం కూల్చండి

### హైకోర్టు ఆదేశం

**విజయవాడ సెప్టెంబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖ జిల్లా భీమిలి బీచ్ వద్ద సముద్రానికి అతి సమీపంలో సిఆర్‌జడ్ జోన్ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వైకాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయ సాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి అక్రమ నిర్మాణాన్ని కూల్చేయాలని అధికారులకు హైకోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు సమాచార పత్రాన్ని అనుసరించి ఈ విషయంలో రాజకీయ జోక్యంతో కూల్చివేత చర్యలను ఆపొద్దని జీవీఎంసీకి సూచించింది. నిర్మాణాల కూల్చివేతలపై స్టే ఉత్తర్వులు లేవని గుర్తుచేసింది. మీపని మీరుచేయండి అని అధికారులకు సూచించింది అక్రమ నిర్మాణం విషయంలో ఇప్పటివరకు తీసుకున్నచర్యలతో స్థాయీ నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశం >>2

# జత్వానీ కేసులో కదులుతున్న డొంక

### విశాల్ గున్నీ లిఖితపూర్వక వాంగ్మూలంతో బట్టబయలైన కుట్ర

### అప్పటి ఇంటిలిజెన్స్ చీఫ్ సీతారామాంజనేయులు మెడకు చుట్టుకొంటున్న వైనం

### తెరవెనుక మరికొందరు 'పెద్దలు'?

### లోతుగా పరిశోధిస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం



విశాల్ గున్నీ

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 19,ప్రభాతవార్త:** జత్వానీ కేసు కీలక మలుపు తిరిగింది. కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక ఐపిఎస్ అధికారి విశాల్ గున్నీని ఇప్పటికే ప్రభుత్వం సస్పెండ్ చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో విశాల్ గున్నీ అప్పటి పరిస్థితులను,తమకు ఎవరు ఉత్తర్వులు జారీ చేసారో,తాము ఎవరెవరు వెళ్లి జత్వానీని అరెస్ట్ చేసి తీసుకువచ్చారో అనే అన్ని విషయాలను ఒప్పుకుంటూ లిఖితపూర్వకంగా తన వాంగ్మూలాన్ని విచారణలో భాగంగావ్రాసి ఇచ్చినట్లు సమాచారం. జత్వానీని అరెస్ట్ చేయడానికి తాము వెళ్లడానికిగాను, ఎఫ్ఐఆర్ కట్టక ముందురోజే విమాన టిక్కెట్లు బుక్‌చేసారని పేర్కొన్నారు. ఈ వ్యవహారం అంతటికీ సూచనలిచ్చింది >>2



గురువారం హోంమంత్రి అనితతో మాట్లాడుతున్న కాదంబరి జత్వాని, ఆమె కుటుంబసభ్యులు

## హోంమంత్రి అనితతో నటి జత్వానీ భేటీ

**విజయవాడ సెప్టెంబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ముంబై నటి కాదంబరి జత్వానీ వ్యవహారంలో ఏపి పోలీసుల విచారణ జరుగుతోంది. ఇప్పటికే కీలక అధికారులపై వేటు వేసింది ప్రభుత్వం.ఈ రోజు కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. హోంమంత్రి అనితతో కాదంబరి జత్వానీసమావేశం అయ్యారు జత్వానీ అరగంటపాటు భేటీ జరిగింది. తన మీదున్న కేసును విత్‌డ్రా తీసుకోవాలని హోంమంత్రిని జత్వానీ కుటుంబం కోరారు.నేరం చేసిన వారు ఎంతటి స్థాయి వారైన తమ ప్రభుత్వం వదిలిపెట్టదని హోంమంత్రి అనిత స్పష్టం చేసారు.ఈ కేసులో ఎవ్వరున్నారనే అంశంపై పోలీసులు లోతుగా విచారణ చేస్తున్నారని తెలిపారు. ఇక ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సినీ నటి జత్వానీ గతంలో పోలీసులు నా విషయంలో ఏ విధంగా వ్యవహరించారో >>2



### ప్రకాశం బ్యారేజ్:

# రెండో బోటు తొలగింపు

**విజయవాడ,సెప్టెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి :** ప్రకాశం బ్యారేజీ గేట్లు వద్ద నీటి ప్రవాహనికి అడ్డుగా ఉన్న రెండో బోటును గురువారం బెకెం ఇంజినీర్లు సరికొత్త విధానంలో బయటకు తీసారు.ఇనుస గడ్డర్లుతో రెండు పడవలను అనుసంధానించి అడ్డుపడిన పడవను వెలికి తీసారు.నీట మునిగిన పడవను చైన్ పుల్లర్‌తో ఎత్తుకు లేపి బ్యారేజీకి 100 మీటర్లు ఎగువ ఉన్న పున్నమి ఘాట్ వద్దకు చేర్చారు.బ్యారేజీ వద్ద బారీ బోటు,మరో చిన్నబోటు నదిలో ఉన్నాయి,.మూడో బోటును శుక్రవారం ఒడ్డుకు తరలించేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.



# జానీ మాస్టర్ గోవాలో అరెస్టు

### నార్సింగి పిఎస్‌కు తీసుకు వస్తున్న పోలీసులు

### అక్కడికి వచ్చివెళ్లిన భార్య ఆయేషా

**హైదరాబాద్ (నార్సింగి), సెప్టెంబరు 19 ప్రభాత వార్త :** గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అరెస్టుపై ఉత్కంఠ కొనసాగింది. ఎస్‌ఓటి, నార్సింగి పోలీసులు జానీ మాస్టర్‌ను గోవాలోని ఓ లాడ్జిలో అరెస్టు చేసి నార్సింగి పోలీసు స్టేషన్‌కు తీసుకు వస్తున్నట్లు పోలీసులు మీడియాకు లీకులు ఇచ్చారు. దీంతో నార్సింగి పోలీసు స్టేషన్ వద్ద 50.మంది వివిధ మీడియా >>2



గురువారం వెలగపూడిలో అన్న క్యాంటీన్‌లో స్వయంగా భోజనం వడ్డిస్తున్న సిఎం చంద్రబాబు

# నాణ్యమైన తిరుపతి ప్రసాదం అందిస్తాం

### అన్న క్యాంటీన్లలో రూ.5కే స్వచ్ఛమైన భోజనం

### వెలగపూడిలో క్యాంటీన్ ప్రారంభించి స్వయంగా వడ్డించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, సెప్టెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నిరుపేదలు ఆకలితో బాధపడకూడదనే ఉద్దేశంతోనే అన్న క్యాంటీన్లను పునరుద్ధరించామని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.100 రోజుల తమ పాలనలో 100 అన్న క్యాంటీన్లు పునరుద్దరించామన్నారు.ఈ రోజు 75 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నామన్నారు. మొత్తం రాష్ట్ర ప్రభుత్వం 203 క్యాంటీన్లను అమలులోకి తెస్తామన్నారు. గురువారం రాత్రి వెలగపూడిలోని సచివాలయం వెలుపల ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభిం >>2

# తిరుమలేశుని లడ్డూలో కల్తీ?

### నెయ్యికి బదులు జంతువుల కొవ్వు, చేపనూనె కలిపారని ఆరోపణలు

### భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్నారన్న టిటిడి మాజీ చైర్మన్లు



**తిరుమల,సెప్టెంబరు 19ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతే పవిత్రంగా భావించే తిరుమల లడ్డూప్రసాదం తయారీలో గత ప్రభుత్వంలోని టిటిడి అధికారులు జంతువుల కొవ్వు,నూనె వాడారనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరోపణలపై వెంకన్న భక్తుల్లో పెద్ద దుమారం రేపుతోంది. స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలతో హిందూ భక్తుల్లో వివాదంగా మారింది. దేవుని లడ్డూప్రసాదంలో ఆవునెయ్యి,జంతువుల కొవ్వుతో తీసిన నూనె వినియోగించారా? అనే అనుమానాలు ఇప్పుడు శ్రీవారి భక్తుల్లో నెలకొంది. గత వైఎస్సార్సీ ప్రభుత్వ పాలనలో టిటిడి ధర్మకర్తలమండలి చైర్మన్లుగా వ్యవహరించిన వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి ఈ దుశ్చర్యలకు పాల్పడ్డారా? అనే ప్రశ్నలు ప్రపంచవ్యాప్తంగా భక్తులను కలచివేస్తోంది. గతంలోనే తిరుమల లడ్డూప్రసాదాన్ని నాణ్యతలేకుండా తయారుచేస్తున్నారని, రుచికూడా లేదని జీడిపప్పు,ఎండుద్రాక్షకంటే చక్కెరవినియోగం ఎక్కువైందనే ఆరోపణలు భక్తులే వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో గత నెలరోజులుగా తిరుమల లడ్డూప్రసాదం నాణ్యత పెంచి ఆవునెయ్యి వినియోగిస్తుండటంతో రుచి పెరిగిందని భక్తుల అభిప్రాయం. స్వచ్ఛమైన ఆవునెయ్యితో తయారుచేస్తుండటంతో లడ్డూలు నాణ్యత పెరిగిందనేది భక్తులు కూడా వ్యక్తం చేస్తున్న విశ్వాసం. అయితే ఈవిషయంపై టిటిడి పోటు విభాగంగానీ, టిటిడి ఉన్నతాధికారులు గానీ ఎలాంటి స్పందన లేదు. లడ్డూప్రసాదం తయారీలో మంచి శెనగపప్పు, జీడిపప్పు, చక్కెర (ప్రస్తుతం గోఆధారిత పంటల ఉత్పత్తులైన బెల్లం), ఎండుద్రాక్ష, యాలకులు,కలకండ, పచ్చకర్పూరం తదితర మిశ్రమాలను వినియోగిస్తున్నారు.సహజంగా తిరుమల లడ్డూ అనాదికాలంనుండి స్వచ్ఛమైన నెయ్యితోనే తయారుచేసి భక్తులకు అందిస్తున్నారు. లడ్డూధర 50రూపాయలు పెంచినా నాణ్యత లేదనేది గత ఐదేళ్లలో భక్తుల ఆరోపణలు. 175గ్రాముల బరువున్న లడ్డూలు గతంలోనే రోజుకు 3.50లక్షల వరకు తయారుచేశారు. 2021వ సంవత్సరం మార్చివరకు టిటిడికి లడ్డూల కోసం కర్నాటక మిల్క్‌ఫెడరేషన్‌కు చెందిన కెఎంఎఫ్ నందిని బ్రాండ్ నెయ్యి సరఫరా చేసింది. 2021 మార్చిలో జరిగిన టెండర్లలో నందిని ఎల్ 3గా నిలిచింది. అయినా ఎల్ 1, ఎల్ 2 కేటగిరిలో టిటిడికి అవసరమైన నెయ్యిలో కెఎంఎఫ్ 20శాతం సరఫరా చేసిందని టిటిడి వెల్లడి. ఆ తరువాత టెండర్ ప్రక్రియలో పాల్గొనలేదు. ఈ నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రీమియర్ ఎల్ 1,ఎల్ 2 ఆల్ఫా కంపెనీలు నెయ్యి సరఫరా చేసే టెండర్ దక్కించుకుంది. కిలోనెయ్యి 424రూపాయలు ప్రకారం ఒప్పందం కుదుర్చుకుంది. ఆ ధరకు కెఎంఎఫ్ గిట్టుబాటు కాదంటూ ఆపివేసింది. తిరుమలలో లడ్డూ తయారీకి ప్రతిరోజూ 500లీటర్ల వరకు నెయ్యిని వినియోగిస్తుంది. >>2

వార్త

స్వానుభవంతో తెలుసుకొనేంత వరకు చాలా సత్యాల అర్థం మనకు తెలిసిరాదు.

-జాన్ స్టువర్ట్ మిల్

# మరుభూమిని తలపిస్తున్న మధ్యప్రాచ్యం!

పశ్చిమాసియా ప్రాంతంలో చెలరేగుతున్న యుద్ధకాండ ఇప్పట్లో ఆరేటట్లు కనిపించడం లేదు. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ప్రారంభించినప్పటినుంచి గల్ఫ్‌దేశాల్లో అలజడి ప్రారంభం అయింది. అలాగే మధ్యప్రాచ్యంలోని దేశాల్లోకూడా ఉద్రిక్తతలు చెలరేగుతున్నాయి. ప్రత్యేకించి ఇజ్రాయిల్ అటు గాజాస్ట్రిప్‌పైనా, ఇటు లెబనాన్‌పైనా చేస్తున్న దాడులు చూస్తుంటే ఈ నరమేధం ఇంకెనాళ్లు కొనసాగుతుందన్న భయాందోళనలు పెరుగుతున్నాయి. అత్యాధునిక వ్యవస్థలతో ఇజ్రాయెల్ శత్రుకోటను ఛేదించి మరీ దాడులుచేస్తోంది. ఇపుడు తాజాగా హెజ్బొల్లా కేడర్‌ను మొత్తం ధ్వంసంచేసే లక్ష్యంతో అటు పేజర్లు, ఇటు వాకీటాకీలు సైతం పేల్చేసి వేలాదిమందిని ఆసుపత్రులపాలుచేసింది. దీనికితోడు సౌరవ్యవస్థను కూడా వినియోగించేవీలులేకుండా ఛేదించి హెజ్‌బొల్లాను అచేతనం చేయడంలో సఫలీకృతం అయింది. లెబనాన్ సరిహద్దుప్రాంతంలో హెజ్బొల్లాచేసిన దాడుల్లో ఇజ్రాయిల్ పౌరులు మరణించినప్పటినుంచి అటు గాజాపైనా, ఇటు లెబనాన్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలపైనా ఇజ్రాయెల్ భీకర దాడులుచేస్తున్న మాట నిజమే. శత్రువులు ఎక్కడ నక్కి ఉన్నప్పటికీ వెంటాడి వెంటాడి హతమార్చడం ఇజ్రాయిల్ వేగులకు వెన్నతో పెట్టిన విద్య. ఈ దాడుల వెనుక అత్యంత పటిష్టమైన ఇజ్రాయిల్‌రహస్య ఇంటెలిజెన్స్ విభాగం మొస్సాద్‌తోపాటు యహిద షమోనే మతాయిమ్ అలియాస్ యూనిట్ 8200 పనిచేసింది. కేవలం ఇలాంటిదాడులను లిప్తకాలంలో ఛేదించే వ్యవస్థలనుకలిగి ఉన్న దేశంగా ఇపుడు ఇజ్రాయెల్ కొనసాగుతోంది. అమెరికా, బ్రిటన్ నిఘా వ్యవస్థలకున్న సామర్థ్యంతో ఈ వ్యవస్థపనిచేస్తోంది. సైబర్ డిఫెన్స్, అంతర్జాతీయంగా సమాచార సేకరణ మాత్రమే చేస్తుంది. ప్రత్యేకించి హ్యాకింగ్, ఎన్‌క్రిప్షన్, నిఘా వంటి వాటిలో శిక్షణ పొందిన మెరికల్లాంటి యువకులు ఈ బాధ్యతల్లో నిమగ్నం అయి ఉంటారు. ఇరాన్ అణుకేంద్రాన్ని చిందరవందరచేసి సెంట్రిఫ్యూజ్‌లను ధ్వంసంచేసిన స్టక్స్‌నెట్ ఈబృందం అభివృద్ధిచేసిందేనని చెపుతారు. అయితే హమాస్ గత ఏడాది అక్టోబరులో చేసిన దాడుల సమాచారం ముందస్తుగా సేకరించడంలోమాత్రం విఫలం అయింది. అయితే వెనువెంటనే కోలుకుని హెజ్‌బొల్లా స్థావరాలపై విరుచుకుపడటం ప్రారంభించింది. లెబనాన్ కేంద్రంగా పనిచేసే మిలిటెంట్ స్థావరాలను ధ్వంసంచేసింది. కోవర్టుల సమాచారం వినడం, మీడియా పోస్టులు సేకరించడం, గల్ఫ్‌జలాల్లోనికేబుల్స్ ట్యాప్‌చేయడం వంటివాటిని అత్యంత సులువగా సేకరించడంవల్లనే శత్రుదేశాలను కోలుకోలేకుండా చేయగలుగుతోంది. గతంలో అమెరికా నిఘా సంస్థ సిఐఎతో కలిసి సిరియా ఎయిర్‌డిఫెన్స్ వ్యవస్థల్లో కిల్‌స్విచ్‌ను నిర్వీర్యం చేసింది కూడా ఈ రహస్యసంస్థేనని చెపుతున్నారు. మిలిటెంట్ వ్యవస్థల్లో అత్యం పటిష్టంగా ఉన్న హెజ్‌బొల్లాను సమూలంగా నిర్మూలించే లక్ష్యంతోపనిచేస్తున్న ఇజ్రాయిల్ ముందు వారి కమ్యూనికేషన్ వ్యవస్థను ఆమూలాగ్రం దెబ్బతీసింది. విద్యుత్ వ్యవస్థను దెబ్బతీసినా సోలార్ వ్యవస్థను వాడుతున్నట్లు తెలియడంతో ఇపుడు సౌర వ్యవస్థను కూడా ఛిద్రంచేసి హెజ్‌బొల్లాను కదలనీయకుండాచేసింది. ఏకంగా పేజర్ల తయారీకి షెల్‌కంపెనీలనే ఏర్పాటుచేసి హెజ్‌బొల్లా సమాచారం మొత్తం సేకరించిందంటే ఎంతటి దూరదృష్టితో నిఘా వేసిందో అర్థం అవుతోంది. ఏకంగా పేజర్ల బ్యాటరీలవద్ద పిఇటిఎన్ అనే పేలుడు పదార్థం ఉంచి మరీ హెజ్‌బొల్లాకు సరఫరాచేసి అతలాకుతలంచేసింది. సెల్‌ఫోన్లను ట్రాక్‌చేసి సమాచారం సేకరించి దాడులుచేస్తున్నదని తెలిసిన హెజ్‌బొల్లా చీఫ్ నస్రుల్లా మీ ఇంట్లో ఫోన్లనంటినీ పాతిపెట్టండని పిలుపునిచ్చాడు. మొబైల్‌ఫోన్లలో నెట్‌వర్క్ విస్తరించవద్దని ఆదేశాలు జారీచేసాడు. ఇక అప్పటినుంచేపేజర్లను వినియోగంలోకి తెచ్చారు. ఈ వ్యవస్థను సమూలంగా నాశనంచేసేందుకు ఏకంగా పేజర్ల కోసం షెల్ కంపెనీలనే ఇజ్రాయిల్ అత్యంత రహస్యంగా ఏర్పాటుచేసి, తైవాన్ నుంచి కొనుగోలుచేసి వాటినే హెజ్‌బొల్లాకు సరఫరాచేసే విధంగా ఏర్పాట్లుచేసిందంటే శత్రుఛేదనలో ఎంత మేర కాకలు తీరిందో స్పష్టం అవుతోంది. శత్రువులపై నిరాఘాటంగా విజయం సాధించినప్పటికీ ఈనరమేధం ఇంకెన్నాళ్లు కొనసాగుతుంది? అంతర్జాతీయ సంస్థలు ఏంచేస్తున్నాయి? అగ్రరాజ్యాల వైఖరి ఎటువైపు నడుస్తోంది? ఈ ప్రశ్నలకు సమాధానాలు లేవు. ఇదేవిధంగా దాడులు దండయాత్రలు కొనసాగితే మధ్యప్రాచ్యంలో దాడులు మరింతగా పెరిగి యుద్ధభూమి కాస్తా స్మశానాలను తలపించే ప్రమాదం లేకపోలేదు. తాజాగా సైబర్ వ్యవస్థలపై దాడులతోపాటు టెలికమ్యూనికేషన్ల వ్యవస్థలను కూడా విచ్ఛిన్నంచేయడంలో ఇజ్రాయెల్ విజయం సాధించడంతో ఇపుడు ఈ దాడులు, దండయాత్రలు ఎటువైపు వెళతాయోనన్న ఆందోళన పెరుగుతోంది. ఇప్పటికే అటు లెబనాన్, ఇటు ఉక్రెయిన్ దేశాలు మరుభూమిని తలపిస్తున్నాయి. ఎవరిశక్తిని వారుప్రయోగిస్తూ బాంబులు, క్షిపణుల దాడులు కురిపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అంతర్జాతీయ వేదికలు ఏంచేస్తున్నట్లు? ఐక్యరాజ్యసమితి వంటివి ఎందుకు జోక్యంచేసుకోవడం లేదు. భద్రతా మండలి ఏంచేస్తోంది? నిషేధిత సంస్థలపై మాత్రమే ఫోకస్ పెంచుతున్న సమితి భద్రతా మండలి కళ్లెదుట జరుగుతున్న నరమేధం కనిపించడంలేదా? ఇప్పటికయినా అగ్రరాజ్యాలు జోక్యంచేసుకుని ఈ భయంకర దాడులను ఆపకపోతే ప్రపంచంలో సగభాగం నిర్మానుష్యమయ్యే ప్రమాదం లేకపోలేదు.

ఒక సమాజం దాని నైతిక విలువలను కోల్పోతే అది సర్వస్వం కోల్పోయినట్లే.



డ్రైడెన్

జీవితంలో విజయం సాధించాలంటే మెట్లవైపు చూస్తూ ఉండక, వాటివైపు పయనం సాగించాలి.



మార్షల్

# ప్రజావాక్కు



## గ్రామాన్ని అభివృద్ధి చేయాలి

అనంతపురం జిల్లాలోని ఉరవకొండ అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఇక్కడ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉన్నది. ఇక్కడ ఉన్న అరబిక్ హైస్కూల్ ప్రాంగణం పూర్తిగా అపరిశుభ్రంగా తయారైంది. ఈ పరిసర ప్రాంతమంతా కుక్కలు, పందుల ఆవాస కేంద్రంగా మారింది. దశాబ్దం గడుస్తున్నా ఉరవకొండ అభివృద్ధి మాత్రం శూన్యం. ఈ ప్రాంత శాసనసభ్యుడు ఇక్కడ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి. ఊరిని పరిశుభ్రంగా మార్చాలి. పర్యాటకంగా కూడా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలి. ఈ ఊరికి పలు ప్రాంతాల నుంచి విరివిగా బస్సులను నడపాలి.

-సాగర్, ఉరవకొండ

## స్పామ్‌కాల్స్‌కు అడ్డుకట్ట వేయాలి

ఫోన్లు ఉపయోగిస్తున్న వారిని ఇటీవల కాలంలో స్పామ్ కాల్స్ తెగవిసిగిస్తున్నాయి. అలాగేస్పామ్‌కాల్స్, ఎస్‌ఎంఎస్‌లతోపాటు ఈ మధ్యకాలంలో సైబర్ నేరగాళ్ల మోసపూరిత కాల్స్ పెరుగుతున్నాయి. రకరకాలుగా బయపెట్టి టెలికం యూజర్లను దోచుకుంటున్నారు. ట్రాయ్ పేరుతో కాల్స్ చేస్తూ మీనెంబర్‌ను బ్లాక్ చేస్తున్నామని బెదరించి 'ఈడి' పేరుతో అందినంత దోచుకుంటున్న సంఘటనలు ఎక్కువగాజరుగుతున్నాయి. ఇలాంటికాల్స్‌ను నిరోధించడానికి ఉన్న అవకాశాలను టెలికాం సంస్థలు అన్నీ కలిసి ట్రాయ్ ద్వారా వేంటనే చర్యలు తీసుకుంటే మునుముందు ఎంతో మంది అమాయకులు స్పామ్‌కాల్స్‌కు గురికాకుండా ఉంటారు.

-దాసం వెంకటరెడ్డి, బెంగళూరు

## ట్రాన్స్‌జెండర్స్‌కి ఉపాధి కల్పించాలి

దేశంలో మరెక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుంది. ట్రాన్స్‌జెండర్‌కి ఉపాధి అవకాశాలు కల్పించనుంది. వారిని ట్రాఫిక్ వలంటీర్లుగా నియమించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇదిఎంతో గొప్ప నిర్ణయం. సరైన ఉపాధి అవకాశాలు లేక వారు ఇంటింటికి తిరిగి పెళ్లిలకు ఇతర శుభకార్యాలకు వెళ్లి డబ్బులు బలవంతంగా వసూలు చేస్తున్నారు. ఇది ప్రజలకు కొంత ఇబ్బందినీ కలిగిస్తుంది. ఇక వారు కూడా గౌరవంగా జీవించే హక్కును అవకాశాన్ని ప్రభుత్వంకలిగిస్తుంది. అలాగే వారికి ఆసరా కూడా ప్రభుత్వం కల్పించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## నిర్దోషులకు శిక్షపడకూడదు

తెలంగాణ ఏర్పడిన దశాబ్దం తర్వాత నేటికీ నీటి చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురైన వైనం బయటపడింది. అనుకోవడం సరికాదు. అందరికి తెలిసి, దాగిన సత్యం బహిరంగ పరచబడింది. అవిభక్త రాష్ట్రం తర్వాత పాలనా బాధ్యతలు వహించిన వారిలో చాలా మంది నేటి కేబినెట్‌లోఉన్నారు. ఒక మంచిపని మంచిదే ఎప్పటికైనా. బాధ్యులు తప్పుకుని, సామాన్యులూ అతిసామాన్యులూ ఈక్వేటెజ్ మంత్లీ ఇన్‌స్టాల్మెంట్ల ద్వారా కొనుకున్న వారు బలికారాదు. అలా జరిగితే ఉద్యమకారులు బలిపీఠమెక్కితే ఉద్యమ నేతలు అధికారం నడిపినట్లే అవుతుంది. మళ్లీ ప్రభుత్వ రిజిస్ట్రేషన్ శాఖ వద్ద సమస్త దస్త్రాలుఉంటాయి. దోషితప్పించుకోకూడదు, నిర్దోషికి శిక్షపడకూడదు.

-వి.ఆర్.ఆర్.ఎ.రాజు, హైదరాబాద్

## హైడ్రా వ్యవస్థను తీసుకురావాలి

ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు అంటే విపత్తులు వచ్చినప్పుడు మేము సైతం మీకష్టాలలో పాలుపంచుకుంటాం, మీకు అండగా ఉంటాం అన్న మాటలు మనం నిజంగా చూసిన దృశ్యాలే. మొన్న విజయవాడ గుంటూరు వరదలకు అతలాకుతలమైన ప్రజలలో ముఖ్యంగా పిల్లలూ, గర్భవతులూ, వృద్ధులు ఉన్నారు. వారు పడిన కష్టాలు చాలా హృదయ విదారకరమైనవి. సరే ఏ ప్రభుత్వ అసమర్థతనో, ఏ ఉద్యోగుల అసమర్థతనో అని పట్టుకొని వేళాడకుండా అక్కడి ప్రభుత్వం, అధికారులు, తోటి ప్రజలు తక్షణ చర్యలు తీసుకున్నారు. ఇప్పటికైనా హైడ్రా మాదిరి వ్యవస్థను తీసుకువచ్చి నదులపరివాహక పరిరక్షణ చేస్తే విపత్తులను అరికట్టవచ్చు.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

## రుణ రహిత భారత్ సాధ్యమేనా?

ఒక్కమాటలో నిర్భయంగా చెప్పాలంటే అప్పు చేయనిది ఉప్పులేని పప్పు కూడు కూడా పుట్టదు. ఒక్కపూట కూడా గడవదు గాక గడవదు అన్న విధంగా ఉంది నేడు మన భారతదేశ ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులు. భారతదేశ అప్పు 70 యేళ్లకు 45 లక్షల కోట్లు అయితే కేవలం ఏడేళ్లలో 75 లక్షల కోట్లు అయింది. ప్రతిరోజు 500 కోట్లు అప్పు. ఒక విధంగా చెప్పాలంటే భారతదేశ ఆర్థిక పరిస్థితి, దుస్థితి ఎలా తయారు అయిందంటే అప్పు లేని భారతదేశాన్ని ప్రస్తుత తరం మాట దేవుడెరుగు రాబోయే తరం వారైనా చూడగలుగుతారా?.

-బి. మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# కులగణన చారిత్రక అవసరమే!

**ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్బైఎనిమిదేళ్ళు గడిచిన తర్వాత కూడా బీహార్, ఉత్తరప్రదేశ్ లాంటి ఒకటి రెండురాష్ట్రాల్లో తప్ప దేశంలోని ఏ రాష్ట్రంలో నూ బి.సి.ల నాయకత్వంలో రాజకీయ పార్టీల నిర్మాణమే జరగకపోవడం, నేడు దేశంలో, రాష్ట్రంలో బి.సిల దుస్థితికి కారణమనే బుద్ధిజీవుల అభిప్రాయంతో ఏకీభవించకతప్పదు. ఈ నేపథ్యంలోమహనీయుల సిద్ధాంతాల స్ఫూర్తితో సమాజ నిర్మితిలో సగానికిపైగా స్థానాన్ని ఆక్రమించుకొన్న బి.సి. వర్గాల ప్రజలందరూ ఏకతాటిపై నిలిచి ఆ మహనీయులు ఆశించిన విధంగా ఓటు మాదే, సీటుమాదే అంటూ రాజ్యాధికారం వైపు తమ జైత్రయాత్రను కొనసాగిస్తారో లేదా ద్వితీయశ్రేణి నాయకుల హోదాలో అధికారంలో వున్న నేతల అడుగులకు మడుగులొత్తుతూ ఉచితాల కోసం వెంపర్లాడే శాశ్వత బాధితులుగా కష్టాల కడలిలో తమ జీవన యానాన్ని కొనసాగిస్తారో కాలమే తేల్చిచెప్పాలి.**



డాక్టర్ నీలం సంపత్

ప్రపంచంలో అన్ని పాలనా విధానాల కన్నా ఎంతో మెరుగైన పాలనా విధానంగా కొనసాగుతున్న ప్రజాస్వామ్యవ్యవస్థలో వయోజనులైన ప్రజలే తమను పాలించే నాయకులను తామే ఎన్నుకుంటారు. నిజానికి కుల ప్రస్తావన లేకుండా ఈ దేశంలో ఏ ఒక్క వ్యక్తి కూడ ఒక్క క్షణం సైతం ఊపిరి పీల్చుకునే అవకాశమే లేదు. మనదేశ ప్రజల సామాజిక, ఆర్థికహోదాకు కులాలే మూలాలుగా కొనసాగుతున్న వైనం లోకవిదితమే. దేశ జనాభాలో రెండు మూడు శాతంగా వున్నకులాలే మెజారిటీ జాతి సంపదను తమ కబంధహస్తాలలో చిక్కించుకుంటున్న ఫలితంగా సంపద పంపిణీలో భారీ అంతరాలు కనపడుతున్న నిజాన్ని జీర్ణించుకోక తప్పదు. ఈ కారణంగా మన దేశంలో ప్రజాస్వామ్య పాలన ప్రారంభమైనప్పటి నుండేకాదు, అంతకన్న ముందు బ్రిటిష్ పాలన నుండేకాదు, స్వదేశీ సంస్థానాల పాలనలోనూ సామాజిక, ఆర్థిక మూలాలు బలంగా వుండి కులీనులుగా కొనసాగుతున్న కొన్ని అగ్రకులాలకు చెందినవారే పాలకులుగా రాజ్యాధికారాన్ని చెలాయిస్తుండటాన్ని చరిత్ర తేటతెల్లంచేస్తోంది. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలోనే రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ చొరవతో రాజ్యాంగబద్ధంగా ఎస్సీ, ఎస్టీ కులాల గణనకు అంకురార్పణ జరిగింది. తద్వారా సదరు కులాల జనాభా గణనతోపాటు సామాజిక, ఆర్థిక స్థితిగతులపై సమగ్ర అధ్యయనానికి వెసులుబాటు ఏర్పడింది. ఈనేపథ్యంలో చట్టసభలతో పాటు ఇతర విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో సదరు కులాలకు చెందిన ప్రజలకు రిజర్వేషన్ల సౌకర్యం సమకూరింది. ఆనాడేకాదు, నేడు కూడా జనాభాలో సింహభాగాన్ని ఆక్రమించుకొన్న వెనుకబడిన తరగతులకు చెందిన కులాల ప్రజల జనాభా గణన అందని ద్రాక్షగానే మిగిలిపోయిన వైనం ఆందోళన కలిగిస్తోంది. ఐతే సదరు వెనుకబడిన తరగతులకు చెందిన కులాల ప్రజలకు సైతం విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో కేవలం 27శాతం రిజర్వేషన్లను మాత్రమే సమకూరుస్తూ ప్రభుత్వాలు చేతులు దులుపుకుంటున్న వైనం బాధాకరమే. గత 78 సంవత్సరాల కాలంలో పార్టీలకు అతీతంగా కేంద్రంలో కొనసాగిన ఏ ప్రభుత్వం కూడా కులగణన పట్ల ఆసక్తి చూపలేదు. కులగణనపైఆసక్తి చూపని నేపథ్యంలో ఎక్కువగా ఓబిసి, యమ్‌బిసి. తరగతులకు చెందిన కులాల ప్రజలకు తీరని అన్యాయం జరుగుతున్న వైనాన్ని గణాంకాలతో సహా మండల్ కమిషన్ ఎత్తి చూపినా, దానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ నేపథ్యంలో వెనుకబడిన తరగతుల కులాల ప్రజల హక్కుల కోసం దేశవ్యాప్త విస్తృత ప్రజా ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడిన క్రమంలో ఆనాటి భారతీయ జనతా పార్టీ నేత లాల్ కృష్ణ ఆద్వానీ నేతృత్వంలో రథయాత్ర పేరుతో కమండల్ ఉద్యమాన్ని తెరమీదకు తీసుకొచ్చిన వైనం బహిరంగ రహస్యమే. వ్యక్తుల వ్యక్తిగత ఇష్టంతో ముడిపడి వుండే మతం ముసుగులో హిందువులలో మైనార్టీ సమూహాలుగా వున్న కులాల ప్రజలు మెజారిటీ వెనుకబడిన తరగతుల కులాల ప్రజల హక్కులను సమాధి చేయడానికి పన్నిన కుట్రలో భాగంగా రథయాత్ర మత్తులో మునిగి మండల్ కమిషన్ ప్రతిపాదనల అమలు పట్ల ఆసక్తిని చూపలేదు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పాలనా వ్యవస్థగా కొనసాగుతున్న ప్రజాస్వామ్యపు మూల సూత్రం మెజారిటీ ఓటర్లే రాజకీయ పార్టీలకు, నేతలకు రాజ్యాధికారాన్ని బహుమానంగా ఇవ్వడమే. ఐతే సదరు ఓటర్లలో సింహభాగంగా కొనసాగుతున్న బి.సి. కులాల ప్రజలు మాత్రం అధికార పల్లకిలో ఊరేగకుండా జనాభాలో రెండు, మూడు శాతంగా వున్న కులాలకు చెందిన ప్రజలు ఊరేగుతున్న పల్లకికి బోయీలుగా మారుతున్న వైనం ఆందోళనకలిగిస్తోంది.



ఈ అత్యంత దురదృష్టకర పరిస్థితులకు ప్రధాన కారణం దేశంలో గాని, రాష్ట్రంలో గాని ఏ రాజకీయపార్టీ కూడా తమతమ రాజకీయ పార్టీల ప్రతినిధులుగా బి.సి. ప్రజలకు రాష్ట్రంలో, దేశంలో చట్టసభలకు జరుగుతున్న ఎన్నికల్లో వారి జనాభా నిష్పత్తి ప్రకారం తమ పార్టీల తరపున ప్రాతినిధ్యాన్ని ఇవ్వకపోవడమే. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై ఎనిమిదేళ్లైనా దేశ జనాభాలో అరవైశాతానికి పైగా వున్న బి.సి.లకు వారి జనాభానిష్పత్తి ప్రకారం రాజ్యాధికారం చేజిక్కకపోవడం విశదమేనని చెప్పక తప్పదు. ఈ నేపథ్యంలో 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి విడివడి ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారాన్ని చేపట్టిన తెరాస ప్రభుత్వం తెలంగాణ సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రణాళికల రూపకల్పన కోసం కులాలతో సహా సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించింది. అందులో చేర్చిన 94 అంశాలలో కులాలను గుర్తించి రికార్డు చేసే కాలమ్ వున్నప్పటికీ దానిని నేటికీ బహిర్గత పరచకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇకపోతే 2015వ సంవత్సరంలో కర్ణాటకలో కులగణన ప్రారంభించినప్పటికీ వివిధ న్యాయపరమైన చిక్కులతో నేటికీ వాటి పూర్తి వివరాలు వెల్లడిచేయకపోవడం గమనార్హం. నిన్నటికి నిన్న 2023వ సంవత్సరంలో బీహార్‌లో కులగణన విజయవంతంగా పూర్తయి 63శాతం వెనుకబడిన కులాలప్రజలున్నట్లు లెక్క తేలింది. నేడు రాజ్యాంగ రీత్యా బి.సి.కులాలకు 27శాతం రిజర్వేషన్ల సదుపాయం మాత్రమే వుంది. దీనిని తక్షణమే 63 శాతంగా మార్చాలనే భావన బి.సి. సామాజిక వర్గాల్లో ఉప్పెనలా ఎగసిపడుతోంది. ఈ అనూహ్యమైన సామాజిక పరిణామాల నేపథ్యంలో కేంద్రంలో ప్రతిపక్షంలో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో వున్న భారతీయ జాతీయ కాంగ్రెస్‌తో పాటు ఇండియాకూటమి సైతం నిన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో, దేశంలో కులగణన తమ ప్రథమ ప్రాధాన్యతగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో కొలువుతీరిన కాంగ్రెసు ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన బి.సి. కమిషన్ ప్రభుత్వ సహకారంతో ప్రపంచం తలకిందులైనా సమగ్ర ప్రణాళికలను రూపొందించి బి.సి. జనగణన చేపడతామని ప్రకటించడం రాష్ట్రంలో బి.సి. ప్రజల్లో కొత్త ఆశలను రేకెత్తిస్తోంది. 140 కోట్ల పైచిలుకు జనాభా కలిగిన మనదేశంలో భారతీయులైన మనమంతా ఒక్కటే అనే జాతీయ సమైక్యతా భావన కొనసాగాలంటే, దేశంలో ఎన్ని కులాలున్నాయి? ఏ కులానికి చెందిన ప్రజలు ఎంతమంది వున్నారు? ఏరకమైన సామాజిక, ఆర్థిక స్థితిలో వారు జీవిస్తున్నారు? ఇలాంటి విషయాలు బహిర్గతమైతే వివిధ కులాలకు చెందిన ప్రజల మధ్య విద్వేషాగ్ని రగులుకుని శాంతిభద్రతల సమస్యతలెత్తి జాతి సమైక్యతకు భంగం కలుగుతుందని, పైపెచ్చు ఇది రాజ్యాంగ వ్యతిరేకమైన చర్యంటూ కేంద్రంలో అధికారంలో వున్నపార్టీ వాదిస్తోంది. రాజ్యాంగ నిబంధనలను త్రికరణ శుద్ధిగా ఆచరించాలనే స్పృహ వున్న రాజకీయపార్టీలు వారివారి పార్టీల్లో కులాల పేరుతో మోర్చాలు, ప్రత్యేక విభాగాలు, కులాల వారీగా కోట్ల రూపాయల పెట్టుబడితో ఆత్మగౌరవ భవనాలు, ఎన్నికల సమయంలో కులాల వారీగా ఆత్మీయ సమ్మేళనాలు, విందులూ, వినోదాలతో పాటు ఆయా కులాల అభివృద్ధికి ప్రత్యేక డెవలప్‌మెంట్ కార్పొరేషన్లు, లెక్కకు మించి ఉచితాల పంపిణీలను ఎన్నికల ప్రలోభాల ఎరగాజూపి రాజకీయ లబ్ధిపొందడానికి ప్రయత్నం చేస్తున్నసందర్భాల్లో కులాల ప్రాతిపదికన ప్రజలను గుర్తిస్తూ, వారిని వేరుచేస్తూ, ప్రలోభ పెడుతూ, కామన్ స్కూల్ ఎడ్యుకేషన్ విధానానికి తిలోదకాలిస్తూ, కులాల పేరు మీద పాఠశాలలూ, కళాశాలలూ చివరికి విశ్వవిద్యాలయాల స్థాపనకు పూనుకుంటున్న వైనం రాజ్యాంగ నిబంధనలను వ్యతిరేకించే చర్యగా గుర్తుకు రాకపోవడం బాధాకరమే గదా? ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్బైఎనిమిదేళ్ళు గడిచిన తర్వాత కూడా బీహార్, ఉత్తరప్రదేశ్ లాంటి ఒకటి రెండురాష్ట్రాల్లో తప్ప దేశంలోని ఏ రాష్ట్రంలోనూ బి.సి.ల నాయకత్వంలో రాజకీయ పార్టీల నిర్మాణమే జరగకపోవడం, నేడు దేశంలో, రాష్ట్రంలో బి.సిల దుస్థితికి కారణమనే బుద్ధిజీవుల అభిప్రాయంతో ఏకీభవించకతప్పదు. ఈ నేపథ్యంలోమహనీయుల సిద్ధాంతాల స్ఫూర్తితో సమాజ నిర్మితిలో సగానికిపైగా స్థానాన్ని ఆక్రమించుకొన్న బి.సి. వర్గాల ప్రజలందరూ ఏకతాటిపై నిలిచి ఆ మహనీయులు ఆశించినవిధంగా ఓటు మాదే, సీటుమాదే అంటూ రాజ్యాధికారం వైపు తమ జైత్రయాత్రను కొనసాగిస్తారో లేదా ద్వితీయశ్రేణి నాయకుల హోదాలో అధికారంలో వున్న నేతల అడుగులకు మడుగులొత్తుతూ ఉచితాల కోసం వెంపర్లాడే శాశ్వత బాధితులుగా కష్టాల కడలిలో తమ జీవన యానాన్ని కొనసాగిస్తారో కాలమే తేల్చిచెప్పాలి. •

# సమస్య పరిష్కారంలో స్పందన కొరత!

జోస్యుల వేణుగోపాల్

మన కళ్లముందు ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వ సంస్థల్లోను, లేదా బయట జరుగుతున్న అనేక వికృత, విపరీత సంఘటనలకు వ్యతిరేకంగా సమాజంలో అందరూ ఏకాభిప్రాయం వ్యక్తం చేయకుండా భిన్నస్వరాలు, భిన్న వాదనలు వినిపించడం వల్ల ఏ సమస్య పరిష్కరించబడడం లేదు. సమస్య ఎవరిదైనా తమదిగా భావించే సంస్కృతి అంతరించి చాలాకాలమైంది. ఇటీవల కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన హత్యాచారం దేశంలో అందరినీ దిగ్భ్రాంతికి గురి చేసినా దేశవ్యాప్తంగా వైద్యరంగంలో ఉన్న సిబ్బంది మాత్రమే ఎక్కువగా స్పందించారు. ఇది మూకుమ్మడి సమాజ సమస్యగా అందరూ భావించకపోవడం దురదృష్టకరం. ఒకే సంఘటనపై వివిధ పార్టీలు ప్రభుత్వంలో ఉంటే ఒకరకంగా, ప్రతిపక్షంలో ఉంటే మరోరకంగా మన రాష్ట్రంలో ఒకరకంగా, పక్క రాష్ట్రంలో మరో రకంగా వాస్తవికతకు దూరమైన భిన్న ప్రతిస్పందన వ్యక్తపరచి జరుగుతున్న అన్ని సంఘటనలలో తమ సానుకూల ప్రచారయావతో మీడియాతోసహా అందరూ బాధితులకు రాజకీయ రంగు పులమడం జరుగుతోంది. అత్యాచారాలు, హత్యలు, డ్రగ్స్ సేవించడం, వాటితో వ్యాపారం చేయడం, అవినీతి సొమ్ముతో ఆక్రమణ సౌధాలు కట్టడి, ఇవన్నీ మనభారతీయ సంస్కృతీ సంపదకు పట్టిన చీడ పురుగులు. వాటివల్ల వ్యక్తిగతంగా తమకేమీ నష్టం జరగలేదనే కారణంతో చాలా మంది మౌనవ్రతం దాలుస్తున్నారు. అన్ని రాజకీయ క్రీడల మధ్య ఉద్యోగ బాధ్యతల్లో జరుగుతున్న సంఘటనలను మింగలేక, కక్కలేక ఎటూచెప్పలేని మానసిక చిత్రవధనను భరిస్తున్న రక్షక, పాలనా వ్యవస్థలలో భవిష్యత్తు వెలుగులు నిండాల్సిన కొందరి జీవితాలు చతివెలుగుల చితాభస్మమవుతున్నాయి. దేశం కోసం ప్రాణాలర్పిస్తున్న సైనికుల పార్థివ దేహాలు వారి కుటుంబాలకు చేరేంతవరకు కుటుంబ సభ్యులు పడుతున్న మానసిక వేదనకు ఆత్మీయులు సైతం ఫేస్‌బుక్, ట్విట్టర్లలోనే స్పందనలు. కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలపరంగా ఎన్నో పాలనా సమస్యలెదుర్కొన్నా సమాజంలో వివక్షతనెదుర్కొన్నా పేదరికంలో మగ్గుతున్నా, ప్రభుత్వాలు ప్రజల హక్కులను హరిస్తున్నా, ప్రశ్నించేవారు జైళ్ల పాలవుతున్నా అన్ని సమస్యలపైనా ప్రజలందరు మూకుమ్మడిగా స్పందిస్తే సమస్య తీవ్రత ప్రభుత్వాలకు అర్థమై పరిష్కరించే దిశగా త్వరగా అడుగులు పడతాయి. అలాకాక ఆయారంగాలకు, వర్గాలకు, వృత్తులకు, కొన్ని పార్టీలకే పరిమితమవుతున్న నిరసనలు నీరుగారిపోతున్నాయి. ప్రభుత్వ పెద్దల చీకటినీడల్లో మసకగాకనపడుతున్న న్యాయశాస్త్రాలు, చట్టాల నిబంధనలు, విచారణా సంస్థల నిష్పక్షపాతాలపై స్పందించే తీరు కూడా వేరే. దేశవ్యాప్తంగా సామాన్య ప్రజలను పట్టిపీడిస్తున్న సమస్యలెన్నో. పాలకులపైగాని, ప్రతిపక్షంపై గాని పక్షపాతం చూపకుండా తప్పును నిర్ద్వందంగా ఖండించి అన్ని సమస్యలపైన ప్రజలందరి స్పందన ఒకేలా ఉండకపోతే ఆసమస్య భవిష్యత్తులో మన గుమ్మందాకారావచ్చు. •

# గంజాయి సాగును నిషేధించాలి

ఎస్.సీతారామయ్య

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గంజాయి సాగును కూకటి వేళ్లతో పెకిలించటం అత్యవసరం. దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా వాటి మూలాలు విశాఖ ఏజెన్సీతో పాటు ఒడిశా సరిహద్దు ప్రాంతాలతో ముడిపడి ఉంటాయి. దానికి గల కారణం చూస్తే ఇక్కడ సాగయ్యే గంజాయి శిలవతి రకానికి చెందినది కాబట్టి దీనికి ఘాటైన వాసనతో పాటు మొదటి రకంగా ఉండటం వలన దేశవ్యాప్తంగా దానికి డిమాండ్ ఎక్కువ ఉంది. ఇక్కడ పండించే గంజాయి సైతం విశాఖ మీదుగా చెన్నై, కర్ణాటక, తెలంగాణ, గోవా వంటి రాష్ట్రాలకు తరలిపోతుంది. దీనిని రవాణా చేస్తూ అనేకమంది అమాయక గిరిజన యువకులు గంజాయి కేసుల్లో జైలు పాలు అవుతున్నారు. ఉదాహరణకు విశాఖ సెంట్రల్ జైలు కెపాసిటి 1200 మంది కాగా, అక్కడ 2000 మంది ఖైదీలు వున్నారు. అందులో 1200 మంది గంజాయి కేసుల్లో అరెస్టయిన అమాయక గిరిజనులే. దీనిని బట్టే గంజాయిని ఏ స్థాయిలో పండించి ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారో అర్థమౌతుంది. గిరిజనులు కొందరు మధ్యవర్తుల మాటలు విని అత్యాశతో ఈ రంగంలోకి దిగి పోలీస్‌లకు దొరికి జైలు పాలు అవుతున్నారు. వీరికి బెయిల్ రాక, బెయిల్ ఇచ్చే నాథుడు లేక, జైలు వాతావరణం పడక ఆరోగ్య సమస్యలను ఎదురుకొంటున్నారు. వారి కుటుంబాలు వారి మీద ఆధారపడి ఉండడం వలన, వారు జైలులో ఉండడం వలన ఇంటి అవసరాలు చూసే వాళ్లు లేక తీవ్ర పేదరికంలోకి ఆ కుటుంబాలు వెళ్లిపోతున్నాయి. ఆంధ్ర రాష్ట్ర ఎన్నికల సందర్భంగా గంజాయి అంశం ప్రధాన ఎజెండాగా ముందుకొచ్చింది. ఎన్నికల అనంతరం గంజాయి మీద యుద్ధం పేరుతో కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల ప్రణాళిక ప్రకటించింది. గతప్రభుత్వం కూడా ఇదేగంజాయిపై యుద్ధం ప్రకటించి ఏజెన్సీలో పెద్ద ఎత్తున గంజాయి తోటలు నరికి కుప్పలు వేసి తగలబెట్టినా తరువాత ఆ విషయాన్నే ప్రాంతం కేంద్ర బిందువుగా వుండేది. ఇక్కడ మిరియాలు, పసుపు, అపరాలు, వలెసలు వంటివి పండించుకొని జీవించేవారు. అలాంటి ప్రశాంతమైన ప్రాంతంలో సాగు చేస్తున్న అమాయక గిరిజనులు గంజాయి వైపు ఎందుకు వెళ్తున్నారో కారణాలు విశ్లేషించాలి. తక్కువ శ్రమతో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న ఆశ చూపి అటు వైపు మళ్ళించడం జరుగుతున్నది. వేల ఎకరాల సాగుకు పెట్టుబడులు ఎక్కడి నుండి వస్తున్నాయన్నది పెద్ద ప్రశ్న. గంజాయి పౌడర్, లిక్విడ్, చాక్లెట్ రూపంలో అమ్ముడవుతున్నది. గంజాయిని గిరిజనుల దగ్గర తక్కువ ధరలకు కొనుగోలు చేసి వ్యాపారులు కోట్లాది రూపాయల లాభాలు ఆర్జిస్తున్నారు. గంజాయి అమ్మకాల్లో గిరిజన యువతను ఉపయోగించుకుంటున్నారు. డబ్బుకు ఆశపడి నిరుద్యోగ యువత



పోలీసులకు అడ్డంగా దొరికి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. దాదాపు 25వేలకోట్ల రూపాయల వ్యాపారం జరుగుతోందని అంచనా. ఎకరాకు 4000 మొక్కలు వేస్తే 1000 కిలోల గంజాయి వస్తోంది. రూ.5 లక్షల పెట్టుబడి పెడితే రూ.50 లక్షలు వరకు లాభాలు వస్తున్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి. 1961లో నార్కోటిక్ డ్రగ్స్‌పై జరిగిన సమావేశంలో భారత ప్రభుత్వం కూడా గంజాయి పంట సాగును కూడా ఒక నేరంగా చూడాలని పేర్కొంది. అందులో భాగంగానే 1985లో హెరాయిన్, కొకైన్, గంజాయి పంటలను మాదక ద్రవ్య నియంత్రణ చట్టం పరిధిలోకి (ఎన్‌డిపిఎస్) తీసుకొచ్చారు. ఉత్పత్తి, రావాణ, అమ్మకం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. ఇందులో సెక్షన్ 20 ప్రకారం అక్రమంగా సాగు చేస్తే 10 సంవత్సరాలు కఠిన కారాగార శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమానా చెల్లించాలి. ఈ మాదక ద్రవ్యాల నియంత్రణ చట్టం సాధారణ గిరిజనులకు తెలియకపోవడంతో ఆ చట్టంలో అనేక సెక్షన్లకు సంబంధించి అమాయక గిరిజనులు జైలుపాలౌతున్నారు. డబ్బు ఉన్న బడాబాబులు మాత్రం హైకోర్టుకి వెళ్ళి బెయిల్ తీసుకొని దర్జాగా తిరుగుతున్నారు. గంజాయి సాగు ఒక్క రోజులో అయింది కాదు. ఇది సంవత్సరాల తరబడి ప్రభుత్వాలు ఉదాసీనంగా వుండటం వలన నేడు వేలాది ఎకరాలకు గంజాయి విస్తరించింది. కొద్దికాలంగా కొత్త వ్యూహానికి తెర తీశారు. గంజాయిని రెండు కిలోల చొప్పున ప్యాకెట్లు చేసి, వాసనరాకుండా దానిపై ప్రత్యేకమైన సెంట్లు కొట్టి కొరియర్ సర్వీసుల ద్వారా రవాణా చేయడం మొదలుపెట్టారు. ఇటీవల గంజాయిని ద్రవరూపంలోకి మార్చి రవాణా చేస్తున్నారు. గంజాయి రవాణాను అరికట్టేందుకు కూటమి ప్రభుత్వం 100 రోజులు ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేయడం శుభ పరిణామం. అందులో ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు మత్తు పదార్థాలకు సంబంధించిన నేరస్థుల బ్యాంక్ స్టేట్‌మెంట్‌లు, రిమాండ్‌లో ఉన్న వారి ములాఖతులు, సముద్ర మార్గంలో రవాణాపై ప్రత్యేక నిఘాపెట్టనున్నారు. గంజాయి సమాచారం చెప్పిన ప్రజలకు నగదు బహుమతి అందించనున్నది. ఈ క్రమంలో ఒక టోల్ ఫ్రీ నెంబర్‌ను అందుబాటులో తీసుకొస్తున్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై కళాశాల అవగాహన సదస్సులో ర్యాలీనిర్వహించాలని నిర్ణయించారు. కాఫీ, ఉద్యాన పంటల సాగులో స్థానిక రైతులను ప్రోత్సహించడం, ఏజెన్సీలో సదస్సుల ద్వారా అవగాహన కల్పించడంపై దృష్టి సారించనున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని గుల్ల చేస్తున్న గంజాయిని కూకటివేళ్లతో పెకిలించటం అత్యవసరం అని భావించడం చూస్తే ఈ ప్రభుత్వం గంజాయి సాగు నిర్మూలనకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నది అని భావించాలి. అయితే గంజాయి సాగు నిర్మూలనకు పాలకులు చిత్తశుద్ధితో, గిరిజన ప్రజల భాగస్వామ్యంతోనే గంజాయిని అరికట్టడంసాధ్యమౌతుంది. గంజాయిసమస్య సామాజికసమస్య. గంజాయి పండిస్తున్న చోట ప్రత్యామ్నాయ పంటల వైపు గిరిజన ప్రజలను మళ్లించాలి. ప్రత్యామ్నాయ పంటల సాగుకు కావాల్సిన విత్తనాలు ఇవ్వాలి. పంటలకు నీరు అందించాలి. పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి మార్కెట్ సౌకర్యంకల్పించాలి. ఇలా జరగాలంటే గ్రామస్థాయిలో వ్యవసాయ, హార్టీకల్చర్, సెరికల్చర్ వంటి శాఖలన్నింటిని అనుసంధానంచేయాలి. యువతకు ఉపాధిమార్గాలు కల్పించాలి. ఆంధ్ర, ఒరిస్సా, తెలంగాణా, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలతో కలిసి గంజాయి సాగురవాణా నిర్మూలించడానికి ఒక కార్యాచరణ రూపొందించి ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు చేయడంద్వారా పూర్తిగా గంజాయిని నిర్మూలన చేయవచ్చు. •



నరసాపురం అన్నక్యాంటీన్ వద్ద ఆందోళన చేస్తున్న టిడిపి కార్యకర్తలు

# రచ్చకెక్కిన అన్న క్యాంటీన్ బ్యానర్ల గొడవ

## కమిషనర్‌ను సస్పెండ్ చేయాలని నినాదాలు

**నరసాపురం,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త:** నరసాపురం అన్న క్యాంటీన్ స్థానిక స్టీమర్‌రోడ్డులో ఏర్పాటు చేసారు. ఇప్పటికి పలు అవరోధాలను దాటి ప్రారంభం అవుతుందనుకున్న సమయంలో వైసిపి వారికి కట్టిన బ్యానర్లతో గొడవ రచ్చకెక్కింది. గురువారం సాయింత్రం 6 గంటలకు ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసారు. ఈ మేరకు నాయకర్‌తో పాటు మున్సిపల్ ఛైర్మన్ బర్రె శ్రీవెంకట రమణ, వైస్ ఛైర్మన్ కామన నాగిని తదితరులకు గేటు వద్ద భారీగా బ్యానర్లు కట్టారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ పొత్తూరి రామరాజు, రాష్ట్ర నాయకులు కొవ్వలి యతిరాజు రామమోహన్‌రావు నాయుడులకు బ్యానర్ల కట్టకపోవడంతో దేశం నాయకులకు కార్యకర్తల్లో ఆవేశం భగ్గుమంది. వైసిపి బ్యానర్లను చింపివేసి పడవేసారు. మున్సిపల్ కమీషనర్ అంజయ్య భాద్యతరాహిత్యంగా వ్యవహరించారని ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంలో ఛైర్‌పర్సన్ వెంకట రమణ అన్న క్యాంటీన్ వద్ద రావడంతో ఆమెతో పలువురు దేశం నాయకులు వాగ్వివాధంకు దిగారు. ప్రోటోకాల్ ప్రకారం వ్యవహరిస్తారని ఇందులో మున్సిపల్ సాధారణ నిధులు కూడా వున్నాయని ఛైర్‌పర్సన్ అన్నారు. చంద్రబాబు బ్యానం "కూడా కట్టిలేదని ఆయన కూడా ప్రోటోకాల్ క్రిందకు రారా అని ప్రశ్నించారు. ఈ వివాదం ముదిరి రోడ్డుపై బయిటాయించే వరకు వచ్చింది. 350 మందికి సిద్ధంచేసిన వారికి వడ్డించేందుకు ఈ వివాదం అడ్డుపడింది. గొడవ తీవ్రం కావడంలో పోలీసులు కూడా పెద్ద ఎత్తున దిగారు. మున్సిపల్ అధికారి రావడంతో అతనని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ, కార్యదర్శి కొల్లు పెద్దిరాజు, మొగల్తూరు అధ్యక్షులు నాగరాజు కోరారు.



# ఆపరేషన్ బుడమేరు..

## కార్యాచరణపై మంత్రి నిమ్మల సమీక్ష

**విజయవాడ సెప్టెంబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** నగర ప్రజలను ముంపు నుంచి రక్షించడమే లక్ష్యంగా బుడమేరు విస్తరణ ఆపరేషన్ చేపట్టనున్నట్లు మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆపరేషన్ బుడమేరు యాక్షన్ ప్లాన్ కార్యాచరణపై విజయవాడలోని జలవనరుల శాఖ క్యాంపు కార్యాలయంలో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఈఎన్సీతో పాటు నీటి పారుదల, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ సర్వే అధికారులు పాల్గొన్నారు. భవిష్యత్‌లో బుడమేరు నుంచి ఎలాంటి ముప్పు లేకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారని మంత్రి నిమ్మల తెలిపారు.

# తిరుమల సమాచారం

## కంపార్టుమెంట్లలో సమయపాలన చక్కగా ఉండాలి

### - భక్తులకు ఎక్కువసమయం నిరీక్షణ లేకుండా చూడాలి

### - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,సెప్టెంబర్ 19ప్రభాత వార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తులను వైకుంఠమ్ కంపార్టు మెంట్లలో గంటలతరబడి నిరీక్షించేలా పెట్టొద్దని, కంపార్టుమెంట్లు నిండితే ఎన్నిగంటలకు విడుదల చేయాలనే సమయం ఖచ్చితంగా ఉండాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. భక్తులకు కంపార్టుమెంట్లలో నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పాలు, కాఫీ, తాగునీరు అందించాలన్నారు. విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి భక్తులకు సమస్యలు రాకుండా చూడాలన్నారు. భక్తులకు టిటిడి అందిస్తున్న సౌకర్యాలను ఆయన స్వయంగా పరిశీలించారు. భక్తులతో మాట్లాడి దర్శనానికి ఎన్నిగంటలకు వచ్చారు. ఏంత సమయం నిరీక్షణ విషయాలు తెలుసుకున్నారు. తనిఖీల్లో అదనపు ఇఒ చౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాధం, విఎస్ఒ అల్లంసురేంద్ర, వైకుంఠమ్ ఏఇఒలు శ్రీహరి, మునిరత్నం, ఏవిఎస్ఒ మనోహర్ ఉన్నారు.

## సమన్వయంతో తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు విజయవంతం చేద్దాం

### - జిల్లా యంత్రాంగంతో టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,సెప్టెంబర్ 19ప్రభాత వార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్స వాలు అక్టోబర్ 4నుండి 12వతేదీ వరకు జరగనున్నాయని, టిటిడి, పోలీసు, రెవెన్యూ, వైద్య విభాగం, ఆరోగ్యం పారిశుధ్య విభాగలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు పిలుపునిచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాని, అందుకు తగ్గట్లు ఏర్పాట్లు ఉన్నాయన్నారు. ఆలయ మాఢవీధుల్లో గ్యాలరీల్లోకి చేరుకునేలా సులభంగా మార్గాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో ముఖ్యంగా గరుడసేవరోజు భక్తుల నియంత్రణ, ప్రశాంతంగా స్వామివారి వాహనసేవ వీక్షణ చేయించేలా చూద్దామన్నారు. బ్రహ్మోత్సవాలకు భద్రత, భక్తులకు సౌకర్యాల కల్పన, వాహనాల పార్కింగ్, వైద్యసదుపాయాలు తదితర వాటిపై గురువారం సాయంత్రం టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి, సివిఎస్ఒ శ్రీధర్, సంయుక్తకలెక్టర్ శుభంబన్సల్, తిరుపతి నగరపాలక కమిషనర్ మౌర్య, ఆర్టీసి ఆర్ఎం చెంగల్‌రెడ్డి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి సమీక్షించారు. అన్ని శాఖలు, విభాగాలు సమన్వయంగా పనిచేయాలన్నారు. అవసరమైన అన్ని ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు, భక్తుల భద్రత, సౌకర్యాలు, చిన్నపిల్లలు, వృద్దులు, కళాకారులు అందరికీ వసతి, అన్నప్రసాదాలు, రవాణా తదితర వాటిని సమకూర్చుకునేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

# వరదబాధితుల కోసం అదానీ గ్రూప్ విరాళం రూ.25 కోట్లు



**విజయవాడ సెప్టెంబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** కుండపోత వర్షాలు వరదలతో విలవిల్లాడిన ఆంధ్రప్రదేశ్‌కు సాయం చేసేందుకు అదానీ గ్రూప్ ముందుకొచ్చింది. అదానీ ఫౌండేషన్ రూ.25 కోట్లు సాయం ప్రకటించింది. ఈ మేరకు గౌతమ్ అదానీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. అపార నష్టం చవిచూసిన ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకునేందుకు తమవంతు సహకారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏపీ సీఎం చంద్రబాబుకు సంబంధిత పత్రాలను అదానీ పోర్ట్స్ ఎండీ కిరణ్ అదానీ అందజేస్తున్న ఫోటోను షేర్ చేశారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న కుమారుడికి వైద్యసాయం అందించండి

## - 33వ రోజు మంత్రి లోకేష్ 'ప్రజాదర్బార్'

**మంగళగిరి,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త :** ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న విద్య,ఐటి,శాఖల మంత్రి నారా లోకేష్ 33వ రోజు "ప్రజాదర్బార్"కు వినతులు వెల్లువెత్తాయి. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సమస్యలతో సతమత మవుతున్న ప్రజలు..ఉండవల్లిలోని నివాసం వద్ద ఉదయం నుంచే బారులు తీరారు. మంత్రి నారా లోకేష్‌ను స్వయంగా కలసి తమ సమస్యలను విన్నవించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని స్వీకరించిన మంత్రి పరిష్కారానికి కృషిచేస్తామని భరోసా ఇచ్చారు.



అనారోగ్యంతో బాధపడుతున్న తమ కుమారుడికి వైద్యసాయం అందించి ఆదుకోవాలని మంగళగిరి 12వ వార్డుకు చెందిన తమ్మిశెట్టి రమణమ్మ మంత్రి నారా లోకేష్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. మతి స్థిమితం లేని కారణంగా తమ కుమారుడు మూడు నెలలు తప్పిపోవడంతో అతడికి ఇచ్చే దివ్యాంగ పెన్షన్ నిలిపివేశారని,
తిరిగి వచ్చిన కారణంగా పెన్షన్ పునరుద్దరించాలని మంగళగిరి సాయినగర్‌కు చెందిన గుండా అన్నపూర్ణమ్మ విజ్ఞప్తి చేశారు. మంగళగిరి పానకాల లక్ష్మీనరసింహస్వామి 3,4ఘాటు రోడ్డు మలుపులకు రిటైనింగ్ వాల్ నిర్మించాలని వెనిగళ్ళ ఉమాకాంతం విజ్ఞప్తి చేశారు.

# సస్పెన్షన్ జీవోను రద్దు చేయండి

## హైకోర్టును ఆశ్రయించిన గనులశాఖ మాజీ ఎండి విజి వెంకటరెడ్డి

**విజయవాడ సెప్టెంబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** తన సస్పెన్షన్‌ను సవాలుచేస్తూ గనులశాఖ పూర్వ ఎండీ వీజీ వెంకటరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. బుధవారం ఈ వ్యాజ్యంపై విచారణ జరిపిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్.సుబ్బారెడ్డి పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ విచారణను అక్టోబరు 14కు వాయిదా వేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో వైకాపా పెద్దల ఇసుక, ఖనిజ, గనుల దోపిడీకీ వెన్నుదున్నుగా నిలిచారని వెంకటరెడ్డి తీవ్ర ఆరోపణలు వచ్చాయి. దీంతో విచారణ చేసిన ప్రస్తుత ప్రభుత్వం ఆయనను సస్పెండ్ చేసింది. ఈ ఏడాది జులై 31 న తనను సస్పెండ్ చేస్తూ రాష్ట్రప్రభుత్వం జారీచేసిన జీఓ 61 ని సవాలు చేస్తూ వెంకటరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. మరోవైపు తనపై క్రమశిక్షణ చర్యలకు ఆదేశిస్తూ ఈ ఏడాది ఆగస్టు 21న జారీచేసిన జీఓ 1459పై స్టే విధించాలని కోరారు. డిప్యుటేషన్ కాలపరిమితి ఈ ఏడాది జులై 31తో ముగిసిందని ఆగస్టు 1న ఇండియన్ కోస్ట్‌గార్డ్స్‌కు రిపోర్ట్ చేశానన్నారు. ఈ నేపథ్యంలో సస్పెన్షన్, క్రమశిక్షణ చర్యలు తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని తెలిపారు.

## ఉద్యాన పంటల రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ రూ.5.78 కోట్లు విడుదల

**విజయవాడ,సెప్టెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** పంటల రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.5.78,18,000 అందజేసేందుకు పాలనాపరమైన ఆమోదాన్ని తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జూలైలో కురిసిన భారీ వర్షాలు, వరదలు కారణంగా రాష్ట్రంలో ఉద్యాన పంటల రైతులు 8,376 మంది నష్టపోయారు.
బాధిత రైతులకు డీబీటీ కింద ఇన్‌పుట్ సబ్సిడీ అందజేయాలని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సీసోడియా ఉత్తర్వుల్లో వివరించారు.

## రాష్ట్రానికి రూ.989కోట్లు ఆర్థిక సంఘం నిధులు

**విజయవాడ,సెప్టెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పంచాయతీలు, జిల్లా, మండల పరిషత్‌లకు కేంద్ర ప్రభుత్వం రూ.988కోట్లు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయనుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి మొదటి విడుతగా వీటిని అందిస్తున్నట్లుగా కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖకు సమాచారం అందింది. వారం, పది రోజుల్లో నిధులు ఖజానాకు జమయ్యే అవకాశాలున్నాయి. 2023-24 సంవత్సరానికి రెండో విడతగా కేంద్రం ఇచ్చిన రూ.724 కోట్లును గత నెలలో పంచాయతీలు, జిల్లా మండల పరిషత్‌లకు ప్రభుత్వ విడుదల చేసింది. వీటి వినియోగం ధ్రువీకరణ పత్రం కేంద్రానికి పంపడంతో 2024-25 సంవత్సరానికి సంబంధించి మొదటి విడుత నిధులు విడుదల చేసిందని పంచాయతీరాజ్‌శాఖ అధికారులు తెలిపారు.

# సాహితీ సౌరభాన్ని ప్రజలందరికి అందించిన బోయిభీమన్న : మంత్రి కందుల దుర్గేష్



**విజయవాడ,సెప్టెంబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుజాతి గొప్పదనాన్ని, సాహితీ సౌరభాన్ని ప్రజలందరికి అందించిన బోయిభీమన్న అని రాష్ట్ర సాంస్కృతిక శాఖా మంత్రి కందుల దుర్గేష్ శ్లాఘించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక నిర్వహించిన విజయవాడ డాక్టర్ బోయి భీమన్న 113వ జయంతి సభలో పాల్గొన్నారు. ఆయన సాంస్కృతిక శాఖా మాజీ సంచాలకుడు రేగుళ్ళ మల్లిఖార్జునరావు చిత్రీకరించిన భీమన్న చిత్రపటాన్ని ఆవిష్కరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి, సీనియర్ పాత్రికేయుడు కందుల సురేష్ మాట్లాడుతూ ఆయన అద్భుత రచనా విధానం మరువలేదన్నారు. సాహిత్యాన్ని మాధ్యమంగా తీసుకుని కుల, మత, వర్గ విభేద రహితమైన భారతజాతి ఆవిర్భవించాలన్నారు. జాతీయవాదంతో పాటు దళిత వాదాన్ని కుడా సమ్మిళితం చేసిన మహోన్నత వ్యక్తి బోయి భీమన్న అని మంత్రి అన్నారు. అంబేద్కరుడా అనే పాట దళిత జాతీయ గీతంగా నిలిచి వాడ, వాడల్లో వినిపించింది. ఆయన సాధించిన ప్రగతి, సాహితీ పరంగా చూపించిన చొరవ ఈ రాష్ట్రాన్ని కేవలం ఆంధ్ర మహాసభ అనే ప్రాంతం నుంచి దళిత మహాసభకు వైపుకు నడిపించిన విధానాన్ని కొనియాడారు.

# 21వ శతాబ్దపు విద్యాసంస్కరణలపై జాతీయ సదస్సు

## - బ్రోచర్ ఆవిష్కరించిన విసి ఆచార్య గంగాధరరావు



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త :** ప్రొఫెసర్ కొత్త సచ్చిదానంద మూర్తి ఆఫ్రో-ఆసియన్ ఫిలాసఫీస్ ఆధ్యయన కేంద్రంలో జాతీయ సెమినార్‌ను నిర్వహిస్తున్నట్లు సెమినార్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం త్రిమూర్తిరావు తెలిపారు. పద్మ విభూషణ్ ప్రొఫెసర్ కొత్త సచ్చిదానంద మూర్తి విజన్ ఆన్ ఫిలాసఫీ ఆఫ్ ఎడ్యుకేషన్ రిఫ్లెక్షన్స్ ఆన్ 21సెంచరీ ఎడ్యుకేషనల్ పాలసీ ఇన్ ఇండియా అండ్ ప్లానింగ్ అనే అంశంపై సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 తేదిల్లో సెమినార్ జరుగుతుందన్నారు. ఈ మేరకు సెమినార్ బ్రోచర్‌ను ఉప కులపతి ఆచార్య కె.గంగాధరరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.రత్న షీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్, ఆచార్య సిహెచ్ స్వరూపరాణి, విశ్రాంత ఆచార్యులు, ప్రొఫెసర్ కె.సచ్చిదానంద మూర్తి ఆధ్యాయన కేంద్రం పూర్వ సంచాలకులు ఆచార్య సి.నరసింహారావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వి.దివ్యతేజోమూర్తి అధ్యాపకులు కె.సోమశేఖర్, ఏ.వి.వి.ఎస్.స్వామి, ఫిలంతరఫిస్ట్ గద్దె మంగయ్య, పూర్వ రిజిస్ట్రార్ ఆర్.సాంబ శివరావు మద్రాస్ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు కోటేశ్వరప్రసాద్, డాక్టర్ బసవేశ్వరరావు. వై.రాధాకృష్ణ, విశ్రాంత డిఈఈ శివరామకృష్ణ, మహాత్మా జ్యోతిరావు ఫూలే అధ్యాయన కేంద్రం ప్రోగ్రామర్ బి.కోటి యాదవ్, సిబ్బంది, పరిశోధకులు పాల్గొన్నారు.

# ఆంధ్ర ఆటగాళ్ల దూకుడు

## - అర్ధ సెంచరీలు చేసిన శ్రీకర్ భరత్, రిక్కీ భుయ్



**అనంతపురం క్లాక్‌టవర్,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త:** దులీప్‌ట్రోఫీలో భాగంగా అనంతపురం ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్‌లో ఆఖరు రౌండ్‌కు సంభందించి గురువారం ఇండియా ఏ,సీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఇండియా ఏ జట్టు ఆటగాడు శాశ్వత్ రావత్ సూపర్ సెంచరీతో ఆదరగొట్టాడు. ఇండియా బీ,డీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఇండియా డీ జట్టు ఆటగాడు సంజు శాంమ్‌సన్ మెరిశాడు. ఇతనికి తోడుగా ఆంధ్ర ఆటగాళ్ల శ్రీకర్ భరత్, రిక్కి భుయ్‌లు అర్థ సెంచరీతో ఆకట్టుకున్నారు. దీంతో డీ జట్టు భారీ స్కోర్ దిశగా పయనిస్తోంది. ఇండియా డీ జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యార్ మరోసారి డకౌట్ అయ్యారు. ఇండియా ఏ,సీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఇండియా సీ జట్టు టాస గెలచి ఫీల్డింగ్ ఎంచుకుంది. ఇండియా సీ జట్టు బౌలర్ల దాటికి ఇండియా ఏ జట్టు 36 పరుగులకే ఐదు కీలకమైన వికెట్లు కోల్పోయింది. ప్రతమ్ సింగ్ 6, కెప్టెన్ మయాంక్ అగర్వాల్ 6, తిలక్ వర్మ 5, రియాన్ పరాగ్ 2, కుమార్ కుషగ్ర డకౌంట్ అయ్యారు. ఈ దశలో శశ్వత్ రావత్, సామ్స్ ములానీ వికెట్ పడకుండా బాధ్యతాయుతంగా ఆడారు. జట్టు స్కోరు 123 పరుగుల వద్ద సామ్స్ ములానీ 44(5 ఫోర్లు ఒక సిక్స్)పరుగుల వద్ద ఆరో వికెట్ రూపంలో ఔటయ్యాడు. ఈ దశలో శాశ్వత్ రావత్ దూకుడు పెంచాడు. ఈ క్రమంలో సెంచరీ సాధించాడు. ఆటముగిసే సమయానికి శాశ్వత్ రావత్ 235 బంతుల్లో 15 ఫోర్ల సహాయంతో 122 పరుగులతో అజేయంగా నిలచాడు. ఆవేష్ ఖాన్ 16 పరుగులతో క్రీజ్‌లో ఉన్నాడు. ఇండియా సీ జట్టు బౌలర్లలో అన్షుల్ కాంబోజ్ 3 వికెట్లు, విజయ్ కుమార్ వైశాక్ 2 వికెట్లు తీసుకున్నారు. టాస్ గెలచిన ఇండియా బీ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది.

# కల్తీ పై ఆకస్మిక తనిఖీలు

**విజయవాడ సెప్టెంబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** వంటనూనెలపై కస్టమ్స్ సుంకం పెంచే అవకాశం ఉందన్న కథనాల నేపథ్యంలో పామోలిన్ ఇతర వంట నూనెలు ధరల్లో పెరుగుదల కల్తీ పై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ తనిఖీలు కొనసాగుతున్నారు., విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్. ప్రభుత్వ ఆదేశాల మేరకు సామాన్య వినియోగదారులపై భారంపడే ఆకస్మిక ధరల పెరుగుదలను నియంత్రించేందుకు చర్యలు రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో మొత్తం 12 యూనిట్లు పరిధిలో 26 జిల్లాల్లో 43 టీమ్‌లతో 92 ఆవరణలలో ఆకస్మిక తనిఖీలు. తనిఖీలలో 14293 లీటర్ల వంట నూనెలు 89250 కేజీల వేరుశనగ విత్తనాలు 298 సంచుల వేరుశనగ పిప్పి వీటి విలువ రూ.1,75,65,129 లు జప్తు. అపరాధ రుసుము రూ.5,14,000తో కలిపి మొత్తం రూ.1,80,79,129 లు. లీగల్ మెట్రోలాజి ఆక్ట్ ప్రకారం 70 ఫుడ్ సేఫ్టీ ఆక్ట్ ప్రకారం 16, నిత్యావసర వస్తువుల ఆక్ట్ ప్రకారం 1 కేసు నమోదు. కృత్రిమ కొరతను సృష్టించి, నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ డీజీ హరీష్ కుమార్ గుప్తా ప్రకటించారు.

# చదువుల 'గురువు'కు దండాలు: వరాలకై పూజలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 19 ప్రభాతవార్త** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. గురువుకు దండాలు పెడుతూ వరాలకై భక్తులు, విద్యార్థులు మొకరిల్లారు. చదువుల రేడు గురుదక్షిణామూర్తి అంటారు. అంతేకాక పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయంలో క్షేత్రపాలకుడుగా గురుదక్షిణామూర్తి వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. గురువారం ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్య పూజలు, అభిషేకాలకు అలరారుతున్నారు. గురువారం పూజలు అభిషేకాలను ఆలయ అభిషేక గురుకుల్ నిరంజన్ గురుకుల్ సారధ్యంలో పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో పాఠశాలల పునః ప్రారంభం కారణంగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహు కేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు.


వార్త జర్నలిజం కళాశాల

తెలుగు మీడియా రంగాన్ని కొత్తపుంతలు తొక్కించి జన బాహుళ్యంలో చెరగని ముద్ర వేసిన 'వార్త' దినపత్రిక ఎందరో సుశిక్షితులైన జర్నలిస్టులను తీర్చిదిద్దింది.

వృత్తిపట్ల ఆసక్తి
నిబద్ధత
సత్యనిష్ఠ

ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం

ఎంపిక విధానం

రాత పరీక్ష తప్పనిసరి: వర్తమాన, సమీకాలీన సామాజిక, రాజకీయ, అభివృద్ధి అంశాలపై పరీక్ష రాయాల్సి ఉంటుంది.
తెలుగు-ఆంగ్లం ప్రతిని తెలుగులోకి అనువాదం చేయగలిగి ఉండాలి.
సమకాలీన వ్యవహారాలపై వ్యాసాన్ని మీ ఆన్‌లైన్ దరఖాస్తుకు జత పరచాలి. స్కాన్‌డ్ కాపీని పంపితే చాలు.

- తెలుగు ఆంగ్ల భాషా పరిజ్ఞానం
- వర్తమాన వ్యవహారాలపై కనీస అవగాహన,
- మీడియా రంగంపై అభిరుచి
- ప్రజాకాంక్షలకు నిలువుటద్దంగా ఉండాలన్న తపన

అభ్యర్థుల ఎంపిక సంస్థ నియమనిబంధనలకు లోబడి ఉంటుంది.
కోర్సు కాల పరిమితి: 9 నెలలు
క్షేత్రస్థాయి శిక్షణ: 3 నెలలు
ఆపై 3 నెలలు డెస్క్‌లో పని చేయాల్సి ఉంటుంది.
స్టైపెండ్: రూ 10,000
విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన వారికి 'వార్త' దినపత్రికలో ఉద్యోగావకాశాన్ని కల్పిస్తుంది. ఈ తరుణంలో విశేష ప్రతిభ చూపిన వారికి ముందుగానే ఉద్యోగావకాశం దొరుకుతుంది. ఇందులో సాఫల్యత సాధించిన వారికి సంస్థ నియమనిబంధనల మేరకు జీత భత్యాలు ఉంటాయి.

పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల్లోని అన్ని 'వార్త' పత్రిక కేంద్రాలలో..

అంగీకార పత్రం: ఈ ఏడాది కాలపు శిక్షణ, ప్రొబేషన్ పీరియడ్ కాలంలో శిక్షణ పొందిన వారు మా వద్ద విధిగా కనీసం రెండు సంవత్సరాల పాటు పని చేయుటకు సిద్ధపడుతూ ఒక అంగీకార పత్రాన్ని ఇవ్వాల్సి వుంటుంది.
అర్హత: ఏదేని డిగ్రీ చదివిన వారు
వయసు: 30 సంవత్సరాలలోపు
దరఖాస్తు చేయుటకు చివరి తేదీ: 30-9-2024
ప్రవేశ పరీక్ష: 05-10-2024
కోర్స్ ప్రారంభం: 21-10-2024
శిక్షణ కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ
దరఖాస్తులను hrd@vaartha.com కి పంపాలి.

వార్త జర్నలిజం కళాశాల
వార్త కాంపౌండ్, డోర్.నం.396,
డిబిఆర్ మిల్స్ రోడ్
లోయర్ ట్యాంక్‌బండ్,
హైదరాబాద్-500086- తెలంగాణ

## తిరుమల లడ్డూ వివాదంలో దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి: విహెచ్‌పి డిమాండ్



మీడియాతో మాట్లాడుతున్న విహెచ్‌పి నేతలు

**విజయవాడ, సెప్టెంబర్ 19, ప్రభాత'వార్త' :** పవిత్ర తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో నెలకొన్న వివాదంపై తక్షణం విచారణ జరిపించి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని విహెచ్‌పి డిమాండ్ చేసింది. గురువారం విజయవాడలో మీడియాతో విహెచ్‌పి అధ్యక్షుడు వలిబిశెట్టి శ్రీ వేంకటేశ్వర్లు, కార్యదర్శి తనికెళ్ళ సత్య రవికుమార్‌లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటన చేశారంటే ఖచ్చితమైన ఆధారాలుంటేనే చేస్తారని, దీనిపై ప్రకటనలు కాకుండా విచారణ చేయించి కఠిన శిక్షలు వేసి తిరుమల వెంకన్న భక్తుల మనోభావాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుందన్నారు. తిరుమలలోనే ఇటువంటి అపరాధం జరిగివుంటే రాష్ట్రంలో మిగిలిన దేవాలయాన్నింటిలోనూ జరిగిన వాస్తవాలపై కూడా విచారణజరిపించి దోషులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనికోసం ఫాస్ట్‌ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబును డిమాండ్ చేశారు.

## అవినీతి లేకుండా ఆన్‌లైన్‌లో ఇసుక

### ఇసుక విక్రయపోర్టల్‌ను ప్రారంభించిన సిఎం చంద్రబాబు



**విజయవాడ సెప్టెంబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** అవినీతి అక్రమాలకు తావుండకూడదనే ఇసుకను ఆన్‌లైన్ విధానంలో బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించామని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా ఇసుకు విక్రయ పోర్టల్‌ను సీఎం చంద్రబాబు గురువారం ప్రారంభించచారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇసుక దందా జరిగిందని ఆరోపించారు. ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే ఉచిత ఇసుక విధానం అమలు చేస్తామని వాగ్దానం చేసామన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉచిత ఇసుక విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా స్టాక్‌ను బట్టి ఇసుక సరఫరా కొనసాగిస్తున్నారు. ఇసుక సరఫరాలో మరింత పారదర్శకత తీసుకొచ్చే విధంగా ఆన్‌లైన్ విధానానికి శ్రీకారం చుట్టినట్లు అవకాశం ఇచ్చారు. ఈ రోజు నుంచి ఏపీలో ఇసుక ఆన్‌లైన్ బుకింగ్స్ ప్రారంభం అవుతాయన్నారు.. వినియోగదారులు ఉచిత ఇసుకను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసిందన్నారు. ప్రభుత్వం ఇందుకోసం ప్రత్యేకంగా వెబ్‌పోర్టల్ చేసిందన్నారు. ఇవాళ్టి నుంచి ఏపీలో ఉచిత ఇసుక ఆన్లైన్ బుకింగ్ విధానం అమలో ఉంటుందన్నారు. గ్రామ వార్డు సచివాలయాల్లోనే ఇసుక బుక్ చేసుకునే అవకాశం కల్పించామన్నారు. అధికారులు నుంచి ఇసుక రవాణాదారుల ఎవ్వరూ తప్పిదాలకు పాల్పడకుండా పోర్టల్ రూపకల్పనకు పూనుకుందన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్, అధదికారుల నేతృత్వంలో కమిటీలు ఏర్పాటు చేసామన్నారు. ఇసుక స్టాక్ ఎంత ఉంది? సరఫరా కేంద్రాలెన్ని? లాంటి వివరాలను కూడా పోర్టల్‌లో చూసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు.. 2000 చదరపు అడుగుల్లోపు నిర్మాణాలకు సాధారణ బుకింగ్స్ అమలు చేయనుండగా 2000 చదరపు అడుగులు మించితే బల్క్ విధానంలో బుక్ చేసుకునేలా పోర్టల్ రూపకల్పన చేసింది ఏపీ ప్రభుత్వం ఏపీ శాండ్ పోర్టల్ పేరిట ఈ పోర్టల్ రూపొందించారు. ఒక అధికారులు ఇప్పటికే ఏపీ ఇసుక నిర్వహణ పోర్టల్ యాప్‌ను ఏర్పాటు చేశారున్నారుజ. అదేవిధంగా అన్ని జిల్లాల వివిధ శాఖల ఉద్యోగులందరికీ శిక్షణ ఇచ్చారు. సెప్టెంబరు 11 నుంచి ఆన్‌లైన్‌లో ఇసుక బుకింగ్ ప్రారంభం కావాల్సి ఉండగా రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా అది ఆలస్యమైందన్నారు. ఉచిత ఇసుక విధానం అమలో అధికారులు అత్యంత శ్రద్ధగా ఉండాలన్నారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఇందులో జోక్యం చేసుకోవద్దని హెచ్చరించారు.

## బెంగళూరు-ధర్మవరం మెమో రైళ్లకు కంటోన్‌మెంట్‌లో హాల్టింగ్ ఎత్తివేత

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త** ఉమ్మడి అనంతపురం జిల్లాలో నైరుతి రైల్వే బెంగుళూరు డివిజన్, బెంగుళూరు-ధర్మవరం సెక్షన్‌లోని బెంగుళూరు కంటోన్‌మెంట్ స్టేషన్ లో ఆపరేటింగ్ పనులు జరుగుతున్నందున బెంగుళూరు-ధర్మవరం- బెంగు ళూరుల మధ్య తిరిగే నెంబర్ 06595/96 మెమో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు నేటి నుంచి డిసెంబర్ 20 వరకు 92 రోజులపాటు బెంగు ళూరు కంటోన్‌మెంట్ రైల్వే స్టేషన్‌లో హాల్టింగ్/స్టాపింగ్‌ను ఎత్తివేస్తున్నట్లురైల్వే తెలిపాయి

## అర్ధరాత్రి వరకు హోర్డింగ్‌లను తొలగింపు చేసిన 'వసీం బేగ్'

**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 19,ప్రభాతవార్త** మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశాల ప్రకారం నగరపాలక సంస్థ పరిధి లోని గుణదల, గురునానక్ కాలని, భారతినగర్, శ్రీనివాసనగర్, బ్యాంక్ కాలనీ, లయోలా గార్డెన్స్ తదితర ప్రాంతాలలో ఉన్న అనధికార ప్రకటనలు, హోర్డింగులు, ఫ్లెక్సీ బోర్డులను పట్టణ ప్రణాళికాధికారి వసీం బేగ్ తన సిబ్బందితో తొలగింపచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగర వ్యాప్తంగా వీటిని తొలగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్, జోనల్ జాయింట్ డైరెక్టర్ జుబిన్ శివరాయ్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

### - ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్


మాట్లాడుతున్న మంత్రి పాయ్యవుల కేశవ్, చిత్రంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, ఇతర ఎమ్మెల్యేలు

**అనంతపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో** ఆఫీసుల్లో పెద్దగా పని లేదు. అందరూ ఫీల్డ్‌కి వెళ్లండి. బాధ్యతలను ఫిక్స్ చేసుకొని సాగునీటి కాలువలపై తరచూ తిరుగుతూ రైతులకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకోండి. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుచెప్పిన విధంగా జిల్లాలో అవకాశం ఉన్న ప్రతి ఎకరాకి, ప్రతి చెరువుకి నీరు ఇవ్వాలి, ఇందుకోసం అధికారులు బాధ్యతగా, జవాబు దారీతనంతో పని చేయాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులను ప్రత్యేకంగా ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో గురువారం సాగునీటి సలహా మండలి (ఐఏబి) సూమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్, జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, తాడిపత్రి ఎమ్మెల్యే జేసి అస్మిత్‌రెడ్డి, ఇతర హెచ్ఎల్‌సి, హెచ్ఎన్ఎస్ఎస్, మైనర్ ఇరిగేషన్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. ప్రజలకు జవాబుదారీగా పనిచేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలని, హెచ్ఎల్‌సి కెనాల్ చుట్టూ తిరగాలని, ఇందులో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించమన్నారు. నీరు అందుబాటులో ఉండి ఇవ్వకపోతే ఎలా అని క్షేత్రస్థాయి పరిశీలనలో ఎక్కడ విఫలం అవుతున్నామనేది చూసుకోవాలన్నారు. ఉదయం, సాయంత్రం అధికారులు అంతా కాలవలపై తిరగాలన్నారు. క్షేత్రస్థాయిలో జెఈలు 100 శాతం, డిఈలు 50 శాతం, ఈఈలు 25 శాతం, ఎస్ఈలు 10 శాతం క్షేత్రస్థాయిలో అధికారులంతా పర్యటించి పరిశీలన చేయాలని మంత్రి ఆదేశించారు. హెచ్ఎల్‌సి అధికారులతోపాటు మైనర్ ఇరిగేషన్, ఇతర శాఖల అధికారులను కూడా ఇందులో భాగస్వామ్యం చేయాలన్నారు. అవసరమైతే రెవెన్యూ అధికారులు కూడా వాడుకోవాలన్నారు. తాడిపత్రి, శింగనమల, నియోజకవర్గాల్లో చివరి ఆయకట్టు వరకు నీరు ఇచ్చేలా చూడాలన్నారు. కాలువల వెంట ఎమ్మెల్యేతో కలిసి పరిశీలన చేయాలని, గతాన్ని చూస్తూ ఉండకుండా తాత్కాలిక పద్ధతిలో షెడ్యూల్ ప్రకారం ఆయకట్టులోని ప్రతి ఎకరాకి నీరు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాలవల పరిధిలో ప్రతి కిలోమీటర్‌కు ఒక అధికారిని నియమించాలన్నారు.

## సిఎం సహాయనిధికి పెద్దసంఖ్యలో విరాళాలు


సియం చంద్రబాబునాయుడుకు విరాళాల చెక్కులు అందిస్తున్న దాతలు

**విజయవాడ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** వరద బాధితులకు సాయం అందించేందుకు పలువురు దాతలు ముందుకు వస్తున్నారు. ఈమేరకు గురువారం రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును సచివాలయంలో కలిసిన పలువురు పారిశ్రామికవేత్తలు, వాణిజ్యసంస్థలు, విద్యాసంస్థల ప్రతినిధులు విరాళాల చెక్కులు అందచేసారు. విరాళాలు అందించిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. అదానిపోర్ట్స్ యండి కిరణ్ అదానీ రూ.25కోట్లు, ఏపి మినరల్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ రూ.5కోట్లు, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి నియోజకవర్గ నాయకులు, ప్రజలు రూ.2.22కోట్లు, బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విజయవాడ రూ.1.01కోట్లు, పశ్చిమ గోదావరిజిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రూ.1కోటి, ఏపి గ్రామీణ వికాస్‌బ్యాంక్ కె.ప్రతాప్‌రెడ్డి రూ.60లక్షలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి నియోజకవర్గ కార్యకర్తలు రూ.30లక్షలు, తాడేపల్లిగూడెం టిడిపి ఇన్‌చార్జి నాయకులు, కార్యకర్తలు రూ.30లక్షలు, స్టేట్‌బ్యాంకు పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రూ.20లక్షలు, అచ్చుతాపురం ఇండస్ట్రీస్ అసోసియేషన్ రూ.10.78లక్షలు, ఎస్.సి.కిరణ్‌కుమార్ రూ.10లక్షలు, డాక్టర్ భవన్‌చంద్‌లు రూ.10లక్షలు, కానూరి నరసింహారావు రూ.7.50లక్షలు, మాజీఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి రూ.7లక్షలు, నెల్లూరుజిల్లా కమ్మజన సంక్షేమ సమితి రూ.5లక్షలు, డాక్టర్ నెల్లూరి రమేష్ రూ.5లక్షలు, దుర్గా సారధి రూ.5లక్షలు, దొడ్ల చిన్నబాలాజీ రూ.5లక్షలు, నవత రోడ్‌ట్రాన్స్‌పోర్ట్ రూ.5లక్షలు, ఏవిఆర్‌గోడౌన్స్ తెనాలి రూ.5లక్షలు, ఇవ్వగా కామినేని రామకృష్ణ, ఎస్.తేజ్‌భవానీ, డిపి.లక్ష్మీకనక, డి.బాలయ్య, డి.ఝాన్సీలక్ష్మి, కామినేని దుర్గారాణిలు రూ.3లక్షల చొప్పున విరాళంగా అందచేసారు. ఎయం.టి చిన్నవెంకటనాయుడు రూ.2.52లక్షలు, ఆర్ఆర్‌గోడౌన్స్ పాలకొల్లు రూ.2.50లక్షలు, కెవి.రత్నాకర్‌రావులు రూ.2.25 లక్షలు, నూనె వీరాంజనేయులు, తోట లక్ష్మీకోటేశ్వరావు, శ్రీబాలాజీ రెసిడెన్సీ, త్రిపురనేని నాగమణి బ్రదర్స్ రూ.2లక్షల చొప్పున విరాళాల చెక్కులను అందించారు. మరి కొందరు చెక్కులను అందచేసారు.

## గణనాధునికి 'మహానందీశ్వరుని' పట్టువస్త్రాల సమర్పణ

**కాణిపాకం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం మహానంది శ్రీమహానందీశ్వర స్వామి దేవస్థానం తరపున స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను అందజేశారు. ప్రతి ఏటా కాణిపాకం దేవస్థానంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీమహానందీశ్వర స్వామి దేవస్థానం తరపున పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీ. ఈమేరకు గురువారం శ్రీమహానంది దేవస్థానం ఈఓ శ్రీనివాస్‌రెడ్డి దంపతులు, ఆలయ అధికారులు కాణిపాకం ఆలయం ఈఓ ఈఓ పట్టెం గురుప్రసాద్‌లతో కలసి స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలను అందజేశారు. ఈమేరకు పట్టువస్త్రాలను స్థానిక దేవస్థానం అతిథిగృహం నుండి మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయ అర్చకులకు అందజేశారు. వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టువస్త్రాలను స్వామి, అమ్మవార్లకు అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థ, ప్రసాదాలను, శేషవస్త్రాలను, స్వామివారి చిత్రపటాలను అందజేశారు. అలాగే మహానంది దేవస్థానం ఈఓ శ్రీనివాస్‌రెడ్డి దంపతులకు ఈఓ పట్టెం గురుప్రసాద్, ఆలయ అధికారులను సత్కరించి స్వామివారి చిత్రపటాలను, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో శ్రీమహానంది దేవస్థానం ఏఈఓ మధు, కాణిపాకం ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

## విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజుకు నిజమైన గౌరవం

**విజయవాడ, సెప్టెంబర్ 19, ప్రభాత'వార్త' :** బోగాపురం విమానాశ్రయానికి విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాలని రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంపై ఏపి గ్రామరెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్ర రాజు హర్షం వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం సంకల్పం నా ఆయుధం అని నినదించిన పశ్చిమగోదావరి జిల్లా మోగల్లు పులిబిడ్డ అల్లూరి సీతారామరాజు మన్యప్రజల సంరక్షణ కూడా చేసి వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని ప్రశంసించారు. విల్లంబులు ఆయుధంగా చేసుకుని బ్రిటీష్ ప్రభుత్వ ఫిరంగులను ధైర్యంతో ఎదుర్కొన్న అల్లూరి సీతారామరాజు చింతపల్లి, చోడవరం పోలీస్ ఠానాలపై దాడిచేసి సాహసోపేతంగా గిరిజనులను కాపాడిన విప్లవ వీరునికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం నిజమైన నివాళి అన్నారు.

## అమోఘం! నృత్యనీరాజనం




**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 19, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో కళావేదికపై గురువారం నిర్వహించిన నృత్య నీరాజనం దుర్గమ్మ భక్తులచే అమోఘం అనిపించింది. హైదరాబాద్ లోని దుర్గాభవానీ నృత్యనిలయంకుచెందిన కె పావని ప్రియాంక నేతృత్వంలో ఆమె శిష్యబృందం అద్భుతంగా నృత్య రీతులనందించారు. వినాయకకౌతంతో ప్రారంభించి, చూడరండమ్మ, జతిస్వరం, మహిషాసురమర్ధిని, పుష్పాంజలి, శ్రీకృష్ణ తరంగం, గోవింద నామం, అన్నమాచార్య కీర్తనలు, త్యాగరాజ కృతులు, అష్టపది, థిల్లాన లకు నృత్యాభినయం అందించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు.

## కాణిపాకంలో గణేశ దీక్షా భక్తుల ఇరుముడులు సమర్పణ

**కాణిపాకం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాలలో గణేష్ దీక్షా మాలధారణ చేసిన భక్తులు గురువారం భారీ ఎత్తున కాణిపాకం చేరుకుని ఇరుముడులను సమర్పించారు. కాణిపాకం దేవస్థానంలో జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి ఏటా ఉభయ తెలుగు రాష్ట్రాలలోని పలు ప్రాంతాలకు చెందిన భక్తులు గణేష్ దీక్షా మాలధారణ చేపడుతుంటారు. వీరు బ్రహ్మోత్సవాల సందర్భంగా కాణిపాకం ఆలయానికి చేరుకుని స్వామివారికి ఇరుముడులను చెల్లించి మొక్కులు తీర్చుకుంటుంటారు. ఈమేరకు తూర్పు గోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన చెందిన సుమారు 50 మంది భక్తులు సూర్యసత్యనారాయణమూర్తి శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో గురువారం కాణిపాకం చేరుకుని ఇరుముడులను సమర్పించారు. వారికి ఆలయ ఈఓ పట్టెం గురుప్రసాద్, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డిలు స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన ఆలయ సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హోమగుండం వద్ద వీరు ఇరుముడులను సమర్పించారు. అలాగే వారికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేయడంతో స్వామివారిని దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

## విజయవాడ-కర్నూలు మధ్య రైలును ఏర్పాటు చేయండి : మంత్రి భరత్ వినతి


కేంద్రరైల్వేశాఖ సహాయమంత్రి సోమణ్ణతో రాష్ట్ర పరిశ్రమలశాఖా మంత్రి టి.జి.భరత్

**విజయవాడ, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త :** రాష్ట్ర రాజధాని విజయవాడకు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న కర్నూలుకు రైలు సౌకర్యం కల్పించాలని రాష్ట్ర పరిశ్రమలశాఖా మంత్రి టిజి.భరత్ కేంద్ర రైల్వేశాఖ సహాయమంత్రి సోమణ్ణకు విజ్ఞప్తి చేసారు. గురువారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసిన భరత్ రైల్వే సమస్యలపై వినతి పత్రం అందచేసారు. కర్నూలు నుండి రాష్ట్రరాజధానికి ప్రత్యక్ష రవాణా సౌకర్యం లేకపోవటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రికి వివరించారు. కర్నూలు-విజయవాడల మధ్య ప్రతిరోజూ నడిచేలా రైలును ఏర్పాటు చేయాలని, కోరారు. వ్యాపార కార్యకలాపాలతో పాటు, అధికారిక పనులకు విజయవాడ చేరుకోవటం కష్టతరంగా మారిందన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నందున ఇక్కడ వ్యాపార కార్యకలాపాలు సాగించేందుకు ముంబాయికి రైలును ఏర్పాటు చేయాలని కోరారు.

## రాష్ట్రానికి కేంద్ర పథకాలు తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటా


### - ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ వెల్లడి


సాగునీటి సలహా మండలి సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**అనంతపురం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ కేంద్ర పథకాల ద్వారా రావాల్సిన నిధులు విషయంలో తాను ప్రత్యేక చొరవ తీసుకొని ఫాలో అప్ చేస్తానని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రిసత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఒక వైపు సంక్షేమ కార్యక్రమాలు చేస్తూమరోవైపు అభివృద్ధి బాటలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళు దని ఆయన వెల్లడించారు. గురువారం స్థానిక రెవెన్యూ భవన్‌లో జరిగిన అనంతపురం జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. రైతులను ఆదుకోవడంలో ఉపేక్ష, ఉదాసీనత ఉండరాదని అధికారులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. హెచ్ఎల్‌సి, హెచ్ఎన్ఎస్ఎస్ కింద నీటి నిర్వహణ, కాలువలు, డ్యాంల సామర్థ్యం, అన్నింటిపై అవగాహన కల్పించుకుని నీటిని సద్వినియోగం చేసుకోవాలని, చివరి ఆయకట్టు వరకు నీరు చేర్చాలన్నారు. రైతులను ఆదుకోవాలన్న అవసరం ప్రభుత్వంపై ఉందని, చిత్తశుద్ధితో పని చేసే ప్రభుత్వం తమదని, అధికారులంతా ఉద్యోగ ధర్మవరం నిర్వహించాలన్నారు. పీఏబిఆర్ నుంచి ధర్మవరంకి నీరు తీసుకెళ్లేందుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు కేంద్ర ప్రభుత్వ పథకాల కింద ఏ రకంగా లబ్దిపొందవచ్చు అనేదానిపై సంబంధిత అధికారులు ప్రతిపాదనలు తయారు చేయాలని, సంబంధిత కేంద్ర మంత్రులతో మాట్లాడి ప్రత్యేక నిధులు జిల్లాకు తెచ్చేందుకు తాము బాధ్యత తీసుకునేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. రాష్ట్రస్థాయిలో ఇందుకు సంబంధించి నివేదిక స్తామనని మంత్రి పయ్యావుల కేశవ్ ఈ సందర్భంగా స్పందించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. అసాధ్యం అనుకున్న పనిని సాధ్యమని భావించి తుంగభద్ర డ్యాం గేటును బిగించిన తీరుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఆర్థిక, నీటి పారుదల శాఖ మంత్రులకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఐఏబి చైర్ పర్సన్ జిల్లాకలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ డాక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. కర్ణాటకలో వర్షాలు భాగా కురవడం వల్ల తుంగ్రభద్ర జలాశయం పర్యవేక్షక ఇంజనీర్లస్థాయి ప్రథమ సమీక్ష సమావేశం 2024-25వ ఏడాదికిగాను జూన్ 6వ తేదిన నిర్వహించడం జరిగిందని, తుంగభద్ర ప్రాజెక్టు యొక్క నీటి లభ్యత అనుసరించి వివిధ కాలువలకు నీటి కేటాయింపులు, విడుదల ప్రణాళిక నిర్ణయించడం జరిగిందని, అందులో రమారమి, 172 టీఎంసీల నీటి లభ్యత జరిగితే, అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 53.953 టీఎంసీల నీటి కేటాయింపులు జరిగాయన్నారు. అందులో హెచ్ఎల్‌సి సిస్టంకు 26.368 టీఎంసీలు కేటాయించడం జరిగిందన్నారు. జిల్లాలోని కణేకల్ ట్యాంకులో 0.2 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, పిఏబిఆర్‌లో 2.124 టీఎంసీలు నీరు ఉండగా, ఎంపిఆర్‌లో 1.546 టీఎంసీల నీరు ఉందన్నారు. మంచి వర్షాలు రాకతో చాగల్లులో 0.6 టీఎంసీల నీరు నిలువ ఉండదన్నారు. మనకు రావాల్సిన 17 టీఎంసీల నీరు షెడ్యూల్ ప్రకారం ఉండడం, కర్ణాటకలో వర్షపాతం బాగుండడం వల్ల మనకు ఎలాంటి భయాందోళనలు చెందాల్సిన పరిస్థితి లేదన్నారు.

## మార్కెట్ ట్రెండ్‌కు అనుగుణంగా చేనేత వస్త్రాలకు డిమాండ్ కల్పిస్తాం

### బిసి,ఇడబ్ల్యుఎస్ సంక్షేమ,చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత


మగ్గంపై మంత్రి సవిత

**విజయవాడ,సెప్టెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** చేనేత కార్మికులకు మార్కెట్ ట్రెండుకు తగ్గట్టు శిక్షణనిచ్చి, చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించనున్నట్లు రాష్ట్ర బిసి, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్ సవిత తెలిపారు. గురువారం ఆమె ఆటోనగర్‌లో ఉన్న వీవర్ శాలను సందర్శించారు. మగ్గాలు ఏర్పాటు, స్టోర్ రూం, క్వాలిటీ కంట్రోల్ రూం, సేల్స్ కౌంటర్లను మంత్రి పరిశీలించారు. 20 స్టాండ్ లూమ్స్, జాక్ మిషన్ల పనితీరును తిలకించారు. అనంతరం మంత్రి సవిత విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ ఏర్పాటు చేసిన వీవర్స్ శాల ఎంతో మందికి శిక్షణనివ్వంతో పాటు స్వయం ఉపాధి కల్పిస్తోందన్నారు. వందలాది కుటుంబాలు వీవర్ శాల ద్వారా ఉపాధి పొందుతున్నాయని, ఇది ఎంతో ఆనందకర విషయమన్నారు. వీవర్ శాలలో పనిచేస్తూనే, ఇళ్ళ దగ్గర స్వంతంగానూ మహిళలు ఉపాధి పొందుతున్నారన్నారు. చేనేతలను అన్ని విధాల అభివృద్ధిపర్చడానికి సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. నేతన్నల అభ్యున్నతికి 2014-19 మధ్య అమలు చేసిన పథకాలన్నింటినీ అమలు చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. చేనేత వస్త్రాల తయారీలో ట్రెండ్‌కు తగ్గట్లు కొత్త డిజైన్లపై శిక్షణనివ్వడమే కాక, ఉత్పత్తయిన దుస్తులకు మార్కెటింగ్ సదుపాయం కూడ కల్పిస్తామన్నారు. రాబోయే దసరా పండగను దృష్టిలో పెట్టుకుని చేనేత వస్త్రాల అమ్మకాల ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం నుండి రావాల్సిన సౌకర్యాలతో పాటు హెల్త్ కార్డులు అందచేస్తామన్నారు. ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో చేనేత కార్మికుల నష్టాలపై నివేదికలు తెప్పించామని, నష్టపరిహారం కూడ అందచేస్తామని వెల్లడించారు. .పూర్తిగా ఇల్లు మునిగి పోయిన చేనేత కార్మికులకు రూ.25 వేల నష్టపరిహారంతో నూలు కోసం అదనంగా రూ.5వేలు ఇవ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు. చనేత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌ల లక్ష్యమన్నారు. అన్ని విధాలా చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అంతకుముందు మంత్రి సవిత వీవర్ శాలలో పనిచేస్తున్న మహిళలు, కార్మికులతో ముచ్చటించారు. తమకు రోజుకు రూ.500 వరకు గిట్టుబాటు అవుతోందనిన్నారు.

## పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటే నగరం ఆరోగ్యంగా ఉంటుంది : మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 19,ప్రభాత వార్త** పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే నగరం పరిశుభ్రంగా, అందంగా ఉంటుందని విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. గురువారం ఉదయం ఆయన ఆదేశాల మేరకు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా సఫాయిమిత్ర సురక్షసిబిర్ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం, పగలనక రాత్రనక శ్రమించే పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో సఫాయిమిత్ర సురక్షను ఏర్పాటు చేసామన్నారు.

స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం మాకినేని బసవపున్నయ్య స్టేడియం లోనే కాక 40 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లలో మూడు వేలకు పైగా పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. సఫాయి మిత్ర సూరఖ శిబిర్‌లో పారిశుధ్య కార్మికులకు డాక్టర్లు ఉచితంగా ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు.

అవసరమైన కార్మికులకు రక్తపరీక్షలు, మధుమేహం, థైరాయిడ్ తదితర పరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులు ఇచ్చారు.

# ఐటిఐ కళాశాలలో స్వచ్ఛభారత్...



**యానం సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానాం భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల మరియు క్రీడ మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న స్వచ్ఛతహే సేవ కార్యక్రమం నెహ్రు యువ కేంద్ర మరియు ఎన్ఎస్ఎస్ సంయుక్తంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐ లో నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, నెహ్రు యువ కేంద్ర వాలంటీర్లు, విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి ఐటిఐ కళాశాలలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెహ్రు యువ కేంద్ర జిల్లా యోజన అధికారి తిర్రి గోపి మాట్లాడుతూ ఈ కార్యక్రమం అక్టోబర్ 2వ తేదీ వరకు యానం పరిసర ప్రాంతాల్లో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్-ఎస్ రీజినల్ కో ఆర్డినేటర్ చింతపల్లి కృష్ణ సుధాకర్, ఉపాధ్యాయులు, వాలంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి..

### - ఎంపీపీ దొమ్మేటి

**అంబాజీపేట:**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,పరిశుభ్రతను ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తీసుకొని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. మాచవరం సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి అధ్యక్షతన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని అంబాజీపేట ఎస్ఎన్ఎం కళశాల విద్యార్థులు, నాగాబత్తులవారిపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, సెయింట్మేరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులతో కలసి సెయింట్ మేరీ స్కూల్లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పరిసరాలతో పాటు ఇంటిని శుభ్రంగా ఉంచడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్ధాలపై అవగాహన కల్పించారు. సర్పంచ్ శాంతకుమారి స్వచ్ఛ భారత్ పై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం స్వచ్ఛతా హీ సేవా ఆకృతిలో విద్యార్థులు ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ బి.మమత, పంచాయతీ కార్యదర్శి జి.జి.వి.కె.కుమార్,డ్వాక్రా ఏపీఎం గంగాధర్, ఎస్ఎన్ఎం ప్రిన్సిపాల్ ఎస్.రాధామణి,స్థానికులు నాగాబత్తుల సుబ్బారావు, యలమంచిలి బుచ్చిబాబు, గోసంగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి దశలోనే క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలి

### - ఎంఈఓ వెంకటేశ్వరరావు..

**అంబాజీపేట,సెప్టెంబర్ 19, ప్రభాతవార్త..**

ప్రతీ విద్యార్థి విద్యా దశలోనే క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని ఎంఈఓ-1 కాంద్రేగుల వెంకటేశ్వరరావు అన్నారు. జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అంబాజీపేట జెడ్పీ హైస్కూల్ క్రీడాప్రాంగణంలో మండల స్పోర్ట్స్ డవలప్మెంట్ అధికారి అందే సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక పోటీలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటేశ్వరరావు, హెచ్ఎం కడలి సాయిరామ్ మాట్లాడుతూ క్రీడాకారులు ఆయా ఆటల పోటీల్లో ప్రతిభను కనబర్చి విజేతలుగా ముందుకు సాగాలన్నారు. సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో అండర్-14, 17 విభాగాల్లో మండలంలోని బాలికలకు పోటీలు నిర్వహించారు. యోగా, షటిల్, అథ్లెటిక్స్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, చెస్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. సూర్యనారాయణమూర్తితో పాటు పీడీలు కుంపట్ల ఆదిలక్ష్మి, పెచ్చెట్టి సూర్యనారాయణ, బూల చిరంజీవి,ముత్యాల పవన్ కిషోర్,మట్టా శ్రీనివాస్, పీఈటీలు ఏ.వి.శ్రీనివాస్, అందె సూర్యకుమారిల పర్యవేక్షణలో క్రీడా పోటీలు నిర్వహించారు.



## మక్కా యాత్రికులకు ఘన వీడ్కోలు

**మామిడికుదురు.సెప్టెంబర్19 ప్రభాతవార్త.**

సౌదీఅరేబియా లోని మక్కా, మదీనాలో ఉన్న పుణ్యక్షేత్రాలను సందర్శించడానికి నగరం, మామిడికుదురు గ్రామాలకు చెందిన సుమారు 20 మంది భక్తుల బృందం (పురుషులు, మహిళలు) గురువారం బయలు దేరింది.హైదరాబాద్‌కు చెందిన కార్వానయే జైనుల్ ఆబెదీన్ ఆధ్వర్యంలో వీరు పుణ్య క్షేత్రాలను దర్శించనున్నారు. దీనిలో భాగంగా నగరం పన్జేషా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు చేసి భక్తుల బృందానికి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా పి.గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ,మాజీ జెడ్పీ చైర్మన్ నామన రాంబాబు, మొహమ్మద్ ఖాసిం రజా(రజ్వి), జాలెం సుబ్బారావు,జాలెం శ్రీనివాసరాజా, సూదా బాబ్జీ తదితరులు మక్కా యాత్రకు బయలు దేరుతున్న యాత్రికులకు కిట్లను పంపిణీ చేశారు.మక్కా యాత్రకు వెళ్లిన వారిలో హకీం అబ్బాస్ అలి,ఆబేద్ హుస్సేన్, గులే హుస్సేన్ టెహరానీ,రజా అబ్బాస్,మీర్జా జఫర్ అబ్బాస్,షబ్బర్ తదితరులు కుటుంబ సభ్యులతో బయలు దేరారు.వీరికి గ్రామంలో ని ముస్లింలు అందరూ ఘనంగా వీడ్కోలు పలికారు.

# కలుషిత ఆహారం తీసుకోవడమే డయేరియాకు కారణం

### - ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్



**శంఖవరం సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**

మండల కేంద్రం శంఖవరంలో ఇటీవల తాగునీరు కలుషితమై డయేరియా సోకిందంటూ సోషల్ మీడియాలో కొందరు పుకార్లు, అపోహలు సృష్టించారని, వాటిని నమ్మవద్దని ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ సూచించారు. ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు నియోజకవర్గ టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ ఆధ్వర్యంలో తహశీల్దార్ పోతురాజు, ఎంపిడిఓ శివరామకృష్ణయ్య, మండల వైద్యాధికారి ఆర్వీవి సత్యనారాయణతో పాటు గ్రామస్థాయి అధికారులు సంయుక్తంగా శంఖవరం గ్రామంలోని పలు వీధులలో గురువారం పర్యటించి, పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించారు. అనంతరం స్థానిక పిహెచ్సీలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, అనంతరం మీడియాతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్వత సురేష్ మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం కొందరు డయేరియా బారినపడి శంఖవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందారు. దీనిని తాగునీరు కలుషితమని, వాటర్ ట్యాంక్ లో కోతులు పడ్డాయంటూ సోషల్ మీడియాను అడ్డుపెట్టుకుని కొందరు విష ప్రచారం చేశారన్నారు. దీనితో తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సత్యప్రభ ఇచ్చిన ఆదేశాలతో అధికారులు స్పందించి సంబంధిత వాటర్ ట్యాంక్ లోని నీటిని సేకరించి, పరీక్షల నిమిత్తం ల్యాబ్ కు పంపించగా, దానిలో ఎటువంటి దోషం లేదని తేలిందన్నారు. కలుషిత ఆహారం తీసుకోవడం, వాతావరణ ప్రతికూల పరిస్థితుల వల్ల డయేరియా సోకినట్లు రోగుల వైద్య నివేదికలను బట్టి వైద్యులు తెలిపారని, అలాగే రోగులు వివరించారన్నారు. ప్రజలకు కష్టం వస్తే ఆదుకునే సేవకుల్లాంటి నేతలు మన దేశాన్ని, రాష్ట్రాన్ని పాలిస్తున్నారని, వారి నేతృత్వంలో పాలన ప్రజల కష్టాలను పారద్రోలడమే లక్ష్యంగా ఉంటుందన్నారు. ఎమ్మెల్యే సత్యప్రభ ఎప్పటికప్పుడు శంఖవరం, రౌతులపూడి ఆసుపత్రుల వైద్యులను డయేరియా రోగుల స్థితిగతులపై ఆరా తీస్తూ, వైద్య సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారని సురేష్ వివరించారు. శంఖవరం గ్రామంలోని పలు వీధులను, మెయిన్ బజార్ ను పరిశీలించిన తహశీల్దార్ పోతురాజు, ఎంపిడిఓ శివరామకృష్ణయ్య, వైద్యాధికారి సత్యనారాయణ బజారును, దాని పరిసరాలను పరిశీలించి, మాంసాహార దుకాణాలను మరల తాము ఆదేశాలు ఇచ్చేవరకు మూసివేయాలని ఆదేశించారు. వినాయక చవితి ఉత్సవాలలో నిర్వహించే భోజనాలను గ్రామంలో పరిస్థితులు చక్కబడే వరకు వాయిదా వేసుకోవాలని ఉత్సవ కమిటీలకు సూచించినట్లు అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో సర్పంచ్ బందిలి గనియమ్మ, జనసేన పార్టీ శంఖవరం గ్రామ అధ్యక్షుడు మేకల కృష్ణ, టిడిపి నేతలు బొర్రా వాసు, జట్లా శ్రీను, కొల్లుబోయిన రాజు, రౌతు శ్రీను, దాసరి నరేష్, రాకేష్, ములికి వెంకన్న, బొర్రా వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కిమ్స్‌లో స్మార్క్ సమావేశాలు ప్రారంభం



**అమలాపురం,సెప్టెంబరు19, ప్రభాతవార్త**

కిమ్స్ వైద్య కళాశాలలో స్మార్క్ సమావేశాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి.ప్రతి సంవత్సరం మూడు రోజుల పాటు ప్రతిష్ఠాత్మ కంగా దక్షిణ భారత వైద్య విద్యార్థుల వార్షిక ప్రయోగాత్మక అవగాహనా సమ్మేళనం(స్మార్క్)సమావేశాలు నిర్వహిస్తున్నారు.కళాశాల పూర్వ డీన్ డా.ఏ.ఎస్.కామేశ్వర రావు ముఖ్య అతిథిగా డా.ఎం.బి.ఆర్. శర్మ గౌరవ అతిథిగా విచ్చేసి దీప ప్రజ్వలనచేసి సమావేశాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా డీన్ డా.ఆనంద్ ఆచార్య మాట్లాడుతూ స్మార్క్ సమావేశాలు వైద్యవిద్యా రంగం లో ఎంతో ప్రతిష్ఠాత్మకమైనవని, వైద్య విద్యార్థులచే వైద్య విద్యార్థుల విజ్ఞానాభివృద్ధికై జరుపబడుచున్నాయన్నారు.

వైద్య విద్యకు సంబంధించిన అనేక విద్య,విజ్ఞాన, సాంస్కృతిక, ప్రయోగాత్మక కార్యక్రమాలు,పరిశోధనా పత్రాలు పోస్టర్ ప్రెజెంటేషన్ ల ద్వారా అనేక విషయాలు నేర్చు కోడానికి ఈసమావేశాలు అవకాశం కల్పిస్తాయని తెలిపారు. ముఖ్య అతిథి డా.ఏ.ఎస్. కామేశ్వర రావు మాట్లాడుతూ వైద్య వృత్తిలో రాణించడానికి కావలసిన నైపుణ్యాన్ని ఈ స్మార్క్ సమావేశాలు అందిస్తాయని తెలిపారు.గౌరవ అతిథి డా. ఎం.బి.ఆర్.శర్మ మాట్లాడుతూ స్మార్క్ వంటి విద్యా విజ్ఞాన కార్యక్రమాలు విద్యార్థులలో చైతన్యాన్ని తీసుకొని వస్తాయని వారి నిర్వహణాశక్తిని పెంచు తాయని,వివిధ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులతో వారి అనుభవాలను పంచుకోడానికి అనేక విషయాలు నేర్చుకోడానికి అవకాశం కల్పిస్తామని తెలిపారు. వినోద కార్యక్రమాలు మానసిక ఒత్తిడిని తగ్గించడానికి చాలా అవసరమని,ఈ సమావేశాలలో విజ్ఞానం తో పాటు అనేక సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రతి రోజు సాయంత్రం వినోదాన్ని కూడా పంచనున్నారని తెలిపారు. ఇటువంటి విద్యా సంబంధిత కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న కిమ్స్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమాలకు డా.ప్రవీణ్ మాస్క్ ను డా.ఎం.టి.ఆర్.యూనివర్సిటీ పరిశీలకునిగా నియమించింది. ఈ కార్యక్రమాలలో దక్షిణ భారత దేశం లోని అనేక వైద్య కళాశాలల నండి కూడా వైద్య విద్యార్థులు విచ్చేసి అనేక వర్క్‌షాప్ లలో పాల్గొన్నారు. ఎంతో మంచి ప్రణాళికతో శ్రద్ధతో ఈ సమావేశాలను నిర్వహిస్తున్న విద్యార్థులను వారికి మార్గదర్శకులుగా ఉన్న ఉపాధ్యాయులను కిమ్స్ చైర్మన్ కె.వి.వి. సత్యనారాయణ రాజు, కిమ్స్ ఎం.డి. రవి కిరణ్ వర్మ అభినందించారు.

## విజిలెన్స్ దాడుల్లో అక్రమంగా నిల్వచేసిన సాల్వెంట్ ఆయిల్ స్వాధీనం



**రావులపాలెం, సెప్టెంబరు 19 (ప్రభాతవార్త) :** రావులపాలెం మండలం రావులపాడులో అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ చేసిన సాల్వెంట్ ఆయిల్, ఉపయోగించిన ఇంజిన్ ఆయిల్ ను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అధికారులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ ఎస్.పి కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ అధికారుల బృందం రావులపాలెం మండలంలోని రావులపాడులో తనిఖీలు చేపట్టారు. రావులపాలెం గ్రామానికి చెందిన నంబూరి రామ మురళి మోహన్ అనే వ్యక్తి వాసిరెడ్డి నుంచి ఒక ఖాళీ స్థలం లీజుకు తీసుకుని అందులో జిల్లా కలెక్టర్ నుంచి ఎన్.ఓ.సి పొందకుండానే ఆయిల్స్ నిల్వ చేసినట్టు గుర్తించారు. ఈ సందర్భంగా 19 వేల లీటర్ల సాల్వెంట్ ఆయిల్, 1800 లీటర్ల ఉపయోగించిన ఇంజిన్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నారు. అలాగే అక్కడ ఉన్న ఒక ఆయిల్ ట్యాంకర్, రెండు టాటా ఇంట్రా పికప్ వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సాల్వెంట్ ఆయిల్ విలువ రూ 38,95,704 ఉంటుందని అధికారులు తెలిపారు. దీనిపై 6 ఏ కేసు నమోదు చేసి స్వాధీనం చేసుకున్న ఆయిల్స్, వాహనాలను జాయింట్ కలెక్టర్ కోర్టులో హాజరు పరుస్తామని చెప్పారు. సదరు ఆయిల్స్ శాంపిల్స్ ను విశ్లేషణ నిమిత్తం సేకరించామన్నారు.ఈ తనిఖిలలో విజిలెన్స్ అధికారులు నాగ వెంకట రాజు, విజయ్ కుమార్, వీరబాబు, లోవరాజు, జీవానందం, శివ, సి.ఎస్.డి.టి అలీషా పాల్గొన్నారు.



## కేసిబిఎస్‌లో ఉచిత వైద్య శిబిరం

### - ఖాతాదారులకు మెరుగైన సేవలు చైర్మన్ కోసూరి

**కాకినాడ రూరల్ ,సెప్టెంబర్ 19(ప్రభాత వార్త):** కే సి బి ఎస్ పురోవృద్ధి కి కారణమైన ప్రతి ఒక్క ఖాతాదారునికి మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని ది కాకినాడ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ కోసూరి శ్రీనివాస్ సత్యనారాయణమూర్తి తెలిపారు. స్థానిక రామయ్య వీధిలోని కెసిబిఎస్ కార్యాలయ ఆవరణలో సంస్థ సభ్యుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ట్రస్ట్ హాస్పిటల్ సౌజన్యంతో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్డియాలజీ, నెఫ్రాలజీ, జనరల్ మెడిసిన్, ఆప్తమాలజీ సమస్యలకు సంబంధించి వైద్యనిపుణులు హాజరై వైద్య సేవలు అందించారు. సభ్యుల వైద్య సమస్యలకు అనుగుణంగా అవసరమైన పరీక్షలు చేసి సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా కే సి బి ఎస్ చైర్మన్ కోసూరి శ్రీనివాస సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఖాతాదారుల తోడ్పాటుతో శత వసంతాలు పూర్తి చేసుకున్న కేసిబిఎస్ మరిన్ని మెరుగైన సేవలు అందించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు.

కే సి బి ఎస్ ఉపాధ్యక్షుడు రెడ్డి వీర రాజేంద్రకుమార్ మాట్లాడుతూ సంస్థ పురోభివృద్ధి కోసం ప్రతి ఉద్యోగి మరింత కష్టించి పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ కోసూరి తో పాటు పాలకవర్గ సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.కేసిబిఎస్ మాజీ అధ్యక్షులు కోసూరి కృష్ణారావు,కోసూరి యదుసూర్య చిత్రపటాలకు తొలుత పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కెసిబిఎస్ కార్యదర్శి ముమ్మడి గోవిందు, డైరెక్టర్లు కోసూరి లక్ష్మీప్రసాద లావణ్య, ముమ్మిడి వెంకటరమణ, ముత్తా మధు, మేనేజర్ చీమలకొండ గంగాధరం ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.



## పోటాపోటీగా గణేష్ నిమజ్జనాలు.. అన్నసమారాధనలు.. లడ్డు పాటలు

**అంబాజీపేట, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త..**
గణేష్ చతుర్థి ఉత్సవాల సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో వినాయక ఆలయాలు, మండపాల వద్ద అన్నదానాలు,నిమజ్జనాలు, లడ్డూ వేలం పాటలు గురువారం కోలాహలంగా నిర్వహించారు.అంబాజీపేట బస్ స్టేషన్ వద్ద శ్రీ సిద్ధివినాయక ఆటో యూనియన్ ఆధ్వర్యంలోను, జయంతి నగర్ శ్రీ లక్ష్మి గణపతి ఆలయం వద్ద, నందంపూడి,గంగలకుర్రు అగ్రహారం,పుల్లేటికుర్రు, ముక్కామల,తొండవరం, ఇసుకపూడి,చిరతపూడి తదితర గ్రామాల్లో భారీ అన్నసమారాధన నిర్వహించారు. జయంతినగర్ లో కోట రాంబాబు రూ.7,800లకు లడ్డూను దక్కించుకున్నారు. అలాగే డైలీమార్కెట్ వెనుక శ్రీరామ నగర్ శ్రీ సిద్ది వినాయక ఆలయం వద్ద భారీ అన్నసమారాధన జరిగింది. అంతకుముందు స్వామి వారికి గరిక, ఉండ్రాల పూజను నిర్వహించారు. అనంతరం స్వామి వారి లడ్డూను గవర రాంబాబు రూ.15వేలకు వేలంలో దక్కించుకున్నారు. బొజ్జగణపయ్యను బాణసంచా కాల్పులు, బ్యాండ్మేళాలు, యువకుల కేరింత నడుమ బాణాసంచా కాల్పులతో,సాంప్రదాయ బద్ధంగా తయారుచేసిన ఎడ్ల బండి వాహనంపై గణేశుని ఉత్సవ విగ్రహాన్ని కొలువు తీర్చి వైభవంగా ఊరేగించారు. గణపతిబప్పా మోరియా, జై బోలో గణేష్ మహరాజ్ కి జై... అంటూ నినాదాలతో హోరెత్తించి ఆయా గ్రామాల్లో కౌశిక, కాలవల్లో నిమజ్జనం చేశారు.



## రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నీస్ పోటీలకు క్రీడాకారులు ఎంపిక

**అంబాజీపేట, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త..**
రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నీస్ పోటీలకు మండలంలోని గంగలకుర్రు అగ్రహారం జెడ్పీ హైస్కూల్ కు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు అండర్-14,17,19లకు ఎంపికైనట్లు హెచ్ఎం జి. రాజశేఖర్ గురువారం తెలిపారు. రామచంద్రపురం జూనియర్ కాలేజీలో ఈ నెల 19న స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అండర్ 19 టేబుల్ టెన్నీస్ విభాగంలో మట్టపర్తి గీష్మశ్రీ, ఇల్ల మనోజ్ఞనాగదీప్తి, దంగేటి విద్యాసాయిశ్రీ, కొల్లు సత్యశ్రీవాణి, బొక్కా హేమలక్ష్మిదుర్గలు ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. 20న విజయవాడలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనున్నారన్నారు. అలాగే ఈ నెల 18న కాకినాడలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ ఆథారిటీ గ్రౌండ్స్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన అండర్ 14, 17 విభాగాల్లో చొల్లంగి జాహ్నవి శివదుర్గ, పెంటపాటి భరణి, కుప్పాల ప్రణయ్ అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. వీరు త్వరలో విజయవాడలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనున్నారని హెచ్ఎం చెప్పారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను,గ్రామ సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు, ఎంపీటీసీ విత్తనాల దుర్గాభవాని, విత్తనాల ఇంద్రశేఖర్, ఉపసర్పంచ్ బంధన రాంబాబు, పీఎంసీ చైర్మన్ తొత్తరమూడి గోవిందు, ఎం.ఎం.శెట్టి, రాయుడు షన్ముఖ్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



## ప్రముఖ పుణ్య క్షేత్రంగా ప్రత్తిపాడు భద్రాద్రిఆలయం ..

**ప్రత్తిపాడు సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** ప్రత్తిపాడు జాతీయ రహదారిని ఆనుకుని నరేంద్ర గిరి కొండపై శ్రీమద్ రామాయణ పీఠం ఆధ్వర్యంలో శ్రీరామ నామ క్షేత్రము ఆంధ్రా భద్రాద్రి ఆలయ స్లాబ్ నిర్మాణ పనులు గురువారం వేద మంత్రాలతో జై శ్రీరామ్ నినాదాలతో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భజన సంకీర్తనలు,చెట్టు భజన కీర్తనలు,శ్రీరామ పారాయణం వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి భోజనాలు ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా వార్తలు రాసి సహకరిస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో పాటు ఆంధ్రా భద్రాద్రి ఆలయ నిర్మాణానికి ఇప్పటివరకు విరాళాలు ఇచ్చి సహకరించిన వారికి గౌరవ అధ్యక్షులు తేజోమూర్తుల సుబ్రహ్మణ్య శర్మ,సూర్య భాస్కర్నేంద్ర స్వామిజీ వేద మంత్రాలతో ఘన సన్మానం చేసారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి సుబ్బారావు మాట్లాడుతూ దాతల సహకారంతోనే ఇప్పటివరకు ఈ నిర్మాణం చేపట్టగలిగామని,త్వరలోనే భద్రాచలంలోని శ్రీరామ క్షేత్రం వలె ప్రత్తిపాడు ఆంధ్ర భద్రాద్రి ఆలయం ప్రముఖ పుణ్యక్షేత్రంగా సిద్ధం చేయడానికి రామభక్తులు అందరూ సహకరించాలని మీడియా ముఖంగా కోరారు.దాతల పేర్లు రామ మందిరంపై శాశ్వతంగా పొందుపరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో స్థల దాత చెలంకూరి భాను,కమిటీ సభ్యులు గోగుల వెంకటేశ్వరరావు,చాట్ల పుష్పారెడ్డి,పత్రి రమణ,రెడ్నం రాజా,గానాల గంగాధర్,నేతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## బాలూ గారి పాటలు వింటూ పెరిగా... - వర్ధమాన గాయకుడు హనుమాన్

**కోనసీమ బ్యూరో సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**
తనకు చిన్నప్పటి నుంచి బాలసుబ్రహ్మణ్యం పాటలంటే ఇష్టం. ఆయన పాటలు వింటూ స్కూల్ కి వెడుతూ ఆయన రాగాల్ని మనసుల్లో కూనిరాగాలు తీస్తూ పెరిగానని వర్ధమాన గాయకుడు హనుమాన్ అన్నారు. గురువారం అమలాపురం ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో హనుమాన్ మాట్లాడారు తాను అమలాపురం మండలం సమనస తన అమ్మమ్మ గ్రామానికి చెందిన వాడినని తన తండ్రి విహెచ్ తిరుమలరావు రైల్వే లో పనిచేసి రిటైర్ అయ్యారని. అందువల్ల తను ఎక్కువగా విజయ వాడ వాతావరణంలో పెరిగినా కోనసీమ జ్ఞాపకాలు మనసులో మెదులుతుంటాయన్నారు. ఒక సాఫ్ట్ వేర్ సంస్థలో మేనేజర్ జాబ్ చేస్తోనే సింగర్ గా నిలదొక్కుకున్నానని హనుమాన్ తెలిపారు. తను ఆయా నటుల గొంతును అనుకరిస్తూ సందర్భానుసారం పాటలు పడగలనని అలా అనేక పాటలు పాడి ప్రముఖుల అభిమానం పొందినట్లు హనుమాన్ తెలిపారు.తమను తన బ్యాండ్ ను అభిమానిస్తూ అనేకమంది ప్రోగ్రామ్స్ ఇస్తుండటం వల్ల నిత్యం క్షణం తీరిక లేకుండా ప్రాగ్రాం లు చేస్తున్నామన్నారు.ఇటీవల పాడిన అనేక పాపులర్ గీతాలు ఎంతో మంచిపేరు తెచ్చాయని హనుమాన్ అన్నారు.స్వర్గీయ బాలు గారే నాకు ఆదర్శం అని హనుమాన్ అన్నారు.నేడు గాయకునిగా రాణించటానికి బాలు వద్ద ఎన్నో మెలుకువలు నేర్చుకున్నట్లు హనుమాన్ తెలిపారు.అమలాపురం పట్టణం కొంకాపల్లి ప్రాంతానికి చెందిన వర్ధమాన గాయకుడు చవటపల్లి హనుమాన్ ఇప్పటివరకు తాను సాఫ్ట్వేర్ ఉద్యోగ పని చేస్తూ. గాయకుడిగా తెలుగు.తమిళ్ హిందీ.మలయాళం భాషలలో పాటలు పాడడం జరిగిందని అన్నారు.దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం తనకు ఆదర్శం ప్రాణం అన్నారు. ఆయన సినిమాలలో పాడిన పాటలను ఆహుతులను అలరించారు. అనంతరం ప్రెస్ క్లబ్ ప్రతినిధులు హనుమాన్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గొలకోటి రంగారావు. ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షులు కొండేపూడి సత్యనారాయణ. పాత్రికే మిత్రులు పాల్గొన్నారు.

## శంఖవరంలో డెంగ్యూతో చిన్నారి మృతి

**శంఖవరం సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**



మండల కేంద్రం శంఖవరంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన వనజ (3) అనే చిన్నారి డెంగ్యూతో గురువారం మృతి చెందింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... స్థానిక అంబేద్కర్ నగర్ లోని ఇందిరమ్మ కాలనీలో ఎమ్మిలి తాతాజీ, శిరీష దంపతుల కుటుంబం నివశిస్తున్నారు. వీరికి ఒక కుమార్తె, కుమార్డు ఉన్నారు. వీరిలో కుమార్తె ఎమ్మిలి వనజకు గడిచిన ఆదివారం జ్వరం సోకగా సోమవారం రౌతులపూడిలో గల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వెంటనే వైధ్యలు రక్త పరీక్ష చేసి, మెరుగైన వైద్యం అందించేందుకు కాకినాడ తరలించాలని సూచించచగా, వనజ తల్లిదండ్రులు కాకినాడలోని ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి తరలించారు. అక్కడ వెంటనే వనజకు రక్త పరీక్షలు చేయగా, డెంగ్యూ కేసుగా నిర్ధారణ అయ్యింది. వనజ చికిత్స పొందుతూనే మృతి చెందింది. చిన్నారి వనజ నర్సరీ విధ్యను స్థానిక కాన్వెంట్లో చదువుతుంది. తాతాజీ కుటుంబంలో చిరునవ్వులు చిందించిన కుమార్తె వనజ మృతితో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. అంబేద్కర్ నగర్లో డెంగ్యూ కేసు నమోదై చిన్నారి మృతితో అక్కడి ప్రజలు భయాంధోళనకు గురువుచున్నారు. ఇదిలా ఉండగా గురువారం ఉదయం శంఖవరం గ్రామంలో మండల స్థాయి అధికారులు, గ్రామ స్థాయి అధికారులు, కూటమి నేతలు పర్యటించి డెంగ్యూ లేదు, జాగ్రత్తలు తీసుకుంటున్నామని ప్రజలకు భరోసా ఇచ్చినప్పటికీ సాయంత్రానికి డెంగ్యూతో చిన్నారి వనజ మృతి చెందడంతో ప్రజలు విస్మయాన్ని వ్యక్తం చేసారు. ఇప్పటికైనా స్థానిక పంచాయతీ అధికారులు ఎప్పటికప్పుడు చెత్తా చెదారాలను తొలగించి, బీచింగ్, అబేట్ మందులను పిచికారి చేస్తూ శానిటేషన్ పై దృష్టి సారించాలని ప్రజలు కోరుచున్నారు.



## పొడగట్లపల్లి ఇసుక రీచ్‌పై ప్రజాభిప్రాయ సేకరణ

**రావులపాలెం, సెప్టెంబరు 19 (ప్రభాతవార్త) :**
రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని వచ్చే నెల నుంచి అమలు చేయనున్న నేపథ్యంలో రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామ పరిధిలోని వశిష్ట గోదావరి నదిలో ఇసుక రీచ్ ఏర్పాటు, తవ్వకాలపై గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిషాంతి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ చేసారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి కాకినాడ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో జేసి నిషాంతి పొడగట్లపల్లి ఏ రీచ్ ఏర్పాటు, ఇసుక తవ్వకాలు, పర్యావరణ అనుమతులు తదితర అంశాలపై చర్చించారు. వశిష్ట గోదావరి ఎడమ గట్టున నదిలో 24.965 హెక్టార్లలో సంవత్సరానికి 2,49,650 క్యూబిక్ మీటర్ల ఇసుక తవ్వకాలు చేపట్టాలని నిర్ణయించామని జేసీ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఇసుక రవాణా వల్ల పంటలు పాడవుతున్నాయని, కాలువ వంతెనలు, మీదుగా అధిక లోడుతో వాహనాలు ప్రయాణించడం వల్ల వంతెనలు, రోడ్లు దెబ్బతినే పరిస్థితి నెలకొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై అధికారులు తగుచర్యలు చేపట్టాలన్నారు, ఇసుక రీచ్ లలో స్థానిక కూలీలకు ఉపాధి కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా భూగర్భ గనులశాఖ అధికారి రామ్ సింగ్, ఈ.ఈ.పి.సి.బి సందీప్ రెడ్డి, ఆర్డీఓ జీవివి సత్యనారాయణ, జియాలజిస్ట్ జి కృష్ణమూర్తి, ఎంపిడిఓ సాయిబాబా, ఎమ్మార్వో ముక్తేశ్వరరావు, సర్పంచ్ గంధం దేవి, గ్రామ పెద్దలు బండారు శ్రీనివాస్, అల్లూరి కృష్ణంరాజు, గోపిశెట్టి సత్తిపండు, జాలాది సహదేవుడు, వీటి రాజు , గ్రామ కార్యదర్శి నిమ్మకాయల బ్రహ్మాజీ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏలేరు వరద ముంపు నివారణకు తక్షణం చర్యలు చేపట్టండి

### -మంత్రి నిమ్మల ని కలిసిన ఎమ్మెల్యే నెహ్రూ

**జగ్గంపేట/గండేపల్లి సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త):** అమరావతి లోని రాష్ట్ర సచివాలయంలో నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని నీటిపారుదల శాఖ ప్రభుత్వ సలహాదారుడు ఎం వెంకటేశ్వరరావు ను ఏలేరు వరద ముంపు నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని వరదలు వచ్చిన తీరు ప్రజల ఇబ్బందుల డాక్యుమెంటరీని చూపించి తక్షణం చర్యలు తీసుకోవాలని కోరినట్లు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. ఇర్రిపాక నుండి ముక్కొల్లు వరకు ఏలేరు వరదలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని భారీగా ఆస్తి నష్టం పంట నష్టం జరుగుతుందని దీనికి రక్షణ చర్యలుగా చేపట్టాలని ముఖ్యంగా ప్రొటెక్షన్ వాల్స్ నిర్మించేందుకు నిధులు సమకూర్చి పనులు ప్రారంభించాలని కోరారు. ముఖ్యంగా మరిన్ని వరదలు వస్తున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని దీనిపై ప్రభుత్వం ఇరిగేషన్ శాఖ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే నెహ్రూ కోరారు.






## కాంగ్రెస్ ఆందోళన

**అమలాపురం,సెప్టెంబర్19,ప్రభాతవార్త**
కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పై శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా అమలాపురం గడియార స్తభం సెంటర్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన జరిగింది. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో ర్యాలీ నిర్వహించారు.రాహుల్ గాంధీకి క్షమాపణ చెప్పాలంటూ గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టి మాజీ ఎమ్మెల్యే చిట్టిబాబు డిమాండ్ చేశారు.బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్ర మంత్రులు తమనేత రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం అని అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీకి బిజెపి బేషరతు గా క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, నియోజకవర్గ ఇంచార్జ్ అయితాబత్తుల సుభాషిణి, కోట శ్రీనివాస్,పాలెపు ధర్మారావు, సరెల్ల ప్రసన్నకుమార్,కుడిపూడి శ్రీనివాస్,మహమ్మద్ ఆరిఫ్, కొండేటి వెంకటేశ్వరరావు,కొండేటి స్టాలిన్ బాబు,నిమ్మకాయల ప్రసాద్, రాయుడు వెంకటరమణ, అప్పన శ్రీ రామకృష్ణ,మహబూబ్ షకీలా,కిసాన్ సెల్ నాయకులు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



## మల్లేపల్లి హైస్కూల్ విద్యార్థులు రైస్ మిల్లు సందర్శన

**గండేపల్లి సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త):**
మల్లేపల్లి హైస్కూల్ విద్యార్థులు వృత్తి విద్యా శిక్షణాలో రైస్ ప్రోసెసింగ్ లో భాగంగా ప్రధానోపాధ్యాయురాలు సుధా మాధురి ఆధ్వర్యంలో ఫుడ్ ట్రేడ్ టీచర్ రేణుక,లవ కుమార్, సుష్మ తొమ్మిది,పదవ తరగతి విద్యార్థులను తాళ్లూరు శ్రీ సత్యసాయి రైస్ మిల్లు పారిశ్రామిక సందర్శన చేశారు.విద్యార్థులకు శ్రీ సత్యసాయి రైస్ మిల్ మేనేజ్మెంట్ కందుల చిట్టిబాబు సిబ్బందితో ఫుట్ ప్రాసెసింగ్, గ్రేడింగ్ ప్యాకింగ్ తదితర విషయములు అన్నింటిని వివరంగా తెలియజేశారు.



## స్కూల్ గేమ్స్‌లో మల్లేపల్లి విద్యార్థుల ప్రతిభ

**గండేపల్లి సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త):**
గండేపల్లి మండలం మురారి హైస్కూల్ లో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయి ఆటల పోటీల్లో మల్లేపల్లి విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పి డి ఎస్. నవీన్ కుమార్ తెలిపారు. మల్లేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి మొత్తం 17 మంది విద్యార్థులు నియోజకవర్గస్థాయికి ఎంపికయ్యారని పురుషుల విభాగంలో అండర్ 14 కబడ్డీకి ఇద్దరు, ఖో ఖో కి ఇద్దరు,అండర్ 17 ఖో ఖో 4, కబడ్డీ 6, వాలీబాల్ 1, చెస్ 1 ఎంపికయ్యారని బాలికల విభాగంలో అండర్ 17 ఒకరు ఎంపికైనట్లు తెలిపారు. మండల స్థాయి పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ను ప్రధానోపాధ్యాయురాలు జి .సుధా మాధురి పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.



## ఘనంగా పౌష్టికాహార మహోత్సవాలు

**కిర్లంపూడి/గండేపల్లి సెప్టెంబర్ 19 (ప్రభాతవార్త):**
కిర్లంపూడి మండలం రామచంద్రపురంలో గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ ఆధ్వర్యంలో పౌష్టికాహార మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు.గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బండారు ప్రసాద్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు పొలంబడులలో సూచనలు ఇస్తున్న వ్యవసాయ అధికారి

**అమలాపురం రూరల్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**
అమలాపురం మండలం నల్లమిల్లి గ్రామానికి జిల్లా వ్యవసాయ అధికారి వి.బోస్ బాబు పొలంబడి కార్యక్రమానికి విచ్చేసి రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది.రైతు వాకపల్లి శ్రీనివాస్ పొలంలో బాక్టీరియా ఎండు తెగులు ఉద్రితిని గమనించి రైతులు నత్రజని ఎరువులు తగ్గించాలని అవసరమైన సస్యరక్షణ చార్యులు పాటించాలని తెలియజేసారు.అనంతరం శ్రీనివాస్ మరొక పొలంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించడం వలన మరియు పేడ మూత్రం,ఇంగువ ద్రావణం పిచికారీ చెయ్యడం వలన క్షేత్రంలో ఎటువంటి బాక్టీరియా ఎండు తెగులు ఆశించలేదు అని పంట ఆరోగ్య వంతంగా పెరుగుతుందని ఆ రైతు అధికారులకు తెలియజేసారు. జిల్లా అధికారి రైతులందరూ కూడా ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించాలని,పెట్టుబడులు తగ్గించు కోవాలని తెలియజేసారు.తరువాత ప్రకృతి వ్యవసాయం పద్దతులు పాటించే అప్పారి చిన్న వేంకటరమణ ఏ గ్రేడ్ మ్మోడల్ మరియు ఎటిఎం మ్మోడల్స్ ను అధికారులు సందర్శించడం జరిగింది.అనంతరం వరి పొలం వద్ద ఏర్పాటు చేసిన శాశ్వత ద్రావజీవామృతం కుండిని అధికారులు పరిశీలించి ద్రావజీవామృతం తయారీ విధానాన్ని మరియు పంట వృద్ధి కారకాలు అయిన కోడు గుడ్డు నిమ్మరసం ద్రావణం తయారీని పరిశీలించడం జరిగింది.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# జిడ్డుకు చెక్ పెట్టేద్దాం ...

ఏ కాలమైనా జిడ్డు చర్మంతో బాధపడే అమ్మాయిలు చాలమందే ఉంటారు. అయితే ఈ చర్మతత్వం మొటిమలు, మచ్చలకు కారణమవుతుంది. అందుకే కొన్ని ఇంటి చిట్కాలతో జిడ్డుదనాన్ని దూరం చేసుకోవచ్చుంటున్నారు నిపుణులు.



* పాలను ముఖానికి అప్లై చేసుకొని పావుగంటయ్యాక కడిగేసుకోవాలి. తద్వారా చర్మంపై జిడ్డుదనం తొలగుతుంది. జిడ్డుకు కారణమయ్యే సీబమ్ ఉత్పత్తి కూడా అదుపులోకొస్తుంది.
* తేనెతోనూ ముఖంపై జిడ్డుదనాన్ని తొలగించచ్చు. ఇందుకోసం తేనెను ముఖానికి పూతలా వేసుకోవాలి. 15 నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి. ఇలా చేయడం వల్ల ఫలితం ఉంటుంది.
* ముఖాన్ని శుభ్రపరుచుకునే నీళ్లలో నిమ్మరసం కలుపుకొన్నా, నిమ్మరసంతో తయారుచేసిన ఐస్‌క్యూబ్‌తో ముఖాన్ని రుద్దుకున్నా చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు.
* గుడ్డులోని తెల్లసొన, ద్రాక్షరసం, నిమ్మరసం.. ఈ మూడింటినీ కొద్ది మొత్తాల్లో తీసుకొని మిశ్రమంగా చేసుకోవాలి. దీన్ని ముఖానికి పూసుకొని పావుగంట తర్వాత కడిగేసుకోవాలి. నిమ్మరసం సహజసిద్ధమైన క్లెన్సర్‌గా పనిచేస్తుంది, గుడ్డులోని తెల్లసొన చర్మం బిగుతుగా మారడానికి, ద్రాక్షరసం చర్మం మృదువుగా మారడానికి ఉపకరిస్తాయి.
*. కొబ్బరి పాలను ముఖానికి రాసుకొని అరగంటయ్యాక శుభ్రం చేసుకుంటే జిడ్డుదనం తగ్గుతుంది.
* సాధారణంగా ఆయిలీ స్కిన్ ఉన్నవారు ఎక్కువసార్లు ముఖం కడుక్కుంటూ ఉంటారు. ఇది మంచిది కాదు. ఎందుకంటే ఈ క్రమంలో పదే పదే సోప్ లేదా ఫేస్‌వాష్ వాడితే..వాటిలో ఉండే రసాయనాలు చర్మాన్ని పొడిబారేలా చేస్తాయి. కాబట్టి సాధారణ నీటితో రోజుకు రెండు లేదా మూడుసార్లు ముఖం శుభ్రం చరేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. తద్వారా కూడా జిడ్డుదనం అదుపులోకొస్తుందంటున్నారు.
* నీళ్లలో చెంచా ఉప్పు కలిపి ఒక స్ప్రే బాటిల్‌లో పోసుకుని దగ్గర పెట్టుకోండి. రోజులో ఒకటి లేదా రెండుసార్లు ఆ నీటిని ముఖం మీద స్ప్రే చేసుకుని ముఖం అంతా సమానంగా పరచాలి. కాసేపు అలాగే ఆరనివ్వాలి. దీనివల్ల కూడా జిడ్డుదనం క్రమంగా తగ్గుముఖం పడుతుంది.

# వందలాది వీధి కుక్కలకు అమ్మైంది !

వీధి కుక్కల్ని చూడగానే ఛీ అంటూ వాటిని తరిమి కొట్టే వారే చాలామంది.. కానీ వాటిని చేరదీసి ఓ ముద్ద పెట్టాలన్న ఆలోచన చేసే వారు అరుదుగా ఉంటారు. ఆర్తీ రజనిది ఇలాంటి జాలి గుండే. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ దిక్కూమొక్కూలేని వందలాది అనాథ కుక్కల్ని చేరదీసి వాటి కడుపు నింపుతోంది. గాయమైన, అనారోగ్యాలతో బాధపడే శునకాలకు దగ్గరుండి చికిత్స చేయిస్తోంది. మరోవైపు ఈ మూగజీవాల సంరక్షణకు స్థానిక స్వచ్ఛంద సంస్థలతోనూ కలిసి పనిచేస్తోందామె. మరి, ఒకానొక సమయంలో వీధి కుక్కలంటేనే అసహ్యించుకున్న ఆర్తీ.. డాగ్ లవర్‌గా ఎలా మారిందో తెలుసుకుందాం..



దక్షిణ కోల్‌కతాలోని బాలీగుండె అనే ప్రాంతమది. ఉదయం, సాయంత్రం అయిందంటే చాలు.. అక్కడి వీధి కుక్కలన్నీ ఆర్తి ఇంటి ముంగిట్లో వాలిపోతాయి. ఆమె తెచ్చే ఆహారం కోసం కాచుక్కూర్చుంటాయి. ఇక ఇంట్లో నుంచి ఆమె ఫుడ్ బకెట్ తేగానే.. అమ్మ చుట్టూ చేరిపోయే పిల్లల్లా.. ఆమె చుట్టూ చేరి గాయం చేస్తాయి. ఇలా ఒకటి కాదు, రెండు కాదు.. నాలుగేళ్లుగా అక్కడి వీధి కుక్కల కడుపు నింపుతోంది ఆర్తి.

**'టోయో' వచ్చాకే....** కొన్నేళ్లు వెనక్కి వెళ్తే.. చాలామందిలాగే ఆర్తి కూడా వీధి కుక్కలంటే అయిష్టత చూపేది. తన ఇంటి చుట్టూ వీధి కుక్క కనిపిస్తే చాలు.. ఆమడ దూరం తరిమేసేది. అలాంటిది ఒకానొక సమయంలో తన కుటుంబ సభ్యులు టోయో అనేపగ్ జాతికి చెందిన కుక్కపిల్లను దత్తత తెచ్చుకున్నారు. అది తనపై చూపిన ప్రేమే మూగజీవాల పట్ల తనకున్న ఆలోచనను మార్చేసిందంటోందీ పెట్ లవర్. 'టోయో మా ఇంటికొచ్చాకే కుక్కలు, మూగజీవాల్ని పట్ల నా దృష్టి కోణం మారింది. అప్పట్నుంచే వీధి కుక్కల్నీ చేరదీయడం ప్రారంభించా. ఎవరూ వాటిని పట్టించుకోక పోవడంతో ఆకలితో అలమటించే వాటిని చూసి నా కడుపు తరుక్కుపోయేది. ఇక కొవిడ్ సమయంలోనూ అవి పడే వెతలు నన్ను ఆలోచనలో పడేశాయి. ఈ క్రమంలోనే వాటికి ఆహారం అందించాలన్న ఆలోచన వచ్చింది. అంటోన్న ఈ డాగ్ లవర్.. గత నాలుగేళ్లుగా తన ప్రాంతంలో ఉండే వీధి కుక్కలకు రెండు పూటలా అన్నం పెడుతోంది.

**రోజూ 10 కిలోల ఆహారం !**

వీధి కుక్కల్ని తన పిల్లలుగా భావిస్తానంటోన్న ఆర్తి.. వాటి కోసం రోజూ రెండు పూటలా ఎక్కువ మొత్తంలో భోజనం తయారుచేస్తుంటుంది. నిత్యం మొత్తంలో ఆహారం తయారుచేస్తా. 7-8ఫ30 గంటల వరకు మా వీధితో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో తిరిగే వీధి కుక్కలకూ ఆహారం పెడతా. ఆ తర్వాత ఇంటికొచ్చి ఈత క్లాసులకు వెళ్తా.. ఆపై ఇంట్లో పనులన్నీ పూర్తి చేసుకొని కాసేపు విశ్రాంతి తీసుకున్నాక మార్కెట్‌కు వెళ్లి.. కాయగూరలు తీసుకొస్తా. ఆపై తిరిగి మళ్లీ కుక్కల కోసం వంట మొదలుపెడతా. సాయంత్రం




6.8 గంటల వరకు మరో రౌండ్ వాటికి ఆహారం పెడతా.. ఇలా రోజూ వీధి కుక్కల కోసం పది కిలోల ఆహారం తయారుచేస్తా.. అంటోన్న ఆర్తి.. తాను సిద్ధం చేసిన ఆహారాన్ని ఇతరులకూ అందిస్తూ వాళ్లూ తమ వీధుల్లోని కుక్కలకు ఫుడ్ పెట్టేలా ప్రోత్సహిస్తోంది.

**టీకాలు.. చికిత్సలూ!** మూగజీవాల సంరక్షణ, వాటి బాగోగులు చూడడమనేది ఒక్కరితో అయ్యే పని కాదు.. అందుకే ఈ విషయంపై సమాజంలో అవగాహన పెంచుతూ.. ప్రతి ఒక్కరినీ ఇందులో భాగం చేసే దిశగా కృషి చేస్తోంది ఆర్తి. ఈ క్రమంలో స్థానిక స్వచ్ఛంద సంస్థలు, మూగజీవాల కోసం పాటు పడుతోన్న సంస్థలతో కలిసి పనిచేస్తోందామె. వీధి కుక్కల సంఖ్యను నియంత్రించడానికి ప్రత్యేకంగా స్టెరిలైజేషన్ డ్రైవ్స్ కూడా నిర్వహిస్తోంది ఆర్తి. ఇలా ఇప్పటివరకు దక్షిణ కోల్‌కతాలో వందలాది కుక్కలకు వాక్సినేషన్లు వేయించడం, గాయాలైతే చికిత్స అందించడం, అనారోగ్యాలకు ట్రీట్‌మెంట్ ఇప్పించడం.. వంటి మంచి పనులు చేసిందామె. ఇలా ఆర్తి మంచి మనసును గుర్తించిన స్థానిక సంస్థలూ వీధి కుక్కలకు సేవలందించేందుకు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారు.

# సిస్టమ్ వెలుతురు కళ్లపై ..

**ప్రతి గంటకోసారి కుర్చీలోంచి లేచి అలా నాలుగు అడుగులు వేయాలన్నది తెలిసిందే** కదా! కానీ చాలామంది ఉద్యోగినులు రోజు మొత్తంలో మరీ అవసరమైతే తప్ప నిమిషాలైనా అలా నడుస్తూ ఉండండి మరి. సిస్టమ్ నుంచి వచ్చే వెలుతురు, సన్నని అక్షరాలు కూడా కళ్లపై ప్రభావం చూపేవే ! కాబట్టి, వెలుతురు మరీ ఎక్కువ కాకుండా చూసుకోండి. అలాగే అక్షరాల సైజును పెంచుకోండి. చాలా



సీటులోంచి లేవడానికి ఇష్టపడటం లేదట. తదేకంగా సిస్టమ్‌ని చూసీచూసీ సాయంత్రానికి కళ్లు లాగడం, మంటలు వగైరా! మీదీ అదే ఇబ్బందా? అయితే 20-20-20 సూత్రాన్ని పాటించేయండి. అసలు కళ్లార్పుతున్నారా.. గమనించుకోండి. పని హడావుడిలో ఇవేం పట్టించుకుంటాం అంటారా? సిస్టమ్ చూసేప్పుడు సాధారణంగానే కళ్లు ఆర్పడం మార్చిపోతుంటాం. దీంతో అవి పొడిబారి నొప్పులు, మండటం లాంటివి కనిపిస్తాయి. ప్రతి 20 నిమిషాలకు ఓసారి పని పక్కన పెట్టండి. కనీసం 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును 20 సెకన్లపాటు కళ్లార్పకుండా చూడండి. ఇలా చేస్తూ ఉంటే కళ్లకూ వ్యాయామం, విశ్రాంతీ దొరుకుతుంది. సమయం గుర్తుండదు అనిపిస్తే అలారం పెట్టుకున్నా సరే!'. తరచూ తలనొప్పి, పనిపై దృష్టి పెట్టలేకపోవడం, మెడనొప్పి.. వగైరా వచ్చినప్పుడు తెగ ఇబ్బంది పడతాం కదా! నిజానికి కళ్లు మూసుకోండి. తర్వాత నెమ్మదిగా తెరిచి, అర నిమిషంపాటు ఆపకుండా కళ్లార్చాలి. అప్పుడు తేమ అంది ఉపశమనం కలుగుతుంది. . ప్రతి అరగంటకు ఓసారి సిస్టమ్ నుంచి కళ్లు మరల్చి, వేరే పనిమీద దృష్టిపెట్టండి. వీలుంటే గంటకోసారి అలా పక్కకు వెళ్లినా మంచిదే. కళ్లతోపాటు శరీరానికీ మేలు కలుగుతుంది. సమయం వృథా అనుకుంటాం కానీ, ఇలా చేయడం వల్ల మెదడూ శాంతపడుతుంది. కనీసం అయిదు వరకూ వాటిపై భారం తగ్గుతుంది.

# షాంపూ మారుస్తున్నారా ?

**ప్రకటన చూసో.. ఫ్రెండ్స్ చెప్పారనో మార్చే ఉత్పత్తుల్లో షాంపూ కూడా ఒకటి. మీరూ తరచూ అలాగే చేస్తుంటారా? మరి ఈ తీరు మంచిదేనా?**

ల కొంతమంది చూడండి.. ఒక్కసారి వేరే షాంపూతో తలస్నానం చేస్తే చాలు.. జుట్టంతా ఊడిపోతోంది అంటారు. ఒకేదాన్ని తలకు అలవాటు చేయడం వల్ల వచ్చే సమస్యే ఇది. అందుకే వేరేవీ అలవాటు చేయాలి. అలాగని తరచూ మారుస్తున్నా సమస్యే! తల పొడిబారడం, దద్దుర్లూ వగైరా ఇబ్బంది పెడతాయి.

✦ ఈ షాంపూ పడట్లేదు. రెండు మూడుసార్లు వాడగానే ఈ నిర్ణయానికి వచ్చేస్తారు చాలామంది. కొత్తదానికి అలవాటు పడటానికి మాడుకీ కాస్త సమయం పడుతుంది. కాబట్టి, వాడినరోజే ఫలితం కనిపించాలన్న తొందరొద్దు. కొద్దిరోజులు వాడాక కానీ ఏ నిర్ణయానికీ రావొద్దు.

✦ మాటిమాటికీ షాంపూలు మారిస్తే, మాడుపై చర్మంలో పిహెచ్ స్థాయులు పడిపోతాయి. సహజనూనె ఉత్పత్తిలో ఇబ్బంది ఏర్పడుతుంది.



ఫలితమే తలలో యాక్నే, చుండ్రు, దురద వంటి సమస్యలు. అంతేకాదు కురులూ నిర్జీవంగా తయారవుతాయి. కాబట్టి, కొనేముందే అవసరాలను ఓసారి గమనించుకోండి. ఒక్కోసారి కాలాన్ని బట్టి, చుండ్రు, కురులకు వేసిన రంగు పోకుండా ఉండటం వంటి ప్రత్యేక కారణాల రీత్యా అవసరాలు మారుతుం టాయి. అలాంటప్పుడు మార్చొచ్చు. అయితే ఎంచుకున్నదేదైనా కృత్రిమ పరిమళాలు, సల్ఫేట్లు, పారాబెన్స్ లేని రకాలకే ప్రాధాన్యమిస్తే మంచిది.

# పిల్లలు అబద్ధాలు ఆడుతున్నారా?

**ఎదిగే చిన్నారులు చెప్పే ముద్దు ముద్దు మాటలకు మురవకుండా ఉండలేం. కానీ, చిన్న విషయానికే వారు అబద్ధాలు చెబుతోంటే మాత్రం అడ్డుకట్ట వేయాల్సిందే అంటారు మానసిక నిపుణులు.**

అంచనా వేయండి.. పిల్లలు అబద్ధం చెబుతున్నారని తెలిసినవెంటనే వారిని కొట్టడమో, తిట్టడమో చేయడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు. పైగా అలా చేస్తే వారు తరవాత కూడా మీ నుంచి తప్పించుకోవడానికి ఈ అలవాటుని కొనసాగించే అవకాశం ఉంది. అందుకే, ముందు అలా ఎందుకు చెప్పారో తెలుసుకోండి. దీనికి మీ ఇంటి వాతావరణం లేదా మరే ఇతర ప్రభావాలన్నా వాళ్ల మీద పనిచేస్తున్నాయో గమనించి పరిష్కారం వెతకండి.



వాస్తవాలను వివరించండి.. వారేదైనా విషయం దాచడానికే ఆ పని చేస్తుంటే అలా చేయడం వల్ల జరిగే నష్టాన్ని వివరించండి. దాన్ని మీతో పంచుకోవడం వల్ల కలిగే ప్రయోజనం చెప్పండి. ఒకవేళ వారు చెప్పిన విషయంలో అసలు వాస్తవాలు మీకు తెలిస్తే.. వారికి అర్థమయ్యేలా చెబితే మరోసారి ఆ పని చేయరు.

**మీరే రోల్‌మోడల్..** చాలా ఇళ్లల్లో పెద్దలు పిల్లలు ఏం చేయకూడదో, ఎలా ఉండకూడదో చెబుతారు. కానీ, ఆచరణలో తాము మాత్రం ఆ పనిచేయరు. పైగా ఒక్కోసారి చిన్నారులతోనే నేను ఇంట్లో లేనని చెప్పు, గొలుసు కొనుక్కున్నామని నానమ్మకి చెప్పకు అంటూ వారితోనే అబద్ధాలు చెప్పిస్తుంటారు. మీరు మాత్రం అలా చేయొద్దు. ఆపత్కాలానికి తప్ప మరెప్పుడూ అబద్ధమాడకూడదని అర్థమయ్యేలా మీరు ప్రవర్తించాలి. వారికి రోల్‌మోడల్ కావాలి.

# నిజాయితీ అవసరం

**మనం చాలాసార్లు ఆధ్యాత్మిక** చింతన, నైతిక విలువల గురించి కంటే ఐహిక సుఖాల గురించే ఆలోచిస్తాం. ఆశించిన విషయంలో విజయం లభిస్తే.. ఆనందం, లేదంటే ఆందోళన. అనుకున్నవి నెరవేరనప్పుడు ఆ ఓటమిని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండం. నిజానికి భౌతిక సంపదల కంటే ఆధ్యాత్మిక చింతన గొప్పదని, లేకుంటే జీవితానికి అర్థం, పరమార్థం లేదని చెబుతున్నాయి పురాణేతిహాసాలు. మనలో నైతికవిలువలు నెలకొల్పాలని అంతరాత్మ తపన పడుతుంటుంది. మనసు అక్రమ మార్గాల దిశగా మళ్లకుండా అది పదేపదే హెచ్చరికలు చేస్తుంటుంది. దీన్నే ఆత్మలో సందడి అంటారు యోగులు. మనసును కట్టడి చేసేవారే స్థితప్రజ్ఞులు. ఈ విలువైన వ్యక్తులే సమాజ హితానికి దోహదపడతారు. విలువలను నమ్ముకున్నవారికి విజయం తప్పనిసరిగా లభిస్తుంది. అలా అయితే విజయం తక్షణం సమకూరితేనే అదృష్టవంతులని, అది ఆలస్యమైతే దురదృష్టవంతులని భావిస్తారు కొందరు. అది వాస్తవం కాదు. పాండవులు ఏళ్ల తరబడి కష్టాలు అనుభవించినా.. చివరికి న్యాయమే గెలిచింది. ఆలస్యంగానైనా రాజ్యాన్ని తిరిగి దక్కించుకోగలిగారు. కౌరవులు అన్యాయంగా రాజ్యాధికారాన్ని చేజిక్కించుకున్న మాట నిజమే. దాన్ని నిలబెట్టుకోవడానికి ఎన్నో అడ్డదారులు తొక్కారు. కానీ చివరికి ఏం ఒనగూరింది? వంశమే నశించింది కదా!



జరగాల్సిన పట్టాభిషేకం తప్పిపోయినా, అర్ధాంగి సీతమ్మను రావణాసురుడు అపహరించుకు పోయినా రాముడు చెక్కుచెదరలేదు. అడ్డదారులు తొక్కలేదు. రావణాసురుని అంతం తరువాత స్వర్ణలంకను చూసి లక్ష్మణుడు ఇష్టపడి లంకలోనే ఉండిపోదామన్నాడు. కానీ శ్రీరాముడు అంగీకరించలేదు. కన్నతల్లి, మాతృభూమి కన్నా స్వర్గం కూడా గొప్పది కాదని సోదరుడికి హితవు చెప్పాడు. అంతటి నిజాయితీ కలిగినవాడు కనుకనే శ్రీరామచంద్రుడు ఆదర్శ ప్రాయుడు అయ్యాడు.

ఆధ్యాత్మికం

# జొన్న మురుకులు



ఎంతో మంది ఎన్నో రకాలుగా చేస్తారు. బియ్యప్పిండి. మినప్పిండి, పెసర పిండి.. ఇలా చాలా వైరైటీలు ఉన్నాయి. వేటికవే బాగుంటాయి. జొన్నపిండి ఇంకా మంచిది. ప్రయత్నించి చూడండి. చాలా సులువు. ఎలా చేయలంటే.. జొన్న పిండిలో నువ్వులు, వేరుశనగపొడి, వాము, పచ్చిమిర్చి ముద్ద, ఉప్పు, రెండు చెంచాల వెన్న వేసి కొన్ని నీళ్లతో పిండి కలిపి.. కాగుతున్న నూనెలో మురుకులు ఒత్తుకోవాలి. ఇవి రుచిగానూ ఉంటాయి, నూనె కూడా ఎక్కువ పీల్చవు.

మూడు కప్పుల జొన్నపిండికి అర కప్పు నువ్వులు ఒక కప్పు వేరుశనగ గుళ్లు, ఒక టేబుల్ స్పూన్ వాము, మూడు పచ్చిమర్చి అవసరమౌతాయి. వేరుశనగ గుళ్లను వేయించి పొట్టు తీసి, గ్రైండ్ చేయాలి. పిల్లలు చిప్స్ లాంటి స్నాక్స్ తింటే.. వాటిల్లో ఉండే ప్రిజర్వేటివ్స్ వల్ల జబ్బులపాలవుతారు. ఇలాంటి చిరుతిళ్లు పెడితే ఆరోగ్యంగా, పుష్టిగా ఉంటారు. ముఖ్యంగా డయాబెటిస్ బాధపడేవారికి ఇవెంతో ఉపశమనం కలిగిస్తాయి. పిల్లలు స్నేహితులు ఇలాంటి చిరుతిళ్లు ఇంకా కావాలంటూ ఇష్టంగా తింటారు.

# సిజేరియన్ తర్వాత జాగ్రత్తలు!

**ఈ రోజుల్లో సిజేరియన్ డెలివరీలు సర్వసాధారణమైపోయాయి. నార్మల్ డెలివరీలో నొప్పుల్ని భరించలేకో, ఇతర అనారోగ్యాల వల్లో.. ఇలా కారణమేదైనా సి-సెక్షన్ డెలివరీల వైపే మొగ్గు చూపుతున్నారు కొందరు మహిళలు. అయితే సిజేరియన్ తర్వాత కోలుకోవడానికి చాలా సమయం పడుతుందని, ఆ తర్వాత కూడా దీర్ఘకాలంలో పలు అనారోగ్యాలు తలెత్తే అవకాశాలు ఉంటాయని కొంతమంది భావిస్తుంటారు. కానీ డెలివరీ తర్వాత కొన్ని జాగ్రత్తలు పాటిస్తే సిజేరియన్ నొప్పుల నుంచి త్వరగా కోలుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.**



**విశ్రాంతిని మించింది లేదు...** సిజేరియన్ తర్వాత తల్లులు ఎంత విశ్రాంతి తీసుకుంటే అంత త్వరగా కోలుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. కుట్లపై ఒత్తిడి పడకుండా అవి త్వరగా మానిపోవడానికి ఇది దోహదం చేస్తుందట! అయితే కొత్తగా తల్లైన వారికి రోజులో చాలా సమయం పాపాయితోనే సరిపోతుంది. వారికి పాల్వివడం, డైపర్లు/దుస్తులు మార్చడం, వారిని నిద్రపుచ్చడం, ఇలా వారు నిద్రపోయినప్పుడు ఇంటిపని ఏదైనా ఉంటే చేసుకోవడం.. ఇలా ఈ పనులతోనే రోజంతా బిజీబిజీగా గడిచిపోతుంది. ఇక నిద్రపోవడానికి సమయమెక్కడిది? అని చాలామంది తల్లులు ఆందోళన చెందుతుంటారు. దీంతో వారిలో మానసిక ఒత్తిడి పెరుగుతుంది. ఇది ఇటు బాలింతలకు, అటు శిశువుకు.. ఇద్దరికీ మంచిది కాదు. కాబట్టి తల్లైన తొలినాళ్లలో నిద్రలేమిని, ఒత్తిడిని జయించాలంటే ఇతర పనులు పక్కన పెట్టి పాపాయి నిద్రపోయినప్పుడే తల్లులూ నిద్రకు ఉపక్రమించాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ఇలా ఈ సమయంలో ఎక్కువ సమయం విశ్రాంతి తీసుకోవడం వల్ల దీర్ఘకాలంలో నడుం నొప్పి సమస్య కూడా రాకుండా జాగ్రత్తపడచ్చుట!

**పాలిస్తే కోలుకుంటారు...** పాలిచ్చే ప్రక్రియ కొత్తగా తల్లైన మహిళలకు ఎంతో ప్రయోజనకరం అంటున్నారునిపుణులు. ప్రసవానంతరం పెరిగిన బరువు తగ్గడం దగ్గర్నుంచి కుట్లు త్వరగా మానిపోవడానికి, తిరిగి సౌందర్యాన్ని పెంపొందించుకోవడానికి, వెంటనే మళ్లీ గర్భం ధరించకుండా ఉండడానికి.. ఇలా ఎలా చూసినా బ్రెస్ట్ ఫీడింగ్ బాలింతలకు ఎంతో మేలు చేస్తుంది. అయితే పిల్లలకు పాలిచ్చే క్రమంలో తల్లులు కూర్చునే పొజిషన్ కూడా ఇక్కడ కీలకమే అంటున్నారు నిపుణులు. ఇందులో భాగంగా ముందుకి, వెనక్కి వంగిపోకుండా నిటారుగా కూర్చొని చిన్నారికి పాలివ్వాల్సి ఉంటుంది. ఇలా చేయడం వల్ల సిజేరియన్ కారణంగా దీర్ఘకాలంలో నడుంనొప్పి రాకుండా జాగ్రత్తపడచ్చుట! ఇక ఈ క్రమంలో మీకు, మీ చిన్నారికి సౌకర్యవంతంగా ఉండడం కోసం నిపుణుల సలహా మేరకు ఫీడింగ్ పిల్లోను కూడా వాడచ్చుట!



**పోషకాహారం కావాల్సిందే...** సిజేరియన్ తర్వాత ఇది తినకూడదు. అది తాగకూడదు. అన్న నియమనిబంధనలు ఇప్పటికీ చాలా ఇళ్లలో ఉండడం మనం చూస్తూనే ఉంటాం. అయితే పాలిచ్చే తల్లులకు ఎలాంటి పథ్యాలు అవసరం లేదని డాక్టర్లు చెబుతున్నారు. గర్భిణిగా ఉన్న సమయంలో సంపూర్ణ పోషకాలు లభించే పదార్థాలన్నీ ఎలాగైతే తీసుకుంటారో ప్రసవానంతరం కూడా అవే ఆహార నియమాలు పాటించాలని, తద్వారా సిజేరియన్ నొప్పుల నుంచి త్వరగా కోలుకోవచ్చని సలహా ఇస్తున్నారు. అలాగే పాలు ఎక్కువగా ఉత్పత్తి కావడం కోసం ఆకుకూరలు, వెల్లుల్లి, కోడిగుడ్లు, పాలు, పాల పదార్థాలు, మాంసం, ఓట్‌మీల్, సోంపు.. వంటివన్నీ రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం ముఖ్యం. ఇక సిజేరియన్ కారణంగా శరీరం కోల్పోయిన నీటి స్థాయుల్ని తిరిగి భర్తీ చేసుకోవడానికి పాల ఉత్పత్తికి బాలింతలు రోజుకు రెండు నుంచి మూడు లీటర్ల నీరు తాగడం మంచిదట!

# సెప్టెంబర్ 21న 'జర్నీ'

శర్వానంద్, అనన్య, జై, అంజలి ప్రధాన పాత్రల్లో వచ్చిన జర్నీ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎంత పెద్ద విజయాన్ని సాధించిందో అందరికీ తెలుసు. తమిళ్ డబ్బింగ్ మూవీగా తెలుగు ఆడియెన్స్ ముందుకు వచ్చింది. 2011 డిసెంబర్ 16న థియేటర్లలో రిలీజ్ అయి బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. జర్నీ పాటలు అప్పటి కుర్రరాకుని కట్టిపడేశాయి. రెండు ప్రేమ కథలు సమాంతరంగా చూపించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు నాటి మ్యూజికల్ లవ్‌స్టోరీని లక్ష్మీనరసింహా మూవీస్ మళ్లీ తెరపైకి తీసుకొస్తోంది. అసలే టాలీవుడ్‌లో ప్రస్తుతం రీ రిలీజ్‌ల ట్రెండ్ నడుస్తోంది. ఈ



క్రమంలో సెప్టెంబర్ 21న జర్నీ మూవీని రీ రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలో పోస్టర్‌ను కూడా రిలీజ్ చేశారు.దాదాపు పన్నెండేళ్ల తరువాత మళ్లీ ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సుప్రియ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ సినిమా రీ రిలీజ్ కాబోతోంది. ఆల్రెడీ బుకింగ్స్ కూడా ఓపెన్ అయ్యాయి. హార్ట్ టచ్చింగ్ ఎమోషనల్ మూవీ జర్నీ మూవీ తెలుగులో భారీ బ్లాక్ బాస్టర్ అయింది. మరి ఇప్పుడు ఈ సినిమా ఇప్పటి ఆడియెన్స్ ఎలా ఆకట్టుకుంటుందో.. అప్పటి ఆడియెన్స్ ఎంతలా నోస్టాల్జిక్ ఫీలింగ్ ఇస్తుందో చూడాలి. ఆల్రెడీ బుకింగ్స్ జోరందుకున్నాయని బుక్ మై ట్రెండ్ చూస్తే తెలుస్తోంది.

# బాలయ్య బెస్ట్ విశెష్‌తో 'పైలం పిలగా'

'పైలం పిలగా' ఈ వారం సెప్టెంబర్ 20న థియేటర్‌లో సందడి చేయబోతున్న సినిమా. 'పిల్ల పిలగాడు' వెబ్ సిరీస్‌తో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న సాయి తేజ హీరోగా, పుష్ప, పరేషాన్ చిత్రాలతో వెలుగులోకి వచ్చిన పావని కరణం హీరోయిన్‌గా, యాడ్ ఫిలిం మేకర్ ఆనంద్ గుర్రం దర్శకత్వంలో తెరకెక్కింది. మొదటి సింగల్ 'సోడు సోడు' పాటను దర్శకుడు శేఖర్ కమ్ముల రిలీజ్ చేయగా, టీజర్‌ని డైరెక్టర్ హరీష్‌శంకర్, ట్రైలర్‌ను డైరెక్టర్ వెంకటేష్ మహా లాంచ్ చేశారు. మంచి పాటలు, ఎంటర్టైనింగ్ టీజర్, ఎంగేజింగ్ ట్రైల ప్రేక్షకుల దృష్టిలోపడి, సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. ఇటీవల బాలయ్యబాబు ఈ 'పైలం పిలవగా' చిత్ర టీజర్, ట్రైలర్‌ను చూసి మూవీ టీంని ప్రశంసించడం విశేషం. టీజర్ ట్రైలర్‌లోని డైలాగ్స్‌ను ఎంజాయ్ చేస్తూ నటీనటులు, సాంకేతిక వర్గం, షూటింగ్ విశేషాలను అడిగి తెలుసుకున్నారు. నా మొట్ట మొదటి యాడ్ డైరెక్ట్ చేసిన ఆనంద్ గుర్రం మొట్ట మొదటి సినిమా విజయవంతం అవ్వాలని కోరుకుంటున్నా అంటూ మూవీ టీంకి ఆల్ ది బెస్ట్ చెప్పారు. పైసాను ప్రేమించే పిలవాడు, ప్రకృతిని ప్రేమించే పిల్ల, మేఘాల్లో మేడలు కట్టుకోవాలని కలలు కనే మొనగాడు, చెట్టు కింద చిన్న గూడు చాలు అనుకునే అమ్మాయి మధ్య చిగురించిన ప్రేమ ఒకవైపు, ఎక్కడికైనా సరే, ఎంత దూరమైనా సరే వెళ్లి కోట్లు సంపాదించి తన ఊళ్లో కింగ్ అనిపించుకోవాలనే ఆరాటం ఇంకోవైపు, ఈ ఈస్ట్ వెస్ట్ సంఘర్షణని వినోదాత్మకంగా తెలిపే హాస్యభరిత వ్యంగ చిత్రం 'పైలం పిలగా'. హ్యాపీహార్స్ ఫిలిమ్స్ బ్యానర్‌లో మొదటి చిత్రం 'పైలం పిలగా'ను రామకృష్ణ బొద్దుల, ఎస్కే శ్రీనివాస్ సంయుక్తంగా నిర్మించారు. డబ్బింగ్ జానకి, చిత్రం శీను, మిర్చికిరణ్ తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. యశ్వంత్ నాగ్ ఆరు అద్భుతమైన పాటలతో మెలోడియస్ సంగీతాన్ని అందించారు. కెమెరా సందీప్



బద్దుల, ఎడిటింగ్ రవితేజ,శైలేష్ దరేకర్, స్టైలిస్ట్ హారిక పొట్ట, లిరిక్స్ ఆనంద్ గుర్రం, అక్కల చంద్రమౌళి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సంతోష్ ఒడ్నాల పనిచేసిన ఈ చిత్రానికి రవి వాషింగ్టన్, కృష్ణ మసునూరి, విజయ్ గోపు సహ నిర్మాతలు వ్యవహరించారు.

# మార్టిన్' లేటెస్ట్ ట్రైలర్



ధృవ సర్జా టైటిల్ పాత్రలో నటించిన భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం 'మార్టిన్'. ఎ.పి. అర్జున్ దర్శకత్వంలో వాసవీ ఎంటర్‌ప్రైజెస్, ఉదయ్ కె.మెహతా ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై ఉదయ్ కె. మెహతా, సూరజ్ ఉదయ్ మెహతా ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్‌ను నిర్మించారు. రీసెంట్‌గా విడుదలైన మూవీ ట్రైలర్‌కు అమేజింగ్ రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా రిలీజ్ చేసిన ట్రైలర్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఈ ట్రైలర్ చూస్తుంటే ఇండియన్ స్క్రీన్ మీద ఇది వరకెన్నడూ చూడని యాక్షన్ అడ్వెంచర్ చిత్రంగా మార్టిన్ నిలిచేలా ఉంది. ఈ ట్రైలర్ సర్జాలుక్స్, యాక్షన్ సీక్వెన్స్, చివర్లో చెప్పిన డైలాగ్ అన్నీ కూడా గూస్ బంప్స్ తెప్పించేలా ఉన్నాయి. ప్రముఖ నటుడు దర్శకుడు అయిన యాక్షన్‌కింగ్ అర్జున్ ఈ చిత్రానికి కథ అందించటం విశేషం. మెలోడీ బ్రహ్మమణిశర్మ పాటలకు సంగీతాన్ని అందించిన ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ రవి బస్రూర్ బ్యాగ్రౌండ్ స్కోర్‌ను అందించారు. ఈ ట్రైలర్‌లో ఆర్ఆర్‌ను వింటే.. రవి బస్రూర్ ఈ చిత్రాన్ని మరో డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ఎల్‌పి ద్వారా నైజాంలో .. ఏపీ, సీడెడ్‌లో ఎంఎస్ ఫిల్మ్స్ ద్వారా రిలీజ్ కానుంది.

# 'హిట్లర్' ట్రైలర్ రిలీజ్

పలు వైవిధ్యమైన చిత్రాలతో సౌత్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటున్న హీరో విజయ్ ఆంటోనీ తన కొత్త సినిమా 'హిట్లర్'తో తెరపైకి రాబోతున్నాడు. విజయ్ ఆంటోనీతో గతంలో 'విజయ్ రాఘవన్' అనే మూవీని నిర్మించిన చెందూర్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ సంస్థ తమ 7వ ప్రాజెక్ట్‌గా 'హిట్లర్' సినిమాను నిర్మిస్తోంది. డీటీ రాజా, డీఆర్ సంజయ్‌కుమార్ నిర్మాతలు. 'హిట్లర్' సినిమా యాక్షన్ థ్రిల్లర్ కథలో దర్శకుడు ధన రూపొందిస్తున్నారు. 'హిట్లర్' సినిమా ఈ నెల 27న హిందీతో పాటు తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ భాషల్లో గ్రౌండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు సినిమా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. 'హిట్లర్' ట్రైలర్ ఎలా ఉందో చూస్తే- ఈ ప్రపంచంలో నిజమైన పవర్ అన్నది డబ్బు, అధికారం కాదు ఒక మనిషిని నమ్మి అతనికున్న జనమే అనే పవర్ ఫుల్ డైలాగ్‌తో ట్రైలర్ ప్రారంభమవుతుంది. హీరో విజయ్ ఆంటోనీ డిఫరెంట్ గెటప్స్‌లో ఎలాంటి ఆధారాలు దొరక్కుండా ముగ్గురిని కాల్చి చంపేస్తాడు. ఈ తెలివైన క్రిమినల్ కోసం పోలీసులు వేట సాగిస్తుంటారు. యాక్షన్ సీక్వెన్సులతో పాటు తన ప్రేయసితో హీరోకున్న రొమాంటిక్ లవ్‌స్టోరీని ట్రైలర్‌లో ఈ రివీల్ చేశారు. దశాబ్దాలుగా రాజకీయ క్రీడలో ఆరితేరిన ఓ స్వార్థపూరిత నాయకుడి పాత్రలో చరణ్‌రాజ్ కనిపిస్తారు. పొలిటికల్ డ్రామా, యాక్షన్, లవ్అండ్ రొమాంటిక్ ఎలిమెంట్స్‌తో 'హిట్లర్' ట్రైలర్ ఇంప్రెస్ చేస్తోంది. విజయ్ ఆంటోనీ పర్‌ఫార్మెన్స్, రిచ్ ప్రొడక్షన్ వ్యాల్యూస్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్, కెమెరా వర్క్ ట్రైలర్‌కు హైలైట్స్‌గా నిలుస్తున్నాయి. విజయ్ ఆంటోనీ కెరీర్‌లో 'హిట్లర్' మరో వైవిధ్యమైన చిత్రంగా ఉండబోతున్నట్లు ట్రైలర్‌తో తెలుస్తోంది. నటీనటులు: విజయ్‌ఆంటోనీ, రియా సుమన్, గౌతమ్‌వాసుదేవ్ మీనన్ తదితరులు. టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ: నవీన్‌కుమార్.ఐ, సంగీతం: వివేక్, మెర్విన్, ఆర్ట్: సి. ఉదయ్‌కుమార్, ఎడిటింగ్: సంగీతమిజాన్. ఇ, కొరియోగ్రఫీ: బృందా,



లీలావతి, స్టంట్స్: జి.మురళి, కాస్ట్యూమ్: అనుష.జి, పీఆర్వో: జీఎస్‌కే మీడియా, ప్రొడ్యూసర్స్: డీటీ రాజా, డీఆర్ సంజయ్‌కుమార్, రచన, దర్శకత్వం: ధన తదితరులు.

## జాన్వీ కపూర్ నయా లుక్



# ఓదెలా 2 మాస్ మ్యాడ్‌నెస్ బిగెన్స్

వరుస బ్లాక్ బస్టర్ విజయాలతో దూసుకుపోతున్న నేచురల్ స్టార్ నాని మరో హైలీ యాంటిసిపేటెడ్ మూవీకి రెడీ అయ్యారు. ఫస్ట్ కొలాబరేషన్ 'దసరా'తో 100 కోట్లకు పైగా వసూలు చేసిన ఘన విజయం తరువాత నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ కోసం మళ్లీ చేతులు కలిపారు. నాని- ఓదెల2, దరసా ఇంపాక్ట్‌ని 100రెట్లు క్రియేట్‌చేస్తుందనే శ్రీకాంత్ ఓదెల స్టేట్మెంట్‌తో సినిమాపై ఎక్స్‌యిట్మెంట్ మరింతగా పెరిగింది. రీసెంట్‌గా షూట్ చేసిన అనౌన్స్‌మెంట్ వీడియో నుండి బిహైండ్ స్నాప్‌ను షేర్ చేసిన దర్శకుడు, అద్భుతమైన ప్రొడక్ట్‌ని అందించడానికి తన కమ్మిట్మెంట్‌ని చూపించారు.'మార్చి 7, 2023 - నా ఫస్ట్ సినిమా దసరాకి నేను చెప్పిన చివరి 'కట్, షాట్ ఓకే'.సెప్టెంబర్ 18, 2024 - అనౌన్స్‌మెంట్ వీడియో కోసం మళ్లీ 'యాక్షన్' చెప్పాను. 48,470,,400 సెకన్లు గడిచాయి. ప్రతి సెకనును నా నెక్స్ట్ కోసం సిన్సియర్‌గా వున్నాను. నానీ ఓదెల2 అన్న దసరా ప్రభావాన్ని 100 రెట్లు క్రియేట్ చేస్తానని ప్రామిస్ చేస్తున్నాను', అని శ్రీకాంత్ ఓదెలఅన్నారు. నాని తన రెస్పాన్స్‌తో అభిమామానులని అలరించారు ఇతని మ్యాడ్ నెస్ నా జీవితంలోకి తిరిగి వచ్చింది. నాని ఓదెల 2 నానిని ఎక్స్‌ట్రార్డినరీ క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేసారు.



# 'శార్వా 38' అనౌన్స్‌మెంట్

చార్మింగ్ స్టార్ శర్వా వెర్సటైల్ పెర్ఫార్మెన్స్‌తో డిఫరెంట్ స్క్రిప్ట్‌లతో అలరిస్తున్నారు. తన ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ శార్వా 38 కోసం మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లను రూపొందించడంలో పేరుపొందిన బ్లాక్ బస్టర్‌ను మేకర్ సంపత్ నంది తో చేతులు కలిపారు. లక్ష్మీ రాధా మోహన్ సమర్పణలో శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై హై బడ్జెట్‌తో, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ప్రముఖ నిర్మాత కెకె రాధా మోహన్ ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఇది 1960లో ఉత్తర తెలంగాణ, తెలంగాణ - మహారాష్ట్ర సరిహద్దులో రూరల్ బ్యాక్ డ్రాప్‌లో సాగే పల్సేటింగ్ పీరియాడ్ యాక్షన్‌డ్రామా. శార్వా 38 గ్రిప్పింగ్ యాక్షన్, ఎమోషనల్ చార్జ్ సీక్వెన్స్‌లతో ఇంటెన్స్ నెరేటివ్‌గా వుంటుంది. ఇంతకు ముందెన్నడూ చూడని ఎలిమెంట్స్‌తో ఫస్ట్ ఆఫ్ ఇట్స్ కైండ్ మూవీగా వుండబోతోంది. సబ్జెక్ట్ యూనివర్సల్ అప్పీల్ వుండటంతో మేకర్స్ దీనిని పాన్ ఇండియా స్థాయిలో రూపొందిస్తున్నారు. శర్వా,సంపత్ నంది ఇద్దరికీ ఇది మెడిన్‌పాన్ ఇండియా మూవీ. సినిమా కోసం పవర్‌ఫుల్ స్క్రిప్ట్‌ని రెడీ



చేసిన దర్శకుడు, శర్వాను మునుపెన్నడూ చూడని క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేస్తున్నారు. 60ల నాటి క్యారెక్టర్‌ని పోషించేందుకు శర్వా కంప్లీట్‌గా మేకోవర్ అయ్యారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో మంటలు చెలరేగుతున్నట్లు కనిపించడం ఆసక్తికరంగా వుంది. శర్వా 38కి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. సౌందర్‌రాజన్ ఎస్ కెమెరామ్యాన్‌గా పనిచేస్తుండగా, సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించనున్నారు. కిరణ్‌కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్. ఈ మోస్ట్ అవైటెడ్ మూవీకి పని చేసే తారాగణం, ఇతర సాంకేతికనిపుణుల వివరాలు త్వరలో మేకర్స్ తెలియజేస్తారు. శర్వా 38 తెలుగు, తమిళం, కన్నడ మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. నటీనటులు: చార్మింగ్ స్టార్‌శర్వా. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: సంపత్ నంది, నిర్మాత: కేకే రాధామోహన్, బ్యానర్: శ్రీసత్యసాయి ఆర్ట్స్, సమర్పణ: లక్ష్మీ రాధామోహన్, డీవోపీ: సౌందర్ రాజన్ ఎస్, సంగీతం: భీమ్స్ సిసిరోలియా తదితరులు.

# 'మా నాన్న సూపర్ హీరో' నుంచి నాన్న సాంగ్

నవదళపతి సుధీర్‌బాబు అప్ కమింగ్ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మా నాన్న సూపర్ హీరోలో ఎమోషనల్ ఫ్యాక్ట్ రోల్‌లో కనిపించనున్నారు. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సిఎఎమ్ ఎంటర్‌టైనర్‌తో కలిసి వి సెల్యులాయిడ్స్ బ్యానర్‌పై సునీల్ బలుసు నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజైన ఈ మూవీ టీజర్ స్ట్రాంగ్ ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. తాజాగా మేకర్స్ నాన్న సాంగ్‌ని రిలీజ్ చేసి మ్యూజిక్ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. ప్రతి కొడుకు తన తండ్రికి హార్ట్‌ఫుల్‌గా రాసే ప్రేమలేఖ లాంటి అనుభవాన్ని ఇచ్చే ఈ సాంగ్‌లో కొడుకు తన తండ్రి పట్ల ఉన్న ప్రేమ, అభిమానాన్ని అందంగా ప్రజెంట్ చేస్తోంది. తనను పూర్తిగా నెగ్లెట్ చేసినప్పటికీ, అతనితో సమయం గడపడానికి కొడుకు ఆనందపడతాడు. పెళ్లి భోజన సమయంలో సుధీర్‌బాబు తన తండ్రికి నీళ్లు అందజేస్తూ, తన అభిమానాన్ని చూపించడం ఈ సాంగ్‌లో హైలెట్ మూమెంట్‌గా నిలిచింది. జై కృష్ణ అద్భుతమైన నెంబర్‌ని స్కోర్ చేశారు. లక్ష్మీ ప్రియాంక లిరిక్స్ భావోద్వేగాలను ఇంటెన్స్‌గా ప్రజెంట్ చేస్తోంది. నజీరుద్దీన్ వోకల్స్ డెప్త్‌ని యాడ్ చేశాయి. రాజుసుందరం కొరియోగ్రఫీ ఇంపాక్ట్‌ఫుల్‌గా వుంది. సుధీర్ బాబు కూల్‌గా కనిపించారు. సాయాజీ షిండే ఎరోగెంట్ ఫాదర్‌గా తన నేచర్ చూపించారు. నాన్న సాంగ్ విజువల్స్ హత్తుకునేలా ఉన్నాయి, ఈ సాంగ్ తండ్రి కొడుకు బాండింగ్‌కి మెమరబుల్ ట్రిబ్యూట్‌లా వుంది. ఆర్ణ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీ సాయిచంద్, రాజు సుందరం, శశాంక్, ఆమని అన్నీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి సమీర్ కళ్యాణి సినిమాటోగ్రాఫర్ కాగా, అనిల్‌కుమార్ పి ఎడిటర్, ఝూన్సీ గోజాల ప్రొడక్షన్ డిజైనర్. మహేశ్వర్ రెడ్డి గోజాల క్రియేటివ్ ప్రొడ్యూసర్. ఎమ్‌విఎస్ భరద్వాజ్, శ్రవణ్ మాదాల, అభిలాష్‌రెడ్డి కంకర ఈ చిత్రాన్ని కోరైటర్స్. మా నాన్న సూపర్ హీరో అక్టోబర్ 11న గ్రాండ్‌గా విడుదల కానుంది. తారాగణం: సుధీర్ బాబు, ఆర్ణ, సాయి



చంద్, సాయాజీ షిండే, రాజు సుందరం,శశాంక్, ఆమని, అన్నీ. సాంకేతికసిబ్బంది: బ్యానర్: వి సెల్యులాయిడ్స్, అసోసియేషన్ విత్: సిఎమ్ ఎంటర్‌టైన్‌మెంట్, దర్శకత్వం: అభిలాష్‌రెడ్డి కంకర, నిర్మాత: సునీల్ బలుసు, డీవోపీ: సమీర్ కళ్యాణి, సంగీతం: జై క్రిష్, ఎడిటర్: అనిల్‌కుమార్ పి, క్రియేటివ్ ప్రొడ్యూసర్: మహేశ్వర్ రెడ్డి గోజాల, ప్రొడక్షన్ డిజైనర్: ఝూన్సీ గోజాలా, కాస్ట్యూమ్ డిజైనర్: రజిని, కొరియోగ్రఫీ: రాజు సుందరం, రైటర్స్: ఎమ్‌విఎస్ భరద్వాజ్, శ్రవణ్‌మాదాల, అభిలాష్ రెడ్డి కంకర, పీఆర్వో: వంశీ - శేఖర్.

# 'ఉత్సవం' సక్సెస్‌మీట్

దిలీప్ ప్రకాశ్, రెజీనా కసాండ్రా లీడ్ రోల్స్‌లో అర్జున్ సాయి రచన, దర్శకత్వం వహించిన హార్ట్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'ఉత్సవం'. హార్న్‌బిల్ పిక్చర్స్‌పై సురేష్‌పాటిల్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ప్రకాష్‌రాజ్, నాజర్, రాజేంద్ర ప్రసాద్, బ్రహ్మానందం కీలకపాత్రలు పోషించారు. సెప్టెంబర్ 13 ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా అందరినీ అలరించి హార్ట్‌ఫుల్ బ్లాక్ బస్టర్ సాధించి సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్ సురభి నాటకరంగం కళాకారులను సత్కరించారు. సక్సెస్ మీట్‌లో హీరో దిలీప్ ప్రకాష్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ముందుగా మీడియాకి థాంక్ యూ. మీడియా చాలా సపోర్ట్ చేసింది. వారి సపోర్ట్ నాకు కాన్ఫిడెన్స్ ఇచ్చింది. సినిమా చాలా మంచి రివ్యూస్ ఇచ్చారు. మొన్న కావలి, సూలురు పేట సెంటర్స్‌లో సినిమా హౌస్‌ఫుల్ అయ్యింది. అన్ని చోట్ల నుంచి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. రేపటి నుంచి సక్సెస్ టూర్ చేస్తున్నాం. మంచి సినిమా ఇది. తప్పకుండా మీ అందరి సపోర్ట్ కావాలి అన్నారు. యాక్టర్ అలీ మాట్లాడుతూ, నాటకరంగం నుంచి వచ్చిన నటులు ఎంతో మంది పరిశ్రమలో ఎదిగారు. సురభి నాటకరంగం వారికి ప్రత్యేక ధన్యవాదాలు. నాటకం చాలా గొప్పది. ఈ పాయింట్‌ని తీసుకొని ఉత్సవం చేయడం చాలా ఆనందంగా వుంది. చాలామంది నటీనటులతో కలిసి పనిచేయడం మంచి అనుభూతి ఇచ్చింది. ఇలాంటి మంచి సినిమా ప్రేక్షకులు ప్రోత్సహించాలి. సినిమాని ఇంకా పెద్ద సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నాను అన్నారు.

డైరెక్టర్ అర్జున్‌సాయి మాట్లాడుతూ, అన్ని కళల్లో నాటకం గొప్ప కళ. అలాంటి నాటకాన్ని బ్యాక్ డ్రాప్ తీసుకొని నా మొదటి సినిమా చేయడం గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. ఇందులో మంచి లవ్ స్టోరీ వుంది. ఫ్యామిలీ డ్రామా వుంది. ప్రకాష్ రాజ్, నాజర్, రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం లాంటి గొప్ప నటులు వున్నారు. ఈ సినిమా చూసిన వారంతా మంచి సినిమా గొప్ప ప్రయత్నం అని అభినందిస్తున్నారు. ఈ సినిమా థియేటర్స్‌లో చూసి మంచి అనుభూతిని పొందుతారని కోరుకుంటున్నాను అన్నారు. నిర్మాత సురేష్ పాటిల్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. అర్జున్ సాయి చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. ఇందులో లవ్‌స్టోరీ వుంది ఫ్యామిలీ వుంది. పెద్ద కళాకారులు వున్నారు. సినిమాకి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రేక్షకుల సపోర్ట్ వుంటే మరిన్ని సినిమాలు చేస్తాను. తప్పకుండా అందరూ సినిమా చూసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను.రైటర్ రమణ గోపిశెట్టి మాట్లాడుతూ, ఉత్సవం సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. చాలా అభినందనలు. కళని అభిమానించే అందరినీ సినిమా నచ్చింది. ఇందులో అద్భుతమైన లవ్‌స్టోరీ వుంది. దర్శకుడు హార్ట్‌ఫుల్‌గా సినిమా తీశారు. సినిమా హార్ట్‌ఫుల్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. మాటల రచయితగా నాకు మంచి పేరు వచ్చింది. ఈ సినిమా అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్‌యూ అన్నారు. యాక్టర్ వెంకట గిరిధర్ మాట్లాడుతూ, నాటకాన్నిబ్రతికించాలనే గొప్ప ఉద్దేశంతో దర్శకుడు ఈ సినిమా చేశారు. నాటకం సినిమాకి అమ్మలాంటిది. దర్శకుడు అద్భుతంగా ఈ సినిమా తీశారు. నిర్మాత చాలా సపోర్ట్ చేశారు. దిలీప్‌తన తొలి సినిమాకి ఇలాంటి నేపథ్యం ఎంచుకోవడం అభినందనీయం. మీ అందరూ సినిమాని సపోర్ట్ చేయాలి అని కోరారు. యాక్టర్ అభినయ కృష్ణ మాట్లాడుతూ, ఉత్సవం సినిమా చాలా మంచి పేరు వస్తోంది. నిజంగా ఉత్సవంలావుంది. మాన్‌కల్చర్, నాటకంగురించి చాలా అద్భుతంగా చూపించారు.



# 'జెకె' పరిస్థితులకు ఆమూడు పార్టీలే కారణం

## పిడిపి, ఎన్సీ, కాంగ్రెస్‌పై ప్రధానిమోడీ ధ్వజం



**శ్రీనగర్, సెప్టెంబరు 19:** జమ్ముకాశ్మీర్‌లో మొదటివిడత జరిగిన పోలింగ్ సరళిని పరిశీలిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరిగిందని స్పష్టం అయిందని ప్రధానిమోడీ అన్నారు. ముఖ్యంగా కాశ్మీరీయువత తమ ఓటుతోనే మార్పులు వస్తాయని విశ్వసిస్తున్నాయని, యువత సాధికారతవైపు పయనిస్తున్నారని అన్నారు. రెండోవిడత ఎన్నికల ప్రచారంలో భాగంగా కాశ్మీర్‌లోయలో ఆయన ఎన్నికల ర్యాలీల్లో పాల్గొని ప్రసంగించారు. రెండు అతిపెద్ద వంశపారంపర్య పార్టీలు జమ్ముకాశ్మీర్ అభివృద్ధిని విస్మరించాయన్నారు. దశాబ్దాలుగా ఉగ్రవాదం, మైనార్టీలకు అన్యాయంచేసాయని, కాశ్మీరీపండిట్లు, సిక్కులుకుకూడా కాశ్మీర్ లోయలోభద్రత లేకుండాచేసారని అన్నారు. శ్రీనగర్‌లోని షేర్ ఇ కాశ్మీర్ స్టేడియంలో జరిగిన బహిరంగసభలో మాట్లాడిన మోడీ బిజెపి జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదా ఇస్తామని స్పష్టంచేసారు. పార్లమెంటులోనే తాము హామీ ఇచ్చామని, ఈకేంద్రపాలితప్రాంతానికి రాష్ట్రహోదా ఇస్తామని చెప్పారు. ఇక్కడి రైతులకు సాలీనా పదివేల రూపాయల ఆర్థికసాయం, ప్రతికుటంబంలోని మహిళకు సాలీనా 18 వేల సాయం అందిస్తామని, ఆరోగ్యబీమాను ప్రస్తుతం ఉన్న ఐదు లక్షలనుంచి ఏడు లక్షలరూపాయలు పెంచుతున్నామని చెప్పారు. కాశ్మీర్ స్వరాజ్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్; ఎన్సీ, పిడిపిలు తమ స్వార్థానికి వినియోగించుకున్నాయని వెల్లడించారు. 1980 దశకాల్లో జమ్ముకాశ్మీర్‌ను తమ సొంత ఖిల్లాగా వాడుకున్నారని ఎద్దేవా చేసారు. వారువారి కుటుంబాలుతప్ప మరెవ్వరూ ముందు కురాకూడదన్న ధోరణిలో పాలన సాగించారని, పంచాయతీ, డిడిసి, బిడిసి ఎన్నికలు ఎందుకు నిలిపివేసారని ఆయన ప్రశ్నించారు.

కొత్తముఖాలు వస్తే తమ కుటుంబపాలనను ప్రశ్నిస్తాయనే ఎన్నికలు నిలిపివేసారన్నారు. ఈపార్టీల పాలనలో యువతకు ప్రజాస్వామ్యంపై నమ్మకం పోయిందని, ప్రస్తుతం పరిస్థితుల్లో మార్పువస్తున్నదని, యువత విచక్షణ పాటిస్తున్నదని అన్నారు. అంతకుముందు జరిగిన ఎన్నికలనే చూస్తే పరిస్థితులు తెలుస్తాయని, సాయంత్రం ఆరుగంటలకే ప్రచారం నిలిపివేసేవారని, ఇంటింటిప్రచారం అనేది అసాధ్యంగా మారేదన్నారు. ప్రస్తుతం రాత్రివేళల్లో కూడా ఎన్నికల ప్రచారం జరుగుతున్నదన్నారు. కాశ్మీరీ పండిట్‌లను ఈమూడు పార్టీలునాశనం చేసాయని, సిక్కులకు తీవ్ర అన్యాయం చేసారని ఆరోపించారు. పండిట్లపై జరిగిన నేరాలు ఘోరాలకు ఈమూడు పార్టీలే బాధ్యులని మోడీ ఆరోపించారు. ఇకపై జమ్ముకాశ్మీర్‌యువతకు అన్యాయం అనేది ఉండదని, మోడీ ప్రభుత్వంలో వారంతా స్వయంసమృద్ధిని సాధిస్తారన్నారు. కాశ్మీరీ సోదరులు నేడు ప్రధానమంత్రిని స్వాగతిస్తున్నారని అందుకు తాను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెపుతున్నానన్నారు.

జమ్మూకశ్మీర్ ఎన్నికలకు కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీల మ్యానిఫెస్టో చూసి పాకిస్థాన్ సంబరాలు చేసుకుంటోందని ప్రధాని మోడీ అన్నారు. కశ్మీర్‌లో పాకిస్థాన్ అజెండాను ఎట్టి పరిస్థితుల్లో అమలు కానివ్వబోమని తెలిపారు. రెండో విడత ఎన్నికల ప్రచారం నేపథ్యంలో ప్రధాని మోడీ కాట్రాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మోడీ ప్రసంగించారు. జమ్మూకశ్మీర్‌లోని మూడు పార్టీల వారసత్వ రాజకీయాలకు ముగింపు పలికేందుకు బిజెపికి ఓటు వేయాలని ప్రధాని నరేంద్ర మోడీ ఓటర్లకు విజప్తి చేశారు. జమ్మూకశ్మీర్ భవిష్యత్తు కోసమే ఈ ఎన్నికలు జరుగుతున్నాయన్న ప్రధాని. కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జమ్మూకశ్మీర్‌పై ఎప్పుడూ ఆ పార్టీ వివక్ష చూపుతూనే ఉందని ఆరోపించారు. కాంగ్రెస్, ఎన్‌సిలు పాకిస్థాన్‌కు నదీ జలాలు వెళ్లేలా చేస్తే తాము ఆనకట్టలు కట్టామన్నారు. కొన్నేళ్లుగా కొన్నేళ్లుగా జమ్మూని కాంగ్రెస్, ఎన్‌సి, పిడిపి విస్మరిస్తే తమ ప్రభుత్వం బహుళ రంగాల్లో అభివృద్ధి చేస్తోందన్నారు. కాంగ్రెస్, ఎన్‌సిల మేనిఫెస్టోకు పాకిస్థాన్ రక్షణ మంత్రి మద్దతుతెలిపారని ఆపార్టీలుపాకిస్థాన్ అజెండాను అమలు చేస్తున్నాయంటూ ప్రధాని ఫైర్ అయ్యారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత వేర్పాటు వాదం, ఉగ్రవాదం క్షీణించాయని, వాటిని ఇంకా పూర్తిగా నిర్మూలిస్తామన్నారు. ఈ భూమ్మీద ఏ శక్తి ఆర్టికల్ 370ని వెనక్కి తీసుకురాలేదని స్పష్టం చేశారు. జమ్మూకశ్మీర్‌ను మళ్లీ రాష్ట్రంగా మారుస్తామని, ఈ విషయాన్ని పార్లమెంటులో ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. కాశ్మీర్‌లోయలోని 47 స్థానాల్లో 19 సీట్లలో బిజెపి పోటీచేస్తోంది. అంతేకాకుండా కొందరు చిన్నపార్టీల అభ్యర్థులు, స్వతంత్రులను కూడా బలపరుస్తోంది. ముస్లింమెజార్టీ కాశ్మీర్‌లో 47 స్థానాలున్నాయి. రెండో విడత ఎన్నికలు పోలింగ్ ఈనెల 25వతేదీ జరుగుతుంది. మూడో విడత అక్టోబరు ఒకటవ తేదీ జరగనుండగా ఓట్లలెక్కింపు వచ్చేనెల 8వ తేదీ జరుగుతుంది.

### రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో భారత్ తూటాల వినియోగం

#### మేం విక్రయించలేదు : విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్

**కీవ్, సెప్టెంబరు 19:** చర్చల ద్వారా విభేదాలు పరిష్కరించుకోవాలంటూ రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయంలో స్వతంత్ర వైఖరి ప్రదర్శిస్తోన్న భారత్ గురించి ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. ఒకపక్క రష్యా అభ్యంతరం చెపుతున్నప్పటికీ.. మన దేశానికి చెందిన ఆర్టిలరీ షెల్స్ (శతఘ్ని తూటాలు) ఉక్రెయిన్ వినియోగిస్తోందని తాజాగా అంతర్జాతీయ మీడియా కథనం వెల్లడించింది. భారత్‌కు చెందిన ఆయుధాల తయారీ సంస్థలు అమ్మిన షెల్స్‌ను ఐరోపా కస్టమర్లు ఉక్రెయిన్‌కు దారిమళ్లించారని దాని సారాంశం. ఆ వాణిజ్య కార్యకలాపాలను అడ్డుకునేందుకు ఢిల్లీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని సంబంధిత వర్గాలను ఉటంకించింది. యేడాదికాలంగా ఈ వాణిజ్యం జరుగుతోందని ఆ వర్గాలు పేర్కొన్నాయి.

ఈ యేడాది జులైలో రష్యా, భారత్ విదేశాంగ మంత్రుల మధ్య జరిగిన భేటీలో ఈ అంశం చర్చకు వచ్చినట్లు సమాచారం. ఈ వినియోగానికి సంబంధించి అడిగిన ప్రశ్నలకు రెండు దేశాలకు చెందిన విదేశీ, రక్షణ మంత్రిత్వ శాఖల నుంచి ఎలాంటి బదులు రాలేదు. అయితే ఈ జనవరిలో మన విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాతో మాటాడుతూ.. ఉక్రెయిన్‌కు భారత్ ఎలాంటి ఆయుధాలు విక్రయించడం లేదని, సరఫరా చేయడం లేదని స్పష్టం చేశారు. ఆ వర్గాల ప్రకారం.. ఉక్రెయిన్ ఉపయోగించే మందుగుండు సామగ్రిలో ఢిల్లీ వాటా చాలా తక్కువ అని, యుద్ధం ప్రారంభమైన దగ్గర నుంచి ఆ దేశం దిగుమతి చేసుకున్న ఆయుధాల్లో ఆ షెల్స్ వాటా ఒక శాతం కంటే తక్కువ అని తెలుస్తోంది. అయితే వాటిని ఐరోపా కస్టమర్లు విరాళంగా ఇచ్చారా..? వాణిజ్యంలో భాగంగా చేతులు మారాయా..? అని తెలియాల్సి ఉంది. ఈ పరిణామాలను మన ప్రభుత్వం పరిశీలించిందని, అయితే ఆ సరఫరాను అడ్డుకునేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని భారత అధికారి ఒకరు వెల్లడించారని ఆ కథనం పేర్కొంది.

### పాక్ అజెండాను కాశ్మీర్‌లో అమలు కానివ్వం

#### ప్రధాని నరేంద్ర మోడీ

**జమ్మూకశ్మీర్, సెప్టెంబర్ 19:** జమ్మూకశ్మీర్ ఎన్నికలకు కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీల మేనిఫెస్టో చూసి పాకిస్థాన్ సంబరాలు చేసుకుంటోందని ప్రధాని మోడీ అన్నారు. కశ్మీర్‌లో పాకిస్థాన్ అజెండాను ఎట్టిపరిస్థితుల్లో అమలు కానివ్వబోమని తెలిపారు. రెండో విడత ఎన్నికల ప్రచారం నేపథ్యంలో గురువారం ప్రధాని మోడీ కాట్రాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మోడీ ప్రసంగించారు. జమ్మూకశ్మీర్‌లోని మూడు పార్టీల వారసత్వ రాజకీయాలకు ముగింపు పలికేందుకు బిజెపికి ఓటు వేయాలని ప్రధాని నరేంద్ర మోడీ ఓటర్లకు విజప్తి చేశారు. జమ్మూకశ్మీర్ భవిష్యత్తు కోసమే ఈ ఎన్నికలు జరుగుతున్నాయన్న ప్రధాని.

కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జమ్మూకశ్మీర్‌పై ఎప్పుడూ ఆ పార్టీ వివక్ష చూపుతూనే ఉందని ఆరోపించారు. కాంగ్రెస్, ఎన్‌సిలు పాకిస్థాన్‌కు నదీ జలాలు వెళ్లేలా చేస్తే తాము ఆనకట్టలు కట్టామన్నారు. కొన్నేళ్లుగా కొన్నేళ్లుగా జమ్మూని కాంగ్రెస్, ఎన్‌సి, పిడిపి విస్మరిస్తే తమ ప్రభుత్వం బహుళ రంగాల్లో అభివృద్ధి చేస్తోందన్నారు. కాంగ్రెస్, ఎన్‌సిల మేనిఫెస్టోకు పాకిస్థాన్ రక్షణ మంత్రి మద్దతు తెలిపారని ఆ పార్టీలు పాకిస్థాన్ అజెండాను అమలు చేస్తున్నాయంటూ ప్రధాని ఫైర్ అయ్యారు. ఆర్టికల్ 370 రద్దుతర్వాత వేర్పాటు వాదం, ఉగ్రవాదం క్షీణించాయని, వాటిని ఇంకా పూర్తిగా నిర్మూలిస్తామన్నారు.

# వక్ఫ్ సవరణబిల్లుపై జెపిసి తొలిభేటీ!




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:** వక్ఫ్ చట్టాల సవరణబిల్లు 2024పై జాయింట్‌పార్లమెంటరీ కమిటీ తొలిసారి సమీక్షకు సమావేశం అయింది. అంతకుముందు బుధవారం జరగాల్సిన సమావేశం వాయిదాపడింది.కొందరుసభ్యుల అభ్యర్థన మేరకు సమావేశం వాయిదావేస్తున్నట్లు ప్రకటించిన జెపిసి ఛైర్‌పర్సన్ బిజెపి ఎంపి జగదాంబిక పాల్ తెలిపారు. ఈ సమావేశంలో మైనార్టీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రతినిధులకు వక్ఫ్ సవరణబిల్లు 2024పై కమిటీ మౌఖిక అభిప్రాయాలను స్వీకరించింది. పాట్నాలోని చాణక్య నేషనల్ లా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఫైజాన్ ముస్తఫా, పస్మండ ముస్లిం మహజ్, ఆలిండియా ముస్లిం పర్సనల్ లాబోర్డుతో సహా వివిధ నిపుణుల అభిప్రాయాలను స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది వీరితోపాటు ఆలిండియా సజ్జదన్షిన్ కౌన్సిల్ అజ్మీర్, ముస్లిం రాష్ట్రీయమంచ్‌ఢిల్లీ, భారత్‌ఫస్ట్, ఢిల్లీ వంటి సంస్థలనుంచి కూడా జెపిసికి సూచనలు అందుతున్నాయి. వక్ఫ్‌ఆస్తుల నిర్వహణ రక్షణ దుర్వినియోగాన్ని పరిష్కరించేందుకే సవరణ బిల్లును లక్ష్యంగా తెచ్చామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించిన సంగతి తెలిసిందే.

జెపిసి సమావేశం తర్వాత రానున్న రోజుల్లో పార్లమెంటులో ఆమోదిస్తామన్నారు గత జెపిసి సమావేశంలో భారత పురావస్తుశాఖ సీనియర్ అధికారులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఇదికాకుండా జకాత్‌ఫౌండేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ వక్ఫ్‌బోర్డు వంటి అనేకమంది ప్రతినిధులు కూడా వక్ఫ్‌సవరణ బిల్లుపై తమ అభిప్రాయాలు సూచనలను సమర్పించారు. ఈ బిల్లు సవరణకు సంబంధించి జెపిసికి సుమారు 84 లక్షలకుపైగా సూచనలు అందాయి. ఈ సూచనలు ఇమెయిల్‌ద్వారానే వచ్చాయి. ఇది కాకుండా 70 బాక్సుల లిఖితపూర్వక సూచనలు వచ్చాయి. సూచనలగడువు ఇప్పటికే ముగిసింది. పాట్నా లాకళాశాల ఛాన్సలర్‌ను సమావేశానికి పిలిచారు. కమిటీ తుపరి సమావేశం 26నుంచి అక్టోబరు ఒకటవ తేదీవరకూ వివిధ నగరాల్లో జరుగుతుంది. జెపిసి దేశంలోని వివిధ నగరాలు సందర్శించి సూచనలు తీసుకుంటుంది. జెపిసి ముంబై, హైదరాబాద్, చెన్నై,బెంగళూరు, అహ్మదాబాద్‌సహా పలు నగరాలను జెపిసి సందర్శించనుంది. వక్ఫ్‌బోర్డు అధికారాలకు సంబంధించి వక్ఫ్‌సవరణ బిల్లును కేంద్రప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. ఆ తర్వాత జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపించారు. మరోవైపు వక్ఫ్‌బిల్లులో చాలా లోపాలున్నాయి. ముస్లిం సమాజానికి నష్టం వాటిల్లుతున్నదని ఆయన వర్గాలుచెపుతున్నాయి. ప్రభుత్వం ఈబిల్లును ఉపసంహరించుకోవాలని ముస్లింసమాజం మనోభావాలను గౌరవించాలని కోరుతున్నారు.

# పేజర్ల పేలుళ్లవెనుక ఇజ్రాయెల్ వ్యూహం!



**టెల్‌అవీవ్, సెప్టెంబరు 19:** లెబనాన్‌లో హెజ్‌బొల్లా పేజర్ల పేలుళ్ల వెనక ఇజ్రాయెల్ ఎంతలా పనిచేసిందో నెమ్మదిగా వెలుగులోకి వస్తోంది. తాజాగా ముగ్గురు అమెరికా అధికారులు న్యూయార్క్‌టైమ్స్‌తో మాట్లాడుతూ చాలా లోతుగా టెల్‌అవీవ్ ప్లాన్ వివరించారు. ఇజ్రాయెల్ టెక్నాలజీ గురించి తెలిసిన హెజ్‌బొల్లా చీఫ్ నస్రుల్లా మొదటి నుంచి మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటూ వచ్చారు. లొకేషన్లు, ఇతర సమాచారం లీక్ కాకుండా పేజర్లను వాడేవారు. ఈ విషయం ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ ఎప్పుడో గుర్తించింది. ఎందుకైనా మంచిదని హంగేరీలోని బుడాపెస్ట్ కేంద్రంగా పేజర్లతయారీ షెల్ కంపెనీ ఏర్పాటు చేసింది. అదే బిఎసి కన్సల్టింగ్.

బిఎసి సంస్థ అంతర్జాతీయంగా కమ్యూనికేషన్ల సరఫరాదారు వలే కనిపించేలా కార్యకలాపాలను మొదలుపెట్టింది. దీంతోపాటు పేజర్ల తయారీ దారులను కవర్ చేసుకొనేలా.. మరో రెండు షెల్ కంపెనీలను ఇజ్రాయెల్ ఏర్పాటు చేసింది. ఆ తర్వాత తైవాన్‌కు గోల్డ్ అపోలో బ్రాండ్‌ను వినియోగించుకొని పేజర్ల విక్రయానికి ఒప్పందం చేసుకొంది. సాధారణ వినియోగదారులకు మామూలు పేజర్లను విక్రయించింది. కానీ, 2022లో తొలిసారి స్వల్పసంఖ్యలో హెజ్‌బొల్లాకు కూడా తమ పేజర్లను విక్రియించింది. మరోవైపు ఫోన్ల లొకేషన్ల ఆధారంగా.. హెజ్‌బొల్లా సభ్యులను గుర్తించి.. దాడులు చేయడాన్ని ఇజ్రాయెల్ పరిపాటిగా మార్చింది. దీంతో ఈ యేడాది మొదట్లో హెజ్‌బొల్లా చీఫ్ నస్రుల్లా బహిరంగంగా టెలివిజన్‌లో మాట్లాడుతూ.. 'మీ చేతుల్లో.. మీ భార్యలు, పిల్లల చేతుల్లో ఫోన్లే ప్రధాన ఏజెంట్లు. ఓ ఐరన్ బాక్స్‌లో పెట్టి తాళం వేసి పాతిపెట్టండి' అని పిలుపునిచ్చారు. హెజ్‌బొల్లా కార్యకలాపాల వివరాలను ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ ఫోన్లలో కమ్యూనికేట్ చేయొద్దని.. సంస్థ సభ్యులు ఎప్పుడూ పేజర్లను తమ వద్ద ఉంచుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ఇలాంటి అవకాశం కోసమే కాచుకొని ఉన్న ఇజ్రాయెల్ షెల్ కంపెనీ బిఎసి ఒక్కసారిగా 'ప్రత్యేక'శ్రేణి పేజర్ల తయారీని వేగవంతం చేసింది. బ్యాటరీల వద్ద పిఇటిఎన్ అనే పేలుడు పదార్థాన్ని ఉంచి తయారుచేసింది. యుద్ధం వేళ కావడంతో తమ సైనికులు ఎటువెళ్లాలి అనే ఆదేశాలు పేజర్లలోనే వెళ్లేవి. ఈ యేడాది ఎండాకాలంలో లెబనాన్‌లో భారీ సంఖ్యలో పేజర్లు వచ్చాయి. వేలకొద్దీ ఫైటర్లకు వీటిని అందించారు. చివరికి అవే లెబనాన్‌లో తీవ్ర కలకలం సృష్టించి.. హెజ్‌బొల్లా కమ్యూనికేషన్ వ్యవస్థను దెబ్బతీశాయి.

# కాంగ్రెస్ కాపీ పేస్ట్ పార్టీ..

## ఖర్గే లేఖకు నడ్డా కౌంటర్



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:** దేశంలోని ప్రధాన పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ అధ్యక్షుడు లేఖాస్త్రాలు సంధించుకున్నారు. తమ అగ్రనేత రాహుల్‌గాంధీపై కమలం పార్టీ నేతలు అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇటీవల ప్రధాని మోడీకి లేఖ రాశారు. దీనికి గురువారం బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా కౌంటర్ ఇచ్చారు. రాహుల్‌గాంధీని లక్ష్యంగా చేసుకుని బిజెపి నేతలు అత్యంత అభ్యంతరకర, హింసాత్మక ప్రకటనలు చేస్తున్నారని, వారిని క్రమశిక్షణలో పెట్టాలని కోరుతూ ఖర్గే లేఖ రాశారు. అందుకు నడ్డా బదులిస్తూ రాహుల్‌ను ఫెయిల్డ్ ప్రొడక్ట్ అని తీవ్ర వ్యాఖ్య చేశారు. ఆ ప్రొడక్ట్‌ను మార్కెట్‌లో విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ మెరుగులు దిద్దే ప్రయత్నం చేస్తోందని ఎద్దేవా చేశారు. రాహుల్ ఒత్తిడి కారణంగా కాంగ్రెస్ కాపీ పేస్ట్ పార్టీలా మారిందని విమర్శించారు. మోడీజీపై రాహుల్‌గాంధీ తల్లి సోనియాగాంధీ అవమానకర వ్యాఖ్యలు చేయలేదా? వాటికి మీరు ప్రచారం కల్పించలేదా? అప్పుడు కాంగ్రెస్ పార్టీ రాజకీయ నైతికతను మర్చిపోయిందా? మీ నేతలు మోడీని వివిధ పేర్లతో పిలవడమే కాకుండా, ఆయన తల్లిదండ్రుల్ని అవమానించారు అని ఆ లేఖలో పేర్కొన్నారు. రాహుల్ విదేశాలకు వెళ్లినప్పుడు రిజర్వేషన్ల రద్దు గురించి మాట్లాడారని గుర్తుచేశారు. భారత ప్రజాస్వామ్యాన్ని అత్యంత అవమానానికి గురిచేసింది కాంగ్రెస్సే. ఆ పార్టీ ఎమర్జెన్సీ విధించింది.

రాజ్యాంగ సంస్థల పరువుకు భంగం కలిగించడమే కాకుండా, వాటిని బలహీన పరిచింది అని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదిలా ఉంటే ఇటీవల రాహుల్‌గాంధీపై శివసేన ఎమ్మెల్యే సంజయ్‌గైక్వాడ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. భారత్‌లో రిజర్వేషన్ల వ్యవస్థను తొలగించాలనే ఆలోచనలో ఉన్నట్లు విదేశీ పర్యటనలో ఉండగా రాహుల్ రిజర్వేషన్ల వ్యవస్థను తొలగించాలనే ఆలోచనలో ఉన్నట్లు విదేశీ పర్యటనలో ఉండగా రాహుల్ వ్యాఖ్యానించారని, దీన్నిబట్టి కాంగ్రెస్ అసలు రూపం బయటపడిందని గైక్వాడ్ విమర్శించారు. రాహుల్ వ్యాఖ్యలు ప్రజలకు దోహం చేసేలా ఉన్నాయి.

ఓ వైపు మరాఠాలు, ధంగార్లు, ఒబిసిలు రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తుంటే దాని ఫలితాలు పొందకముందే వాటిని రద్దు చేసేందుకు కాంగ్రెస్ చూస్తోంది. బిజెపి అధికారంలోకి వస్తే రాజానయంగాన్ని మారుస్తుందంటూ విషప్రచారం చేస్తున్నకాంగ్రెస్ ఇప్పుడు భారత్‌ను 400 ఏళ్ల వెనక్కి తీసుకెళ్లేందుకు ప్రణాళికలు రచిస్తోంది అని ఆయన దుయ్యబట్టారు. రాహుల్ నాలుకను ఎవరైనా కోస్తే వారికి రూ.11 లక్షల రివార్డు అందిస్తామంటూ హద్దు దాటి విమర్శించారు. దీనిపై కాంగ్రెస్ మండిపడింది. మనసంతా ద్వేషం నిండిన సేవకులే అటువంటి వ్యాఖ్యలు చేస్తారని, వారే నిజమైన ఉగ్రవాదులని అభివర్ణించింది.




గురువారం హర్యానాలో బిజెపి మేనిఫెస్టోను విడుదల చేస్తున్న బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా

# 36 ప్రధాన కులాలకు ప్రత్యేక అభివృద్ధి బోర్డులు

## మహిళలకు నెలవారీ 2100 ఆర్థికసాయం

### హర్యానాలో బిజెపి ఎన్నికల మేనిఫెస్టో విడుదలచేసిన నడ్డా

**గురుగ్రామ్, సెప్టెంబరు 19:** హర్యానా అసెంబ్లీ ఎన్నికలకోసం బిజెపి తన మేనిఫెస్టోను గురువారం విడుదలచేసింది. రాష్ట్రంలోని ఆధిపత్యంలో ఉన్న 36 సామాజిక వర్గాలకు ప్రత్యేక అభివృద్ధిబోర్డులు ఏర్పాటుచేస్తామని, ప్రతి జిల్లాలోను ఒలింపిక్‌క్రీడల నర్సరీలు ఉంటాయని, ప్రభుత్వరంగంలోని అన్ని ఆసుపత్రుల్లో డయాలసిస్ సెంటర్లు ఏర్పాటుచేసి రోగులకు ఉచితవైద్యం అందిస్తామని చెప్పారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా రోహతక్‌లో బిజెపి మేనిఫెస్టోను విడుదలచేసారు. అగ్నివీర్‌లకు ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు మహిళలకు నెలవారీ 2100 ఆర్థికసాయం అందిస్తామని, కాంగ్రెస్ పార్టీప్రకటించిన మొత్తం కంటే వంద రూపాయలు ఎక్కువ ఇస్తున్నట్లు తెలిపారు. అలాగేముఖ్యమంత్రి నాయబ్‌సింగ్ సైనీ ఇప్పటికే అగ్నివీర్‌లకుపోలీస్; మైనింగ్ గార్డు, ఫారెస్ట్ గార్డు ఉద్యోగాల్లో పదిశాతం రిజర్వేషన్ అమలుచేస్తామని ప్రకటించిన అంశాన్ని ఆయన గుర్తుచేసారు. రూ.500కే గ్యాస్ సిలిండర్లు అందిస్తామని చెప్పిన బిజెపి మొత్తం 20 ఎన్నికల హామీలతో సంకల్పపత్ర విడుదలచేసింది. ముందురోజే కాంగ్రెస్ పార్టీ విడుదలచేసిన మేనిఫెస్టోలో కూడా గ్యాస్ సిలిండర్‌ప్రస్తావనకు తెచ్చింది. పదేళ్లక్రితం హర్యానా ప్రతిష్ట ఎలాంటిదో తెలుసుకోవాలని, సిఫారసులు, లంచాలతోనే ఉద్యోగాలు వచ్చేవని అన్నారు. ఉపాది పేరిట అవినీతివల్లనే ప్రజలు శిక్షించారని, భూకుంభకోణాలకు హర్యానా పెట్టిందిపేరు అని నడ్డా విమర్శించారు. కాంగ్రెస్ నిజమైన మేనిఫెస్టో భూకుంభకోణమని, రైతులు భూములు ఆక్రమించారని, వాటి వర్గీకరణలో కూడా మార్పులుచేసారని కాంగ్రెస్‌పార్టీ, చౌతాలా కుటుంబాలపై ధ్వజమెత్తారు. కేంద్రమంత్రి హర్యానా మాజీ సిఎం మనోహర్‌లాల్‌ఖట్టర్, బిజెపి రాష్ట్రచీఫ్ సతీష్ పూనియా రాష్ట్ర ఎన్నికల ఇన్‌ఛార్జి ధర్మేంద్రప్రధాన్ ఇతర ముఖ్యనాయకులందరూ మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. బిజెపి పాలనలో హర్యానా ఎంతో అభివృద్ధి సాధించిందని, ఎగుమతులు పదేళ్లలో 68 వేలకోట్లనుంచి 2.5 లక్షలకోట్లకు పెరిగాయన్నారు. వైద్యకళాశాలలు నేడు 15కి పెరిగాయని, సీట్లుకూడా 700నుంచి 2000కు పెంచామన్నారు. కేవలం 500 గ్రామాలకు మాత్రమే నిరంతర విద్యుత్ ఉంటే అదికాస్తా ఇపుడు 5800 గ్రామాలకు పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరాచేస్తున్నట్లు తెలిపారు. హర్యానా బిజెపి చీఫ్ మోహన్ బరోలి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటయిన మరుసటిరోజునుంచే మేనిఫెస్టోలోని అంశాలు అమలుకుతెస్తామన్నారు. 2014, 2019 ఎన్నికల్లోని మేనిఫెస్టోలు పూర్తిగా అమలుచేసామన్నారు. ప్రస్తుతం హర్యానాలో వాతావరణం బిజెపికి అనుకూలంగానే ఉందన్నారు. హర్యానా బిజెపి మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్ ఒపి ధన్‌కర్ మాట్లాడుతూ మొత్తం రెండులక్షలమేర సిఫారసులు వచ్చాయని, ప్రతిజిల్లాను సందర్శించామని, అన్నివర్గాలను సంప్రదించినట్లు తెలిపారు.

# కేజ్రీవాల్ కేబినెట్‌లోని వారే మళ్లీ మంత్రులుగా ప్రమాణం

### 21న సిఎంగా అతిశీతోపాటు అందరు మంత్రుల ప్రమాణాలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:** దేశరాజధాని ఢిల్లీ లో కొత్తప్రభుత్వం ఏర్పాటుకు ముఖ్యమంత్రి అభ్యర్థి అయి అతిశి కసరత్తులుచేస్తుఆ్నరు. అరవింద్ కేజ్రీవాల్‌ప్రభుత్వంలోని నలుగురు మంత్రులు యధావిధిగా వారి పోర్టుఫోలియోలతోనే కొనసాగుతారని తెలుస్తోంది. శుక్రవారం ముఖ్యమంత్రిగా అతిశీ మర్లేనా ప్రమాణం చేయనున్నారు. మంత్రులు సౌరభ్ భరద్వాజ్, కైలాస్ గెహ్లోత్, గోపాల్ రాయ్, ఇమ్రాన్ హుస్సేన్‌లు కూడా కొత్త ముఖ్యమంత్రితోపాటే ప్రమాణ స్వీకారాలుచేస్తారు. దళిత నేత ముకేష్ అహ్లావత్ కూడా మంత్రిగా ప్రమాణంచేస్తారు. సుల్తాన్‌పూర్ మాజ్రానుంచి ఆయన ఎమ్మెల్యేగా వచ్చారు. దీనితో అతిషికేబినెట్‌లో ఒక మంత్రిపదవి భర్తీ చేయాల్సి ఉంటుంది. మొత్తం అందరు మంత్రులుకూడా శుక్రవారమే ప్రమాణస్వీకారం చేస్తారు. పార్టీకూడా ఇందుకు సంబంధించి ఒకప్రకటన చేసింది. అతిశి 21వ తేదీ ప్రమాణం చేస్తారని ఆమెతోపాటే ఇతర మంత్రులు కూడా ప్రమాణస్వీకారంచేస్తారని తెలిపింది. 43 ఏళ్ల అతిశి మర్లేనా కల్కాజీ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కీలకపోర్టుఫోలియోలు నిర్వహించి



అటు కేజ్రీవాల్; సిసోడియాలు జైలులో ఉన్నపుడు మొత్తం 14 శాఖలను పర్యవేక్షించారు. కేజ్రీవాల్ తనపై ఎంతో నమ్మకం ఉంచారని అందుకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. కేజ్రీవాల్ మళ్లీ సీఎంచేసేందుకు తాను శక్తివంచనలేకుండా కృషిచేస్తానని స్పష్టంచేసారు. తనలాంటి మహిళా నాయకులకు కేవలం ఆప్‌లాంటి పార్టీల్లోనే న్యాయం జరుగుతుందని, తనపై ఉంచిన అచంచల విశ్వాసాన్ని మరింతగా పెంపొందించుకునేందుకు కృషిచేస్తానని అతిశి మర్లేనా అన్నారు. ముఖ్యమంత్రులుగా షీలా దీక్షిత్, సుష్మస్వరాజ్‌ల తర్వాత మూడో మహిళా ముఖ్యమంత్రిగా అతిశి బాధ్యతలు చేపడుతున్నారు.

# ట్రంప్ ర్యాలీలో పాల్గొన్న వారికి వింత అనారోగ్యం

### అది రసాయన దాడేనా?

**వాషింగ్టన్, సెప్టెంబరు 19:** అమెరికా అధ్యక్ష ఎన్నికల వేళ.. మాజీ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్‌పై ఇటీవల వరుస హత్యాయత్నాలు తీవ్ర కలకలం రేపాయి. వీటిపై ఎఫ్‌బిఐ దర్యాప్తు కొనసాగుతోంది. ఈ పరిణామాల వేళ ట్రంప్ ర్యాలీలో పాల్గొన్న కొందరు మద్దతుదారులు వింత అనారోగ్యానికి గురవడం చర్చనీయాంశమైంది. దాదాపు 20 మందికి కంటి, చర్మ సంబంధిత సమస్యలు తలెత్తినట్లు తెలుస్తోంది. దీంతో రసాయన దాడి జరిగి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో భాగంగా ట్రంప్ గత వారం అరిజోనాలోని టక్సన్ ప్రాంతంలో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున మద్దతుదారులు హాజరయ్యారు. అయితే, ర్యాలీ పూర్తయి ఇంటికి వెళ్లిన తర్వాత కొంతమంది అనారోగ్యానికి గురైనట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ముఖ్యంగా వేదికపై ట్రంప్ వెనుక వైపు కూర్చున్న వారికి.. కొన్ని గంటల తర్వాత అనేక ఆరోగ్యపరమైన సమస్యలు ఎదురయ్యాయట.

వీరిలో కంటిచూపు మసకబారడం, ముఖం ఉబ్బిపోవడం, తీవ్రమైన మగత వంటి లక్షణాలు కన్పించాయని సదరు కథనాలు పేర్కొన్నాయి. కొందరు ఆస్పత్రిలో చేరాల్సిన పరిస్థితి



తలెత్తింది. వీరి అనారోగ్యం గురించి తెలుసుకున్న ట్రంప్ ప్రచార బృందం బాధితుల నుంచి వివరాలు సేకరించే పనిలో పడింది. వీరికి ఏమైందన్న దానిపై ఇప్పటికీ స్పష్టమైన సమాచారం లేదు. కానీ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా మరింతజాగ్రత్తగా ర్యాలీలు ఏర్పాటు చేస్తామని ట్రంప్ బృందం హామీ ఇచ్చింది.

అయితే, ఇది రసాయన దాడి అని అధికారికంగా ధ్రువీకరించలేదు. కానీ, బాధితుల లక్షణాలను బట్టి చూస్తే కెమికల్ రియాక్షన్ వల్లే అయి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ట్రంప్ లక్ష్యంగా మరో దాడి జరిగి ఉండొచ్చనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనపై స్థానిక పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఒకప్రాంతంలో కూర్చున్నవారు మాత్రమే అనారోగ్యానికి గురవడంపై విచారణ చేస్తున్నారు.

## బంగ్లా టెస్ట్ మ్యాచ్‌లో..

# అశ్విన్ సూపర్ సెంచరీ

### రోహిత్, కోహ్లీకి చుక్కలు చూపిన హసన్

### తొలి రోజు 339 స్కోర్‌తో భారత్




**ఢిల్లీ:** బాంగ్లాదేశ్‌తో స్వదేశంలో జరుగున్న టెస్టు మ్యాచ్‌లో టీమిండియా తొలి రోజు ఆట ముగిసే సరికి 6 వికెట్ల నష్టానికి 339 పరుగులు చేసింది. ఈ మొదటి టెస్టు మ్యాచ్‌లో టీమిండియా స్టార్ బ్యాటర్లు పూర్తిగా వైఫల్యం చెందారు. చెన్నై చెపాక్ స్టేడియంలో గురువారం ప్రారంభమైన టెస్ట్ మ్యాచ్‌లో భారీ అంచనాలతో బరిలోకి దిగిన టాప్-3 భారత్ స్టార్ బ్యాటర్లు కెప్టెన్ రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ విఫలమయ్యారు. తొలి ఇన్నింగ్స్‌లో ఓపెనర్ రోహిత్ 6 పరుగులు మాత్రమే చేయగా, వన్‌డౌన్ బ్యాటర్ గిల్ డకౌట్‌గా వెనుదిరిగాడు. ఇక నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన కోహ్లీ కూడా 6 పరుగులకే వెనుదిరిగాడు. ఈ ముగ్గురిని బాంగ్లాదేశ్ యువ పేసర్ హసన్ మహ్మూద్ ఔట్ చేయడం విశేషం. రోమత్ సెకండ్ స్లిప్‌లో షాంటోకు క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. శుభ్‌మన్, కోహ్లీ వికెటకీపర్ లిట్టన్ దాస్ చేతికి చిక్కారు. అనంతరం రిషబ్ పంత్ 52 బంతుల్లో 39 పరుగులు చేసి హసన్ చేతికి, కెఎల్ రాహుల్ 52 బంతుల్లో 16 పరుగులు చేసి హసన్ మిర్జాకు దొరిపోయి వెనుదిరిగారు. కాగా కష్టాల్లో పడిన టీమిండియాను ఆల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ ఆదుకుని 102 పరుగులతో సూపర్ సెంచరీతో అదరగొట్టాడు. 108 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఇందులో 10 ఫోర్లు, 2 సిక్స్‌లు ఉన్నాయి. దీంతో అశ్విన్ తన టెస్టు కెరీర్‌లో 6వ శతకం పూర్తి చేశాడు. అశ్విన్ తోడు, మరోవైపు రవీంద్ర జడేజా 117 బంతుల్లో 86 పరుగులు, 10 ఫోర్లు, 2 సిక్స్‌లు చేసి బాధ్యాతాయుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ఇక తొలి రోజు ఆట ముగిసినప్పటకి టీమిండియా 80 ఓవర్లలో 339 పరుగుల స్కోరుతో పటిష్ట స్థితికి చేరుకుంది. క్రీజులో అశ్విన్, జడేజా ఉన్నారు. ఇక 144 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డ టీమిండియాను అశ్విన్, జడేజాలు ఆదుకున్నారు. స్కోర్ 200 అయినా దాటుతుందా అన్న దశలో నుండి భారత్‌కు 300+స్కోరు అందించారు. వీరిద్దరూ 7వ వికెట్ భారీ 195 పరుగులు అజేయ భాగస్వామ్యం నెలకొల్పి భారత్‌కు భారీ స్కోర్ అందించారు. ఇక ఈతొలి టెస్టులో బంగ్లాదేశ్ పేసర్ హసన్ మహమూద్ నిప్పులు చెరుగుతున్నాడు. తొలిఇన్నింగ్స్‌లో తన పేస్ బౌలింగ్‌తో భారత్ బ్యాటర్లను బెంబేలెత్తిస్తున్నాడు. లంచ్ విరామానాకి ముందు అతడిని ఆపడం ఎవరి తరం కాలేదు. భీకమైన బౌన్సర్లతో టీమిండియా ఆటగాళ్లను బోల్తా కొట్టించాడు. ఆఖరికి కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్ వంటి స్టార్ ప్లేయర్లు సైతం అతడి బౌలింగ్ ముందు బ్యాట్లెత్తేశారు. అతడి దెబ్బకు 34పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయి భారత్ జట్టు కష్టాల్లో పడింది. ఆతర్వాత క్రీజులో నిలదొక్కుకున్న రిషబ్ పంత్‌ను సైతం మహముద్ ఎవిలియన్‌కు పంపాడు. ఓవరాల్‌గా తొలి ఇన్నింగ్స్‌లో ఇప్పటి వరకూ 18 ఓవర్లు బౌలింగ్ చేసిన హసన్ 58 పరుగులిచ్చి 4 వికెట్లు సాధించాడు.



# మాజీ 'విశ్వవిజేత' ఎంట్రీ

### పంజాబ్‌కింగ్స్ ప్రధాన కోచ్‌గా ఆసిస్ మాజీ కెప్టెన్ రికీ

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు ముందు త్వరలో మెగావేలం జరగనుండగా, ప్రీతి జింటా నేతృత్వంలోని పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ ఇప్పటి వరకూ ఒక్క ఐపీఎల్‌లోనూ కనీసం ప్లే ఆఫ్‌కు చేరని తన జట్టును పటిష్టపరిచి, జవసత్వాలు కల్పించేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా కోచింగ్ సిబ్బందితో పాటు, జట్టులోనూ కీలక మార్పులు చేస్తోంది. ప్రధాన కోచ్‌తో పాటు, కెప్టెన్‌ను కూడా మార్చుతోంది. ఈ నేపథ్యంలో మాజీ విశ్వ విజేతకు ఈ ప్రాచైజీ వెల్‌కమ్ తెలిపింది. దీని ప్రకారం పంజాబ్ జట్టుకు ప్రధాన కోచ్‌కు మార్చుతూ నిర్ణయం తీసుకుంది. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్‌ను పంజాబ్ కింగ్స్‌కు నూతన హెడ్ కోచ్‌గా నియమించింది. వాస్తవానికి రికీ పాంటింగ్ రెండు నెలల క్రితమే ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కోచ్ పదవికి రాజీనామా చేశాడు. అయితే పంజాబ్ కింగ్స్‌లో చేరిన తర్వాత, ఇతర కోచింగ్ సిబ్బందిలో మార్పులకు సంబంధించి పాంటింగ్ తన స్వంత నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇక ప్రతీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఎడిషన్‌కు ముందు పంజాబ్ కింగ్స్ జట్టులో మార్పులు కొత్త కాదు. గత ఏడు సంవత్సరాల్లో ఈ ఫ్రాంచైజీ మొత్తం ఐదుగురు కోచ్‌లను మార్చింది. ఇప్పుడు పంజాబ్ కింగ్స్ జట్టుకు ఆరో ప్రధాన కోచ్‌గా రికీ పాటింగ్ బాధ్యతలను ప్రారంభించనున్నాడు. ఇక ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఇప్పటి వరకూ ట్రోఫీని గెలవని జట్లలో పంజాబ్ కింగ్స్ ఒకటి. ప్రతీ ఎడిషన్‌కు ముందు స్టార్ ఆటగాళ్లతో రంగంలోకి దిగే పంజాబ్ జట్టు చివరకు పరాజయం చెందడం తప్పడం లేదు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ గత ఎడిషన్లలో శిఖర్ ధావన్ నాయకత్వంలో పంజాబ్ కింగ్స్ పేలవ ప్రదర్శన చేసింది. కనీసం ఈ జట్టు ప్లే ఆఫ్‌కు కూడా అర్హత సాధించ లేకపోయింది. అటువంటి పరిస్థితుల్లో ఇప్పుడు పంజాబ్ కింగ్స్ జట్టులో కీలక భాగస్వామిగా చేరిన రికీ పాంటింగ్ 2008 నుండి ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో కొనసాగుతున్నాడు. 2008లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టులో ఆటగాడిగా కనిపించిన పాంటింగ్ ఆ తర్వాత 2013 వరకూ ముంబై ఇండియన్స్ జట్టులో చేరాడు. రోమిత్ శర్మ సారథ్యంలో ముంబై కూడా ఆ ఏడాది తొలి టైటిల్‌ను గెలుచుకుంది. 2014లో ఆటగాడిగా పదవీ విరమణ చేసిన పాంటింగ్ అదే ముంబై జట్టుకు సలహాదారునిగా పనిచేయడం ప్రారంభించాడు. 2015, 2016లో ముంబైకి ప్రధాన కోచ్ పాత్రను పోషించిన తర్వాత, పాంటింగ్ 2018లో ఢిల్లీ క్యాపిటల్స్ కోచ్‌గా కొత్త ఇన్నింగ్‌ను ప్రారంభించాడు. ఇప్పుడు పంజాబ్ కింగ్స్ జట్టుకు కొత్త ప్రధాన కోచ్ ఎంపికతో పాటు, కొత్త కెప్టెన్ కోసం అన్వేషణ మొదలైంది. అంతకు ముందు, టీమిండియా కెప్టెన్‌గా ఉన్న శిఖర్ ధావన్ ఇటీవల అంతర్జాతీయ క్రికెట్, ఐపీఎల్ నుండి రిటైర్మెంట్ ప్రకటించాడు. వచ్చే ఐపీఎల్-2025లో పాల్గొనడం లేదని ఇప్పటికే ప్రకటించాడు. తాజాగా ఇప్పుడు వచ్చే ఐపీఎల్ మెగా వేలంలో పంజాబ్ తన కొత్త కెప్టెన్‌పై కన్నేసింది. అయితే కింగ్స్ తమ కొత్త కెప్టెన్‌ను ఇంకా ప్రకటించ లేదు. ధావన్‌కు గాయం తర్వాత శామ్ కరన్ 2024 ఐపీఎల్‌లో కెప్టెన్‌గా వ్యవహరించాడు.



## చెస్ ఒలింపియాడ్‌లో భారత్ జైత్రయాత్ర

ఢిల్లీ: చెస్ ఒలింపియాడ్‌లో ఇండియా జైత్రయాత్ర కొనసాగుతోంది. అమ్మాయిల, అబ్బాయిల జట్లు వరుసగా ఏడో విజయం సొంతం చేసుకున్నారు. బుడాపెస్ట్‌లో జరిగిన మహిళల దో రౌండ్‌లో ఇండియా 2-1 తేడాతో జార్జియాపై విజయం సాధించింది. ఫస్ట్ బోర్డులో తెల్ల పావులతో ఆడిన హారిక 59 ఎత్తుల్లో సనా జనిడ్జెతో డ్రా చేసుకుంది. అలాగే దివ్య దేశ్‌ముఖ్ కూడా నినో బత్సి ష్వలితో పాయింట్ పంచుకుంది. అయితే నల్ల పావులతో ఆడిన వంతిక అగర్వాల్ 46 ఎత్తుల్లో బెల్లా ఖోతెనష్విలికి చెక్ పెట్టగా, ఆర్ వైశాల 62 ఎత్తుల్లో లైలా జెవా కిష్విలిపై గెలిచింది. ఓపెన్ సెక్షన్‌లో ఇండియా 2.5-1.5తో బలమైన చైనాను ఓడించింది. తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ఎరిగైసి అర్జున్ వరుసగా ఆరు రౌండ్లలో విజయం తర్వాత ఈ రౌండ్‌లో 26 ఎత్తుల్లో జియాంగ్జిబుతో పాయింట్ పంచుకున్నాడు. ప్రజ్ఞానంద, పెంటేల హరికృష్ణ కూడా తమ ప్రత్యర్థులతో గేమ్స్‌ను డ్రా చేసుకోగా, యి వెయిని ఓడించిన డి గుకేశ్ ఇండియాను గెలిపించాడు

## తొలి టెస్టు: శ్రీలంక 305 ఆలౌట్

**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో శ్రీలంక 305 పరుగులకు ఆలౌట్ అయింది. గాలే వేదికగా శ్రీలంకతో జరుగుతున్న ఈ టెస్టు మ్యాచ్‌లో న్యూజిలాండ్ యువ ఫాస్ట్ బౌలర్ విలియమ్ ఒరూర్క్ 5 వికెట్ల ప్రదర్శనతో (5/55) చెలరేగాడు. ఫలితంగా తొలుత బ్యాటింగ్ చేసిన లంక తొలి ఇన్నింగ్స్‌లో 305 పరుగులు చేసింది. ఓవర్‌నైట్ స్కోర్ 302/7 వద్ద రెండో రోజు ఆటను ప్రారంభించిన లంకేయులు మూడు పరుగులు మాత్రమే జోడించి మిగితా 3 వికెట్లను కోల్పోయారు.

అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన న్యూజిలాండ్ ఒక ఓవర్ ముగిసిన అనంతరం వికెట్ నష్టపోకుండా 5 పరుగులు చేసింది. ఈ దశలో వర్షం మ్యాచ్‌కు అంతరాయం కలిగింది. టామ్ లాథమ్ ఒక పరుగు, డెవాన్ కాన్వే 4 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. ఇక తొలి ఇన్నింగ్స్‌లో కమిందు మెండిస్ 114 పరుగులతో సూపర్ సెంచరీ చేసి చెలరేగాడు.

తద్వారా శ్రీలంక గౌరవప్రదమైన స్కోర్ చేయగలిగింది. వికెట్ కీపర్ కుసాల్ మెండిస్ 50 పరుగులతో అర్థ సెంచరీతో రాణించాడు. కివీస్ బౌలర్లలో రూర్క్ 5 వికెట్లు పడగొట్టగా, అజాజ్ పటేల్ 2 వికెట్లు, గ్లెన్ ఫిలిప్స్ 2 వికెట్లు, సౌధీ ఒక వికెట్ పడగొట్టారు.



## చైనా ఓపెన్‌లో భారత్ షట్లర్లకు నిరాశ

### మాళవిక మినహా మిగిలిన వారు ఔట్

**ఢిల్లీ:** చైనా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 బ్యాడ్మింట్ టోర్నీలో మాళవిక బన్సోద్ మినహా మిగతా భారత్ క్రీడాకారులంతా తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు. పురుషుల సింగిల్స్‌లో కిరణ్ జార్జి, మహిళల సింగిల్స్‌లో హైదరాబాద్ అమ్మాయి సామియా ఇమాద్ ఫారూఖీ, ఆకర్షి కశ్యప్ తొలి రౌండ్‌ను దాటలేకపోయారు. ఇక మహిళల డబుల్స్‌లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ, రుతూపర్ణ-శ్వేతాపర్ణ జోడీలు, మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత్ అథ్లెట్లు సిక్కిరెడ్డి-సుమీత్‌రెడ్డి, సతీష్ కుమార్-ఆద్యా జంటలకు నిరాశే ఎదురైంది. ఇదే సమయంలో ప్రపంచ 40వ ర్యాంకర్ కిరణ్ జార్జి సంచలన విజయాన్ని చేజార్చుకున్నాడు. ప్రపంచ 13వ ర్యాంకర్ జపాన్‌కు చెందిన కెంటా నిషిమోటోతో జరిగిన మ్యాచ్‌లో కిరణ్ జార్జి 21-4, 10-21, 21-23తో ఓడిపోయాడు. నిర్ణయాక మూడో గేమ్‌లో కిరణ్ రెండు మ్యాచ్ పాయింట్లను వృధా చేసుకోవడం గమనార్హం. భారత్ క్రీడాకారిణి సామియా 9-21. 7-21తో స్కాట్లాండ్‌కు చెందిన క్రిస్టీ గిల్మోర్ చేతిలో భారత్‌కు చెందిన ఆకర్షి 15-21, 9-21తో చైనీస్ తైపీకి చెందిన చియు పిన్ చెయిన్ చేతిలో ఓటమి పాలయ్యారు. ఇక మహిళల డబుల్స్‌లో భారత్ అథ్లెట్లు గాయత్రి-ట్రెసా జాలీ 21-16, 15-21, 17-21తో చైనీస్ తైపీకి చెందని పె షాన్ పె షాన్-హాంగ్ ఎన్ జు చేతిలోను, రుతూపర్ణ-శ్వేతాపర్ణ 11-21, 21-16, 11-21తో చైనీస్ తైపీక చెందిన టెంగ్ చున్ సున్-యాంగ్ చున్ యున్ చేతిలో పరాజయం చవి చూశారు. అలాగే మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత్ నవంబర్ వన్ జోడీ సిక్కిరెడ్డి-సుమిత్‌రెడ్డి 10-21, 16-21తో మలేషియాకు చెందిన టాన్ కియన్ మెంగ్-లాయ్ పె జింగ్ జంట చేతిలోను, సతీష్-ఆద్యా ద్వయం 14-21, 11-21తో మలేషియాకు చెందిన చెన్ టాంగ్‌జె-తో ఈ వె జోడీ చేతిలో ఓడిపోయారు.

## ఐపిఒకు ఓస్వాల్ పంప్స్

**ముంబయి, సెప్టెంబరు 19:** ఓస్వాల్ పంప్స్ కంపెనీ వెయ్యి కోట్లకు ఐపిఒ జారీ చేసేందుకు సిద్ధం అవుతోంది. ఆఫర్ ఫర్ సేల్‌తో పాటు మొత్తం 1.13 కోట్ల ఈక్విటీ షేర్లను ఐపిఒకు కేటాయిస్తున్నట్లు కంపెనీ ప్రమోటర్ వివేక్‌గుప్తా తెలిపారు. హర్యానా కేంద్రంగా ఉన్న ఈ కంపెనీ సోలార్ పవర్ గ్రిడ్ కనెక్ట్ పంపులను తయారు చేస్తోంది. సెబి వద్ద డిఆర్‌హెచ్‌పి ఇప్పటికే దాఖలు చేసింది. తాజా ఈక్విటీతోను, ఆఫర్ ఫర్ సేల్‌లో కూడా ఐపిఒకు వస్తోంది. ప్రమోటర్‌ను తన వాటాలోని కొంత మొత్తం కూడా విక్రయించేందుకు నిర్ణయించింది. కొన్ని కీలక రంగాల్లో విస్తరణకుగాను ఈ ఐపిఒ నిధులను వెచ్చించనున్నట్లు తెలిపింది. అలాగే హర్యానాలోని కర్నాల్‌లో కొత్త ఉత్పత్తి యూనిట్లను ప్రారంభిస్తోంది. రుణాల చెల్లింపుకు కొంతమొత్తం పోను, కంపెనీ బ్యాలెన్స్‌షీట్‌ను పటిష్టం చేసేందుకుగాను ఈ నిధులు వినియోగిస్తుంది. వీటితోపాటు కార్పొరేట్ అవసరాలకు కూడా వెచ్చిస్తామని ప్రమోటర్ తెలిపారు. ఓస్వాల్‌పంప్స్‌కు పటిష్టమైన రాబడుల వృద్ధి ఉంది. కంపెనీ రాబడులు 758.6 కోట్లవరకూ ఉన్నాయి. వార్షికపద్ధతిలో 97శాతం వృద్ధి ఉన్నట్లు చెపుతోంది. ఈ ఏడాది రెట్టింపు రాబడులు సాధిఅంచే లక్ష్యం ఉందని కంపెనీ వివరించింది. నికర లాభం కూడా 97.7కోట్ల వరకూ ఉంది. పన్నుల చెల్లింపులకు ముందు లాభాలు 150.1 కోట్లుగా ఉన్నాయి. కంపెనీ నుంచి ఉద్యోగులు వెళ్లిపోవడం కూడా చాలా తక్కువగానే ఉంది. 1851 మంది పనిచేస్తున్నట్లు వివరించింది. పిఎం కుసుమ్ స్కీమ్ కింద ఓస్వాల్‌పంప్స్ 26,270 టర్న్‌కీ సోలార్ వ్యవస్థలకు ఆర్డర్లు సాధించింది. రాజస్థాన్, యుపి, మహారాష్ట్రల్లో ఈ ప్రాజెక్టులున్నాయి. కంపెనీ ఐపిఒకు ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్, యాక్సిస్ కేపిటల్, సిఎల్ఎస్ఎ ఇండియా, జెఎం ఫైనాన్షియల్, నువామా వెల్త్‌మేనేజ్‌మెంట్ సంస్థలు లీడ్ సంస్థలుగా వ్యవహరిస్తున్నాయి.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబయి, సెప్టెంబరు 19:** ఈక్విటీ మార్కెట్లు గురువారం భారీ లాభాలతో ప్రారంభం అయ్యాయి. అమెరికా ఫెడ్‌రిజర్వు 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీరేట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించడంతో మార్కెట్లు జోరందుకున్నాయి. ప్రారంభంలోనే నిఫ్టీ, సెన్సెక్స్ తాజా గరిష్టాలను తాకాయి. ఉదయం 9.30 గంటల సమయంలో సెన్సెక్స్ 661 పాయింట్లు పెరిగి 83,773.61 పాయింట్ల వద్ద కొనసాగింది. 236.57 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 38.25 పాయింట్లు పెరిగి 25,415.80 వద్ద ట్రేడింగ్ సాగించింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 83.69 వద్ద ప్రారంభం అయింది. సెన్సెక్స్ 30 సూచీల్లో ఎన్టీపీసీ యాక్సిస్ బ్యాంకు, టాటామోటార్స్, టెక్ మహీంద్రా, టిసిఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కోటక్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంక్



భారతీ ఎయిర్ టెల్, టైటాన్, ఎస్‌బిఐ, బజాజ్‌ఫిన్ సర్వ్, సన్‌ఫార్మా, ఐసిసిఐ బ్యాంకు, టాటా స్టీల్, ఏసియన్ పెయింట్స్, పవర్‌గ్రిడ్ రిలయన్స్ షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. సెన్సెక్స్30లో మొత్తం 29 స్టాక్‌లు లాభాల్లో ట్రేడ్ అవుతున్నాయి. బజాజ్ ఫిన్‌సర్వ్ మాత్రం స్వల్పనష్టంతో ట్రేడ్ అయింది. అంతర్జాతీయ మార్కెట్లలో బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు 74.39 వద్ద ట్రేడ్ అవుతోంది. బంగారం ఔన్స్ ఒక్కింటికి 2615 డాలర్లవద్ద కొనసాగుతోంది. అమెరికా మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. ఆసియా పసిఫిక్ సూచీలు లాభాల్లో కొనసాగుతున్నాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు బుధవారంనికరంగా 1154 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేసారు. అలాగే దేశీయ సంస్థాగత మదుపర్లు నికరంగా 152 కోట్ల షేర్లను కొనుగోలు చేసారు.

## రూ.10వేల కోట్లతో ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ ఐపిఒ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:** ప్రభుత్వరంగంలోని ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ సెబీ వద్ద ఐపిఒకు దరఖాస్తులు చేసింది. పది వేల కోట్లకు ఐపిఒ జారీ చేసేందుకు ఇప్పటికే డిఆర్‌హెచ్‌పిని దాఖలు చేసింది. తాజా ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ వంటివి లేకుండానే జారీ చేసేందుకు నిర్ణయించింది. ప్రస్తుత వాటాదారులకు వారి వాటాలను విక్రయించుకునే వీలులేకుండా కేవలం కొత్తషేర్లకు మాత్రమే ఐపిఒ జారీచేస్తోంది. ఐపిఒ ద్వారా వచ్చిన నిధులన్నింటినీ కంపెనీ విస్తరణకు వినియోగిస్తుంది. ఈ నిధులు కూడా కొత్త షేర్ల జారీ ద్వారానే సమీకరిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. ఈ పది వేల కోట్ల మొత్తంలో 7500 కోట్లు రుణ బకాయిలు, అనుబంధ సంస్థలకు ఉన్న బకాయిలను చెల్లిస్తుంది. అలాగే ఎన్టీపీసి పునరుత్పత్తి ఇంధన విభాగానికి పెట్టుబడులుగా వినియోగిస్తుంది. మిగిలిన నిధులను సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలకు వినియోగిస్తామని కంపెనీ ప్రకటించింది.




భారత్‌స్టాక్ మార్కెట్ పబ్లిక్ లిస్టింగ్స్‌తో హోరెత్తుతున్న తరుణంలో ఎన్టీపీసీ లిస్టింగ్‌కు వచినచంది. సుమారు 60 మెయిన్ బోర్డు కంపెనీలు ఐపిఒలు జారీ చేసాయి. ఎన్టీపీసీ గ్రీన్‌ఎనర్జీ ప్రవేశం కూడా దేశవిదేశీ ఇన్వెస్టర్లను ఆకర్షించే ప్లాన్ తోనే జారీ చేస్తోంది. మహారత్న ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎన్టీపీసీ బహుళ రాష్ట్రాల్లో పని చేస్తోంది. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ 3071 మెగావాట్ల సోలార్ విద్యుత్ సామర్థ్యంతోను, 100 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టులతోను ఉంది. ఆరురాష్ట్రాల పరిధిలో విస్తరించింది. 2032 నాటికి 60 గిగావాట్ల పునరుత్పత్తి విద్యుత్ సాధించే లక్ష్యంతో కంపెనీ కొనసాగుతోంది. ప్రస్తుతం కంపెనీ 3.5 గిగావాట్ల సామర్థ్యంతో ఉంది. మరో 28 గిగావాట్ల ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి.

## 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన ఫెడ్ రిజర్వ్

**వాషింగ్టన్, సెప్టెంబరు 19:** అమెరికా కేంద్ర బ్యాంకు ఫెడరల్ రిజర్వు ఆర్థికవేత్తలను విస్మయానికి గురిచేస్తూ 50 బేసిస్ పాయింట్ల రేట్‌కట్‌ను ప్రకటించింది. 2020 తర్వాత మొట్టమొదటిసారి వడ్డీరేట్లను తగ్గించింది. 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తుందని అందరూ అంచనా వేసారు. 2024 పాలసీ రేట్లలోకూడా 25 బేసిస్ పాయింట్లు మాత్రమే తగ్గిస్తుందని భావించారు.

అయితే ఎఫ్ఒఎంసి కమిటీ ఛైర్మన్ జెరోమ్ పావెల్ ద్రవ్యోల్బణ రేటు రెండు శాతంగా కొనసాగుతుందని అంచనా వేసారు. తాజా పాలసీలో ఎఫ్ఒఎంసి ద్రవ్యోల్బణం పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నందున ఈ తరుణంలో వడ్డీరేట్లు పెంచడం




సరికాదని భావించింది. ఫెడరల్ పండ్స్ రేట్‌ను అరశాతం తగ్గించి 4.3/4నుంచి ఐదుశాతానికి చేర్చింది. అయితే ద్రవ్యోల్బణం రానురానుతగ్గుతూ రెండు శాతానికి చేరుకుంటున్నదని, ఉపాధి కల్ప, ద్రవ్యోల్బణ లక్ష్యాలు స్థిరపడితే బ్యాంకు బ్యాలెన్స్‌షీట్ పటిష్టం అవుతుందని అంచనా వేసింది. అయితే ప్రస్తుత దేశ ఆర్థిక పరిస్థితి అనిశ్చితంగా ఉంది. వినియోగ రంగ ధరల పరంగా చూస్తే ద్రవ్యోల్బణం కమిటీ అంచనావేసిన రెండుశాతం లక్ష్యాల్లో ఉంది. ఎఫ్ఒ ఎంసి కమిటీలో జెరోమ్ పావెల్, జాన్ సి విలియ్స్ వైస్‌ఛైర్మన్, థామస్ ఎల్ బార్కిన్, మైఖేల్ ఎస్ బార్, రాఫెల్ బోస్టిక్ లిసా డి కూక్, మేరిసిడేలీ, బెత్‌ఎం హామ్మక్, ఫిలిప్ ఎన్ జెఫర్సన్, ఆడ్రియానా డి కుగ్లర్, క్రిస్టఫర్ జె వాలర్‌లు మెజార్టీశాతం తగ్గించేందుకే ఆసక్తి చూపించారు. ఒకేఒక్కసభ్యుడు మైఖేల్‌డబ్ల్యుబౌమాన్ మాత్రం రేట్ల తగ్గింపును వ్యతిరేకించారు. కేవలం 25బేసిస్ పాయింట్ల తగ్గింపునకే మొగ్గుచూపించారు.

# వాణిజ్యం

## టెల్కోలకు షాక్ ఇచ్చిన సుప్రీం నిర్ణయం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:** స్థూల రాబడుల సర్దుబాటు వ్యవస్థ బకాయిలపై సుప్రీం నిర్ణయాన్ని పునర్విచారించాలంటూ టెలికాం కంపెనీలు దాఖలుచేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు గురువారం తిరస్కరించింది వొడాఫోన్ ఐడియా, భారతి ఎయిర్‌టెల్ ఇతర కంపెనీలు 2019లో అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలపై గత ఏడాది క్యూరేటివ్ పిటిషన్ దాఖలు చేసాయి. దీనిపై ఓపెన్‌కోర్టులో నిర్ణయం ప్రకటించాలని విజ్ఞప్తి చేసాయి. టెలికాం డిపార్టుమెంట్ అంటే డిఒటి ఎజిఆర్ బకాయిల గణనలో భారీ తప్పిదం ఉందని కంపెనీలు వాదిస్తున్నాయి. తమ పిటిషన్‌ను ఓపెన్ కోర్టులో విచారించాలని ఎయిర్‌టెల్, ఒడాఫోన్ గతేడాది కోర్టును కోరిన సంగతి తెలిసిందే. ఈ ఎజిఆర్ ఛార్జీలు ప్రభుత్వం కంపెనీలు



ఆదాయం పంచుకునే విధానంలో ఉన్నాయని పేర్కొన్నాయి. దీనికిందే లైసెన్సింగ్ ఫీజులు స్పెక్ట్రమ్ వినియోగ ఫీజులు చెల్లిస్తాయని వెల్లడించాయి. కానీ డిఒటిమాత్రం ఎజిఆర్‌లో శాతాలుగా గణించాయని చెపుతున్నాయి. 2005నుంచి ఎజిఆర్ అనేది ఇబ్బందికరంగానే ఉందని కంపెనీలు వాదించాయి. ఈ క్యూరేటివ్ పిటిషన్ విచారణలో సిజెఐ డివై చంద్రచూడ్, జస్టిస్ సంజీవ్‌కుమార్, జస్టిస్ బిఆర్‌గావయిలతో కూడిన ధర్మాసనం వద్ద క్యూరేటివ్ పిటిషన్ లిస్టు అయింది కానీ దీనిని న్యాయస్థానం తిరస్కరించింది. సాధారణంగా ఇటువంటి పిటిషన్లను న్యాయమూర్తులు ఛాంబర్లలో పరిశీలించి విచారణకు అర్హమా కాదా నిర్ణయిస్తారు. ప్రత్యేక విజ్ఞప్తులు ఉంటే ఓపెన్ కోర్టు విచారణను అనుమతిస్తారు. అయితే న్యాయస్థానం నిర్ణయం వెలువడటంతో ముఖ్యంగా వొడాఫోన్ ఐడియా షేర్లు పదిశాతం కృంగింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.